# సెకనులో దేహాభిమానం నుండి ముక్తులై జీవన్ముక్త స్థితిని అనుభవం చేసుకోండి మరియు మాస్టర్ ముక్తి - జీవన్ముక్తి దాతలు కండి ..... 18-1-2005

ఈ రోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న అదృష్టవంతమైన మరియు ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు స్నేహంలో లీనమై ఉన్నారు. పరమాత్మ యొక్క స్నేహం అలౌకిక స్నేహం. ఈ స్నేహమే పిల్లలను బాబా వారిగా తయారు చేసింది. స్నేహమే సహజంగా విజయీలుగా చేసింది. ఈరోజు అమృతవేళ నుండి నలువైపుల ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడు తమ స్నేహ మాలను బాబాకి వేశారు. ఎందుకంటే ప్రతి ఒక్క పిల్లవానికి తెలుసు పరమాత్మ స్నేహం అనేది మనల్ని ఎలా ఉండేవారిని ఎలా తయారుచేసిందో! స్నేహం యొక్క అనుభూతి పరమాత్మని అనేక ఖజానాలకు యజమానిగా తయారు చేస్తుంది. మరియు సర్వ ఖజానాల య్కొ స్వర్ణిమ తాళంచెవిని బాబా పిల్లలందరికీ ఇచ్చారు. తెలుసు కదా! ఆ స్వర్ణిమ తాళంచెవి ఏమిటి? ఆ స్వర్ణిమ తాళం చెవి - నా బాబా. నా బాబా అని అన్నారు అంటే సర్వ ఖజానాలకి అధికారిగా అయిపోయినట్లే. సర్వ ప్రాప్తులతో సంపన్నం అయిపోయినట్లే. సర్వ శక్తులతో సమర్థంగా అయిపోయారు మరియు మాస్టర్ సర్వశక్తివంతులుగా అయిపోయారు. ఇలా సంపన్నమైన ఆత్మల మనస్సు నుండి ఏ పాట వస్తుంది? బ్రాహ్మణులైన మా ఖజానాలో అప్రాప్తి (లోటు) వస్తువు ఏదీ లేదు.

ఈ రోజు స్మృతి దినోత్సవం అని అంటారు కదా! ఈరోజు పిల్లలందరికీ విశేషంగా ఆదిదేవ బ్రహ్మాబాబా ఎక్కువగా స్మృతిలోకి వస్తున్నారు. బ్రహ్మాబాబా బ్రాహ్మణపిల్లలైన మిమ్మల్ని చూసి హర్షిస్తున్నారు, ఎందువలన? ప్రతి బ్రాహ్మణాత్మ కోట్లలో కొద్దిమంది భాగ్యశాలులలో ఒకరు. మీ భాగ్యం గురించి మీకు తెలుసు కదా! బాప్‌దాదా ప్రతీ ఒక్క పిల్లవాని మస్తకంలో మెరిసే భాగ్య సితారను చూసి హర్షిస్తున్నారు. ఈ స్మృతిదినోత్సవమున విశేషంగా బాప్‌దాదా విశ్వ సేవ అనే భాధ్యతా కిరీటాన్ని పిల్లలకు అర్పణ చేసిన రోజు. కనుక ఈ స్మృతి దినోత్సవం పిల్లలైన మీ రాజ్యతిలక ధారణ రోజు. పిల్లలకు సాకార స్వరూపంలో ఆత్మిక శక్తులను అర్పణ చేసిన రోజు. తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనే సూక్తిని సాకారం చేసే రోజు. నిమిత్తంగా అయ్యి పిల్లలు చేసే నిస్వార్థ విశ్వసేవను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా చేయించేవారు, చేసేవారు పిల్లలు కనుక పిల్లలు వేసే ప్రతీ అడుగుని చూసి బాప్‌దాదా చాలా హర్షిస్తున్నారు. 1. ఎందుకంటే " సేవ యొక్క సఫలతకి విశేష ఆధారం - చేయించే బాబా, చేసే ఆత్మనైనా నా ద్వారా చేయిస్తున్నారు అనే స్మృతి ఉండాలి." ఆత్మనైనా నేను కేవలం నిమిత్తం అని భావించటం ద్వారా నిర్మాణ స్థితి స్వతహాగానే ఉంటుంది. మరియు నిర్మాణ భావం ద్వారా నేను అనే దేహాభిమానం ఏదైతే ఉంటుందో అది సమాప్తి అయిపోతుంది. ఈ బ్రాహ్మణ జీవితంలో అన్నింటికంటే ఎక్కువగా విఘ్నరూపంగా అయ్యేది ఏమిటంటే దేహాభిమానంతో కూడిన నేను అనే భావం. చేయించేవారు చేయిస్తున్నారు, నేను నిమిత్తంగా చేసేవాడిగా అయ్యి చేస్తున్నాను అని భావిస్తే సహజంగా దేహాభిమానం నుండి ముక్తి అయిపోతారు. మరియు జీవన్ముక్తి స్థితి యొక్క మజాను పొందగలరు. భవిష్యత్తులో జీవన్ముక్తి అయితే లభించవలసిందే కానీ ఈ సంగమయుగంలో జీవన్ముక్తస్థితి యొక్క అలౌకిక ఆనందం ఇంకా అలౌకికమైనది. 2. బ్రహ్మాబాబాని చూశారు కదా! కర్మ చేస్తూ కూడా కర్మ బంధనకి

Created by Universal Document Converter

అతీతంగా ఉండేవారు. జీవితంలో ఉంటూ కమలపుష్ప సమానంగా అతీతం మరియు అతి ప్రియం. ఎంతో పెద్ద పరివారం యొక్క బాధ్యత, వారి జీవితం యొక్క భాధ్యత, యోగిగా తయారుచేసే బాధ్యత, ఫరిస్తా నుండి దేవతగా తయారు చేసే భాధ్యత ఉన్నప్పటికీ నిశ్చింతా చక్రవర్తిగా ఉండేవారు. ఈ స్థితినే జీవన్ముక్తస్థితి అని అంటారు. అందువలనే భక్తి మార్గంలో బ్రహ్మకి కమలపుష్ప ఆసనం చూపిస్తారు. కమలాసనధారిగా చూపిస్తారు. పిల్లలైన మీరందరూ కూడా ఈ సంగమయుగంలోనే జీవన్ముక్తిని అనుభవం చేసుకోవాలి. బాప్‌దాదా నుండి ముక్తి – జీవన్ముక్తి యొక్క వారసత్వం ఈ సమయంలోనే ప్రాప్తిస్తాయి. ఈ సమయంలోనే మాస్టర్ ముక్తి – జీవన్ముక్తి దాతలుగా అవ్వాలి. తయారయ్యారు మరియు తయారవ్వాలి కూడా. 3. ముక్తి – జీవన్ముక్తి యొక్క మాస్టర్ దాతలుగా అయ్యేటందుకు విధి – సెకనులో దేహాభిమానం నుండి ముక్తులైపోవాలి. ఈ అభ్యాసమే ఇప్పుడు అవసరం. మనస్సుపై అదుపు ఉండాలి. ఏవిధంగా అయితే స్థూల కర్మేంద్రియాలైన చేతులు, కాళ్ళను ఎప్పుడు కావాలంటే అప్పుడు మరియు ఎలా కావాలంటే అలా అదుపు చేయగలుగుతున్నారు కదా అదేవిధంగా మనస్సుని కూడా అదుపు చేయాలి. స్థూల కర్మేంద్రియాలను అదుపు చేయడానికి సమయం పడుతుందా? చేయి పైకి ఎత్తాలి అంటే సమయం పడుతుందా? వెంటనే ఎత్తగలుగుతున్నారు కదా! బాప్‌దాదా చేయి ఎత్తమని చెప్తే ఎత్తుతారు కదా. ఇప్పుడు ఎత్తమని కాదు అసలు ఎత్తగలరు కదా! అదేవిధంగా మనస్సుపై కూడా ఇంత అదుపు ఉండాలి. ఎక్కడ ఏకాగ్రం చేయాలంటే అక్కడ ఏకాగ్రం అయిపోవాలి. మనస్సు అనేది కాళ్ళు, చేతుల వలె స్థూలమైనది కాదు సూక్ష్మం కానీ మనస్సు కూడా మీదే కదా! నా మనస్సు అని అంటారు కదా, నీ మనస్సు అని అనరు కదా! కనుక స్థూల కర్మేంద్రియాలు ఎలాగైతే అదుపులో ఉంటున్నాయో అలాగే మనస్సు – బుద్ధి – సంస్కారాలు కూడా అదుపులో ఉండాలి అప్పుడే నెంబర్‌వన్ విజయీలు అని అంటారు. విజ్ఞానవేత్తలు రాకెట్ ద్వారా లేదా తమ సాధనాల ద్వారా ఈ లోకం వరకే తిరగగలరు, ఎక్కువలో ఎక్కువ గ్రహాల వరకు చేరుకోగలరు. కానీ బ్రాహ్మణాత్మలైన మీరు మూడు లోకాల వరకు చేరుకోగలుగుతున్నారు. సెకనులో సూక్ష్మలోకానికి, నిరాకారి లోకానికి మరియు స్థూలంలో మధువనానికి కూడా చేరుకోగలరు. మనస్సుకి మధువనం వెళ్ళమని ఆజ్ఞాపిస్తే సెకనులో వెళ్ళగలుగుతుందా? తనువుతో కాదు, మనస్సుతో, సూక్ష్మవతనానికి వెళ్ళమని లేదా నిరాకారి వతనానికి వెళ్ళమని ఆజ్ఞాపిస్తే మూడు లోకాలకి కూడాఎప్పుడు కావాలంటే అప్పుడు మనస్సు వెళ్ళగలుగుతుందా? అభ్యాసం ఉందా? ఇప్పుడు ఈ అభ్యాసం ఎక్కువ అవసరం. బాప్‌దాదా చూశారు అభ్యాసం అయితే చేస్తున్నారు కానీ ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంత సమయం కావాలంటే అంత సమయం ఏకాగ్రం అవ్వాలి, అచంచలంగా ఉండాలి, అలజడిలోకి రాకూడదు. ఈ విషయంపై మరింత ధ్యాస పెట్టాలి. మనస్సుని జయించినవారు జగుత్తునే జయించగలరు అనే మహిమ ఉంది కదా! ఇప్పుడు అప్పుడప్పుడు మనస్సు మోసం కూడా చేస్తుంది.

కనుక ఈరోజు ఈ సమర్థ దినోత్సవమున బాప్‌దాదా ఇదే సమర్థ విశేష ధ్యాసను ఇప్పిస్తున్నారు – ఓ స్వరాజ్యాధికారి పిల్లలూ! ఇప్పుడు ఈ విశేష అభ్యాసాన్ని నడుస్తూ, తిరుగుతూ పరిశీలన చేస్కోండి. 4. ఎందుకంటే సమయ ప్రమాణంగా ఇప్పుడు అకస్మాత్తుగా జరిగే ఆటలు చాలా చూస్తారు. దీనికొరకు ఏకాగ్రతాశక్తి చాలా అవసరం. ఏకాగ్రతాశక్తి ద్వారా ధృడతా శక్తి స్వతహాగానే వస్తుంది. ధృడత స్వతహాగా సఫలతను తీసుకువస్తుంది. కనుక విశేషంగా సమర్థ

Created by Universal Document Converter

దినోత్సవమున ఈ సమర్థ అభ్యాసంపై విశేష ధ్యాస పెట్టండి. అందువలనే భక్తి మార్గంలో కూడా అంటారు - మనస్సుతో ఓడిపోయినవారు ఓడినట్లు, మనస్సుని గెలిచినవారే గెలిచినట్లు. నా మనస్సు అంటున్నారు కదా! కనుక మీ మనస్సుకి మీరు యజమానులై శక్తులనే కళ్ళెంతో మనస్సుపై విజయాన్ని పొందండి. ఈ క్రొత్త సంవత్సరంలో ఈ హోమ్‌వర్క్‌పై విశేష ధ్యాస పెట్టండి. యోగులే కానీ ప్రయోగులు కండి అని దీనినే అంటారు. ఈరోజు స్నేహ సంపన్న ఆత్మిక సంభాషణ, నిందలు మరియు బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహ ఉల్లాసాలు మూడు రకాలైన ఆత్మిక సంభాషణలు బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నాయి. నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్నేహ సంపన్న స్మృతి, స్నేహ సంపన్న ప్రేమ బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నాయి. ఉత్తరాలు చేరుకున్నవి మరియు ఆత్మిక సంభాషణ కూడా చేరుకున్నాయి, సందేశాలు కూడా చేరుకున్నాయి. బాప్‌దాదా పిల్లల స్నేహాన్ని స్వీకరించారు. ఆ స్నేహానికి బదులుగా మనస్సుతో ప్రియస్మృతులను ఇచ్చారు. మరియు మనస్సు యొక్క ఆశీర్వాదాలను కూడా ఇచ్చారు. ఒకొక్కరి పేరు అయితే చెప్పటం కుదరదు కదా! చాలామంది ఉన్నారు మూల మూలల్లో, గ్రామ గ్రామాల్లో నగరాల్లో అన్ని వైపుల ఉన్న పిల్లల యొక్క, బంధనాలలో ఉన్న వారి యొక్క విలపించేవారి యొక్క అందరి యొక్క ప్రియస్మృతులు చేరుకున్నాయి. ఇప్పుడు బాప్‌దాదా చెప్తున్నారు స్నేహానికి ఫలితంగా మిమ్మల్ని మీరు పరివర్తన చేస్కోండి. ఇప్పుడు వేదికపై మీ సంపన్న స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. మీ సంపన్నత ద్వారా దు:ఖం మరియు అశాంతి సమాప్తి అవ్వాలి. ఇప్పుడు మీ సోదరీసోదరులను దు:ఖాన్ని ఎక్కువ చూడనివ్వకండి. దు:ఖం, అశాంతి నుండి ముక్తినివ్వండి. వారు చాలా భయభీతులుగా ఉన్నారు. ఏమి చేయము, ఏమౌతుందో ..... ఈ అంధకారంలో భ్రమిస్తున్నారు. ఇప్పుడు ఆత్మలకి ప్రకాశానికి మార్గం చూపించండి. ఉల్లాసం వస్తుందా? దయ వస్తుందా? ఇప్పుడు బేహద్‌ని చూడండి. బేహద్‌పై దృష్టి పెట్టండి. మంచిది. హోమ్‌వర్క్ జ్ఞాపకం ఉంటుంది కదా? మర్చిపోకండి. బహుమతి ఇస్తాను. ఎవరైతే ఒక నెల మొత్తం మనస్సుని పూర్తిగా అదుపులో ఉంచుతారో అంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ ఏకాగ్రం చేయగలరో వారికి బహుమతి ఇస్తాను. ఈ చార్ట్‌లో మంచి ఫలితం చూపించిన వారికి బహుమతి ఇస్తాను. సరేనా? ఎవరు బహుమతి తీసుకుంటారా? పాండవులు తీసుకుంటారా? పాండవులు ముందు వస్తారా? పాండవులకు శుభాకాంక్షలు. మరి శక్తులు? ఎ వన్. పాండవులు నెంబర్‌వన్, శక్తులు ఎ వన్. శక్తులు ఎ వన్‌గా కాకపోతే పాండవులు ఎ వన్ అయిపోతారు. ఇప్పుడు వేగాన్ని కొంచెం పెంచండి. విశ్రాంతిగా నడవటం కాదు. తీవ్రగతి ద్వారానే ఆత్మల దు:ఖం, అశాంతి సమాప్తి అవుతాయి. దయ అనే ఛత్రఛ్ఛాయని ఆత్మలపై వేయండి. మంచిది. ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు ఒక్క సెకనులో మనస్సుని ఏకాగ్రం చేయగలరా? ఒక్క సెకనులో బిందు రూప స్థితిలో స్థితులైపోండి. (బాబా ఇలా ఆత్మిక వ్యాయామం చేయించారు) మంచిది. ఇటువంటి అభ్యాసాన్ని నడుస్తూ, తిరుగుతూ కూడా చేయండి.

**నలువైపుల ఉన్న స్నేహీ, లవలీన ఆత్మలకు, సదా దయాహృదయులుగా అయ్యి ప్రతి ఆత్మని దు:ఖం, అశాంతి నుండి ముక్తి చేసే శ్రేష్ఠ ఆత్మలకు, సదా మీ మనస్సు, బుద్ధి, సంస్కారాలను కంట్రోలింగ్ పవర్ ద్వారా కంట్రోల్ చేసే మహావీర్ ఆత్మలకు, సదా సంగమయుగం యొక్క జీవన్ముక్త స్థితిని అనుభవం చేసుకునే బాప్ సమాన ఆత్మలకు బాప్‌దాదా యొక్క పదమాపదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

ప్రశ్నలు

1. సేవలో సఫలతకి విశేష ఆధారం ఏమిటి?
2. భక్తి మార్గంలో బ్రహ్మని కమలాసనధారిగా ఎందుకు చూపిస్తారు?
3. ముక్తి - జీవన్ముక్తి దాతగా అయ్యేటందుకు విధి ఏమిటి?
4. వర్తమాన సమయానుసారంగా విశేషంగా ఏ శక్తి అవసరం?

## సేవ చేస్తూ ఉపరామ్‌గా(అతీతంగా) మరియు బేహద్ వృత్తి ద్వారా ఎవరెడీగా అయ్యి బ్రహ్మబాబా సమానంగా సంపన్నంగా అవ్వండి ...... 3-2-2005

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి తన యొక్క నలువైపుల ఉన్న కోట్లలో కొద్దిమంది మరియు కొద్ది మందిలో కొద్దిమంది అయిన పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఇంత విశేషమైన భాగ్యం మరెవ్వరికి లభించదు. ప్రతి పిల్లవాని యొక్క విశేషతను చూసి సంతోషిస్తున్నారు. ఏ పిల్లలైతే బాప్‌దాదాతో మనసుతో సంబంధం జోడించారో ఆ ప్రతి ఒక పిల్లవాడిలో ఏదోక విశేషత తప్పకుండా ఉంటుంది. అన్నింటికంటే మొదటి విశేషత - సాధారణ రూపంలో వచ్చిన బాబాని గ్రహించి " నా బాబా" అని అంగీకరించారు. ఈ గ్రహింటే చాలా ఉన్నతమైన విశేషత. మనస్సుతో నా బాబా అని అంగీకరించారు, బాబా నా పిల్లలు అని అంగీకరించారు. ఎవరైతే పెద్ద పెద్ద శాస్త్రవేత్తలు, శాస్త్రజ్ఞులు, ధర్మాత్మలు ఉన్నారో వారెవరు తెలుసుకోలేకపోయారు సాధారణ పిల్లలైన మీరు బాబాని గ్రహించి మీ అధికారం మీరు తీసుకుంటున్నారు. ఎవరు ఈ సభలోకి వచ్చినా ఈ పిల్లలను చూసి ఇంత అమాయక మాతలు, సాధారణ పిల్లలు ఇంత ఉన్నతమైన తండ్రిని గ్రహించారా అని ఆశ్చర్యపోతారు. బాబాని గ్రహించి తన వారిగా చేసుకునే విశేషత కోట్లలో కొద్దిమంది అయిన మీకే ఈ భాగ్యం లభించింది. సన్ముఖంగా కూర్చున్న పిల్లలు లేక దూరంగా కూర్చున్నా సన్ముఖంగా అనుభవం చేసుకుంటున్నారు అంటే పిల్లలందరు మనసుతో బాబాని గ్రహించారు. గ్రహించారా లేక ఇంకా గ్రహిస్తున్నారా? ఎవరైతే గ్రహించారో వారు చేతులు ఎత్తండి! గ్రహించారా? మంచిది. బాప్‌దాదా ఈ గ్రహించే విశేషతకు ప్రతి ఒక పిల్లవానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో భాగ్యవాన్ పిల్లలు ఓహో!! అని. గ్రహించే మూడవ నేత్రాన్ని పొందారు. పిల్లల మనస్సు యొక్క పాట బాప్‌దాదా వింటూ ఉంటారు అది ఏమి పాట? పొందవలసినదంతా పొందాము అనే పాట. బాబా కూడా చెప్తారు ఓ గారాభమైన పిల్లలూ! బాబా నుండి తీసుకోవలసినదంతా తీసుకున్నారు అని. ప్రతి ఒక పిల్లవాడు అనేక ఆత్మిక ఖజానాలకు పిల్లల నుండి యజమానిగా అయ్యారు.

ఈరోజు బాప్‌దాదా ఖజానాలకు యజమాని అయిన పిల్లల యొక్క ఖజానాల లెక్కలఖాతా చూస్తున్నారు. బాబా అయితే అన్నీ ఖజానాలు అందరికీ ఒకేవిధంగా, ఒకే లెక్కతో ఇచ్చారు. కొందరికి కోట్లు, కొందరికి లక్షలు ఇలా ఇవ్వలేదు కానీ ఖజానాలకు తెలుసుకోవటం మరియు

Created by Universal Document Converter

## ప్రశ్నలు

1. సేవలో సఫలతకి విశేష ఆధారం ఏమిటి?
2. భక్తి మార్గంలో బ్రహ్మని కమలాసనధారిగా ఎందుకు చూపిస్తారు?
3. ముక్తి - జీవన్ముక్తి దాతగా అయ్యేటందుకు విధి ఏమిటి?
4. వర్తమాన సమయానుసారంగా విశేషంగా ఏ శక్తి అవసరం?

# సేవ చేస్తూ ఉపరామ్‌గా(అతీతంగా) మరియు బేహద్ వృత్తి ద్వారా ఎవరెడీగా అయ్యి బ్రహ్మబాబా సమానంగా సంపన్నంగా అవ్వండి ...... 3-2-2005

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి తన యొక్క నలువైపుల ఉన్న కోట్లలో కొద్దిమంది మరియు కొద్ది మందిలో కొద్దిమంది అయిన పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఇంత విశేషమైన భాగ్యం మరెవ్వరికి లభించదు. ప్రతి పిల్లవాని యొక్క విశేషతను చూసి సంతోషిస్తున్నారు. ఏ పిల్లలైతే బాప్‌దాదాతో మనసుతో సంబంధం జోడించారో ఆ ప్రతి ఒక పిల్లవాడిలో ఏదోక విశేషత తప్పకుండా ఉంటుంది. అన్నింటికంటే మొదటి విశేషత - సాధారణ రూపంలో వచ్చిన బాబాని గ్రహించి " నా బాబా" అని అంగీకరించారు. ఈ గ్రహింటే చాలా ఉన్నతమైన విశేషత. మనస్సుతో నా బాబా అని అంగీకరించారు, బాబా నా పిల్లలు అని అంగీకరించారు. ఎవరైతే పెద్ద పెద్ద శాస్త్రవేత్తలు, శాస్త్రజ్ఞులు, ధర్మాత్మలు ఉన్నారో వారెవరు తెలుసుకోలేకపోయారు సాధారణ పిల్లలైన మీరు బాబాని గ్రహించి మీ అధికారం మీరు తీసుకుంటున్నారు. ఎవరు ఈ సభలోకి వచ్చినా ఈ పిల్లలను చూసి ఇంత అమాయక మాతలు, సాధారణ పిల్లలు ఇంత ఉన్నతమైన తండ్రిని గ్రహించారా అని ఆశ్చర్యపోతారు. బాబాని గ్రహించి తన వారిగా చేసుకునే విశేషత కోట్లలో కొద్దిమంది అయిన మీకే ఈ భాగ్యం లభించింది. సన్ముఖంగా కూర్చున్న పిల్లలు లేక దూరంగా కూర్చున్నా సన్ముఖంగా అనుభవం చేసుకుంటున్నారు అంటే పిల్లలందరు మనసుతో బాబాని గ్రహించారు. గ్రహించారా లేక ఇంకా గ్రహిస్తున్నారా? ఎవరైతే గ్రహించారో వారు చేతులు ఎత్తండి! గ్రహించారా? మంచిది. బాప్‌దాదా ఈ గ్రహించే విశేషతకు ప్రతి ఒక పిల్లవానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో భాగ్యవాన్ పిల్లలు ఓహో!! అని. గ్రహించే మూడవ నేత్రాన్ని పొందారు. పిల్లల మనస్సు యొక్క పాట బాప్‌దాదా వింటూ ఉంటారు అది ఏమి పాట? పొందవలసినదంతా పొందాము అనే పాట. బాబా కూడా చెప్తారు ఓ గారాభమైన పిల్లలూ! బాబా నుండి తీసుకోవలసినదంతా తీసుకున్నారు అని. ప్రతి ఒక పిల్లవాడు అనేక ఆత్మిక ఖజానాలకు పిల్లల నుండి యజమానిగా అయ్యారు.

ఈరోజు బాప్‌దాదా ఖజానాలకు యజమాని అయిన పిల్లల యొక్క ఖజానాల లెక్కలఖాతా చూస్తున్నారు. బాబా అయితే అన్నీ ఖజానాలు అందరికీ ఒకేవిధంగా, ఒకే లెక్కతో ఇచ్చారు. కొందరికి కోట్లు, కొందరికి లక్షలు ఇలా ఇవ్వలేదు కానీ ఖజానాలకు తెలుసుకోవటం మరియు

Created by Universal Document Converter

పొందటం, జీవితంలో నింపుకోవటంలో నెంబర్‌వార్‌గా ఉన్నారు. బాప్‌దాదా ఈరోజుల్లో మాటిమాటికి రకరకాలుగా పిల్లలకు ధ్యాస ఇప్పిస్తున్నారు - సమయం యొక్క సమీపతనను సరించి మీ యొక్క సూక్ష్మ విశాలబుద్ధితో పరిశీలన చేసుకోవాలి - బాబా నుండి ఏమి లభించాయి, ఏమి తీసుకున్నాము మరియు నిరంతరం ఈ ఆ ఖజానాలతో పాలింపబడుతూ ఉన్నామా? అని. పరిశీలన చాలా అవసరం. ఎందుకంటే 1. వర్తమాన సమయంలో మాయ రకరకాలైన సోమరితనం మరియు రాయల్ నిర్లక్ష్యం రూపంలో చాలా ప్రయత్నం చేస్తుంది. అందువలన సదా పరిశీలన చేసుకుంటూ ఉండండి. ఇంత ధ్యాసతో పరిశీలన చేసుకోవాలి, సోమరితనంలో కాదు. చెడు చేయలేదు, దు:ఖం ఇవ్వలేదు, చెడుదృష్టి లేదు ఇలా పరిశీలన చేసుకోవటం కాదు కానీ మంచి ఏమి చేశాను? అని పరిశీలన చేసుకోవాలి. సదా ఆత్మికదృష్టి స్వతహాగా ఉందా? లేక స్మృతి మరియు విస్మృతి యొక్క ఆట నడుస్తుందా? ఎంతమందికి శుభభావన,శుభకామన, ఆశీర్వాదాలు ఇచ్చాను? ఇలా జమాఖాతా ఎంత మరియు ఏవిధంగా ఉంది? అని పరిశీలన చేసుకోవాలి. ఎందుకంటే ఎంత జమ చేసుకోవాలంటే అంత ఇప్పుడే జమ చేసుకోవాలి ఇది మంచిగా తెలుసుకున్నారు కదా! ఈ సమయం యొక్క జమాఖాతాయే మొత్తం సమయానికి జమ అవుతుంది. మొత్తం సమయం యొక్క జమననుసరించే రాజ్యభాగ్యం మరియు పూజ్య దేవీదేవతగా అవుతారు. జమ తక్కువగా ఉంటే రాజ్యభాగ్యం కూడా తక్కువగా మరియు పూజ్యులుగా అవ్వటంలో కూడా నెంబర్‌వార్‌గా అవుతారు. జమ తక్కువగా ఉంటే పూజ కూడా తక్కువగా ఉంటుంది. విధిపూర్వకంగా జమ చేసుకోకపోతే విధిపూర్వకంగా పూజ కూడా జరగదు. అప్పుడప్పుడు విధిపూర్వకంగా చేస్తే అప్పుడప్పుడు విధిపూర్వక పూజ మరియు పదవి కూడా అప్పుడప్పుడు లభిస్తుంది. అందువలనే బాప్‌దాదాకి ప్రతి ఒక పిల్లవాడంటే చాలా ప్రేమ ఉంది. కనుక బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడు సంపన్నంగా మరియు సమానంగా అవ్వాలని కోరుకుంటున్నారు. సేవ చేయండి కానీ సేవలో కూడా అతీతంగా, బేహద్‌గా ఉండండి. 2. బాప్‌దాదా చూశారు - చాలా మంది పిల్లలకు యోగం అంటే స్మృతి యొక్క సబ్జక్టులో అభిరుచి అంటే ఆసక్తి తక్కువగా ఉంటుంది, సేవపై ఎక్కువగా ఉంటుంది. కానీ స్మృతి లేకుండా సేవలో ఎక్కువగా ఉంటే దానిలో హద్దు వచ్చేస్తుంది. అతీతవృత్తి ఉండటంలేదు. పేరు, గౌరవం, పదవి ఈ భావాలన్నీ కలిసిపోతున్నాయి. బేహద్‌వృత్తి తక్కువ అయిపోతుంది. అందువలనే బాప్‌దాదా కోట్లలో కొద్దిమందిలో కొద్దిమంది అయిన నా పిల్లలు ఇప్పటి నుండి ఎవరెడీ అవ్వాలి అని కోరుకుంటున్నారు. ఎందుకు? ఎందుకంటే కొంతమంది పిల్లలు సమయం వచ్చేసరికి తయారైపోతాము అని ఆలోచిస్తున్నారు. కానీ సమయం మీ రచన, మీ రచనను మీరు మీ శిక్షకునిగా చేసుకుంటారా? రెండవ విషయం ఏమిటంటే చాలా సమయం యొక్కలెక్క, చాలా సమయం యొక్క సంపన్నత చాలా సమయం యొక్క ప్రాప్తినిస్తుంది. ఇప్పుడు సమయం యొక్క సమీపతనను సరించి చాలా సమయం యొక్క జమ అవసరం. మరలా చాలా సమయం ఉంది అని అనుకున్నాము అని బాబాని నిందించవద్దు. ఇప్పటినుండి చాలా సమయం యొక్క ధ్యాస పెట్టుకోండి. అర్థమైందా! దయ ఉంచి ధ్యాస పెట్టుకోండి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతి ఒక పిల్లవానిలో ఏ ఒక సబ్జక్టు యొక్క లోపం ఉండకూడదు అని. బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా! బ్రహ్మాబాబా యొక్క ప్రేమకు రిటన్ ఇస్తారు కదా! ప్రేమకు రిటన్ - మీ యొక్క లోపాన్ని పరిశీలన చేసుకోండి మరియు బయటు ఇవ్వండి, పరివర్తన చేసుకోండి.

Created by Universal Document Converter

మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవటమే బాబాకి బదులు ఇవ్వటం. కనుక బదులు ఇవ్వడానికి ధైర్యం ఉందా? చేతులైతే ఎత్తి చాలా సంతోషపరుస్తున్నారు. చేతులు చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఇప్పుడు మనసులో పక్కా ఫక్కాగా ఒక శాతం కూడా కచ్చాగా ఉండకూడదు ఫక్కా వ్రతం తీసుకోండి – బదులు ఇవ్వవలసిందే కనుక మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవాలి.

ఇప్పుడు శివరాత్రి వస్తుంది కదా! కనుక చాలా ప్రేమతో చాలా మంది పిల్లలు ఉత్సాహంతో బాబా యొక్క జయంతి మరియు పిల్లల యొక్క జయంతి జరుపుకునేటందుకు వస్తారు. మంచి, మంచి ప్రోగ్రామ్స్ తయారు చేస్తున్నారు. సేవ యొక్క ప్లాన్స్ అయితే చాలా మంచిగా తయారుచేస్తున్నారు, ఇది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కానీ ..... కానీ అనటం మంచిగా అనిపించడంలేదు. జగదాంబ సరస్వతి కానీ అనే మాట అంటే సింధీ భాషలో దాని అర్థం చెప్పేవారు సింధీ భాషలో లేకిన్ (కానీ) అంటే లే – కిన్ లే అంటే తీసుకోవటం కిన్ అంటే మురికి అని అర్థం. లేకిన్ (కానీ) అనటం అంటే ఏదోక మురికిని తీసుకోవటం. కనుక కానీ అనటం మంచిగా అనిపించటంలేదు కానీ అనవసివస్తుంది. ఎలా అయితే అనేకరకాలైన సేవాప్లాన్స్ తయారుచేసారు మరియు తయారుచేస్తారు కూడా కానీ ఈ వ్రతం తీసుకునే ప్రోగ్రామ్ కూడా తయారుచేయండి. బదులు ఇవ్వవలసిందే ఎందుకంటే ఎప్పుడైనా బాప్‌దాదా కానీ ఎవరైనా కానీ ఎలా ఉన్నారు? అని అడిగితే చాలా మంది నుండి ఇదే జవాబు వస్తుంది – చాలా మంచిగా ఉన్నాము కానీ బాప్‌దాదా ఎంతగా ఉండాలంటున్నారో అంతగా ఉండటంలేదు అని. ఇప్పుడు ఈ జవాబు రావాలి – బాప్‌దాదా కోరుకునే విధంగా మా స్థితి ఉంది అని. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో నోట్ చేసుకోండి, లిస్ట్ తీయండి మరియు బాప్‌దాదా ఏది కోరుకుంటున్నారో అది ఉందా లేదా? అని. ప్రపంచం వారు పూర్వీకులైన మీ ద్వారా ముక్తి కోరుకుంటున్నారు, అరుస్తున్నారు, ముక్తి ఇవ్వండి, ముక్తి ఇవ్వండి అని. ఎప్పటి వరకు చాలా మంది పిల్లలు తమ యొక్క పాత సంస్కారాలు దానినే మీరు సంస్కారం అంటారు అది స్వతహాస్థితి కాదు సంస్కారం వాటిలో కొద్దిగా అయినా పాత సంస్కారాల నుండి ముక్తి కాకపోతే సర్వాత్మలకు ముక్తి లభించదు. బాప్‌దాదా చెప్తున్నారు – ఓ ముక్తిదాత యొక్క పిల్లలు మాస్టర్ ముక్తిదాతలు – ఇప్పుడు మిమ్మల్ని మీరు ముక్తి చేసుకోండి అప్పుడు ముక్తి యొక్క ద్వారం తెరుచుకుంటుంది అని. ఆ ద్వారం యొక్క తాళంచెవి ఏమిటి? అనేది చెప్పాను కదా! 3. బేహద్ వైరాగ్యమే తాళంచెవి. అన్ని కార్యాలు చేయండి కానీ ఎలా అయితే ఉపన్యాసంలో ప్రవృత్తిలో ఉండేవారు కమలపుష్ప సమానంగా అవ్వండి అని చెప్తారు కదా అదేవిధంగా మీరు కూడా అన్నీ చేస్తూ కార్యం నుండి ముక్తిగా, అతీతంగా, సాధనాలకు వశం కాకుండా, పొజిషన్‌కి (పదవి, గౌరవం) వశం కాకుండా ఉండాలి. ఏమైనా లభించినా కానీ అది పొజిషన్ కాదు మాయ యొక్క అపొజిషన్. అతీతంగా, బాబాకి ప్రియంగా ఉండాలి. దీనిలో కష్టమేమైనా ఉందా? అతీతంగా, ప్రియంగా అవ్వాలి ఇది కష్టమనిపించేవారు చేతులు ఎత్తండి! కష్టమనిపించని వారు శివరాత్రికి సంపన్నం అయిపోతారు. కష్టమనిపించకపోతే తయారవ్వాలి కదా! 4. బ్రహ్మాబాబా సమానంగా అవ్వవలసిందే. సంకల్పంలో, మాటలో, సేవలో, సంబంధ, సంపర్కంలో కూడా బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలి. ఎవరికైతే బ్రహ్మాబాబా మరియు దాదా, గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్‌పై చాలా చాలా అంటే 100 శాతం కంటే ఎక్కువ ప్రేమ ఉందో వారు చేతులు ఎత్తండి! కేవలం ఇప్పుడిప్పుడే సంతోషపరచటం కాదు.

Created by Universal Document Converter

అందరు ఎత్తారు. టి.విలో వస్తుంది కదా! శివరాత్రికి ఈ టి.వి చూస్తాను మరియు లెక్క తీస్తాను. కొద్దిగా కూడా సమానతలో తేడా ఉండకూడదు. ప్రేమ ఉన్నప్పుడు బలి చేయటం ఏమైనా గొప్ప విషయమా! ప్రపంచం వారు హద్దు యొక్క ప్రేమ కోసం ప్రాణాలు ఇవ్వడానికే తయారవుతున్నారు. బాప్‌దాదా కేవలం మురికిని ఇవ్వండి చాలు అంటున్నారు. మంచి వస్తువులు వద్దు, మురికిని ఇవ్వండి అంటున్నారు. బలహీనతలు, లోపాలు ఇవి ఏమిటి? మురికి కదా! మురికిని ఇవ్వటం ఏమైనా గొప్ప విషయమా! పరిస్థితి సమాప్తి అయిపోవాలి, స్వస్థితి శ్రేష్ఠంగా అవ్వాలి. పరిస్థితులు ఇలా ఉన్నాయి ఏమి చేయము అని ఇదే చెప్తున్నారు కదా! స్వస్థితి శక్తిశాలిగా అయినప్పుడు పరిస్థితి యొక్క పేరే ఉండదు మిమ్మల్ని చలింపచేయడానికి. సమాప్తి యొక్క పరదా తెరిచినప్పుడు అందరు ఎలా కనిపించాలి? ఫరిస్తాలుగా మెరుస్తూ కనిపించాలి. పిల్లలందరు మెరుస్తూ కనిపించాలి. అందువలనే ఇప్పుడు పరదా తెరవడానికి ఆగి ఉన్నారు. ప్రపంచం వారు పరదా తెరవండి, పరదా తెరవండి అని అరుస్తున్నారు. కనుక మీ ప్లాన్ మీరే తయారుచేసుకోండి. తయారైన ప్లాన్ ఇస్తే ఏవేవో విషయాలు వస్తాయి కనుక మీ ప్లాన్ మీకు మీరే ధైర్యంతో తయారు చేసుకోండి. 5. ధృడత యొక్క తాళంచెవి ఉంటే సఫలత లభించవలసిందే. ధృఢ సంకల్పం చేస్తున్నారు ఇది చూసి బాప్‌దాదా కూడా ఓహో పిల్లలు ఓహో అని సంతోషి స్తున్నారు. ధృడసంకల్పం చేసారు కానీ ధృఢతలో అప్పుడప్పుడు మరలా కొద్దికొద్దిగా సోమరితనం కలిసిపోతుంది. అందువలనే సఫలత కూడా అప్పుడప్పుడు సగం, అప్పుడప్పుడు పావు శాతం వస్తుంది. ఎలా అయితే ప్రేమ 100 శాతం ఉందో అదేవిధంగా పురుషార్థంలో సంపన్నత కూడా 100 శాతం ఉండాలి. భలే ఎక్కువ ఉండాలి కానీ తక్కువ కాకూడదు. ఇష్టమేనా? శివరాత్రికి మెరుపు చూపిస్తారు కదా! తయారవ్వలసిందే. మేము కాకపోతే ఎవరు తయారవుతారు అనే ఈ నిశ్చయం పెట్టుకోండి, మేమే అలా ఉండేవారము, ఇప్పుడు మేమే మరియు మరలా మేమే అలా తయారవుతాము ఈ నిశ్చయమే విజయీగా చేస్తుంది. పరదర్శనం చేయకండి, మిమ్మల్ని మీరు చూసుకోండి. కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణ చేస్తారు కదా - వారిని కొద్దిగా మంచిగా చేయండి అప్పుడు మేము మంచిగా అయిపోతాము అని. వారిని కొద్దిగా మారిస్తే నేను కూడా మారిపోతాను అంటారు కానీ వారు మారరు, మీరు మారరు. స్వయాన్ని మార్చుకుంటే వారు కూడా మారిపోతారు. ఇది ఉంటే అది చేస్తాను ఇలా ఏదీ ఆధారం తీసుకోకండి. నేను చేయవలసిందే. మంచిది. ఇప్పుడు శివరాత్రి వస్తుంది కదా!

ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు చేతులు ఎత్తండి! మొదటిసారి వచ్చిన వారికి బాప్‌దాదా చెప్తున్నారు - 6. కొంచెం సమయం ఉండగా వచ్చారు కనుక పురుషార్థం ఎంత తీవ్రంగా చేయాలంటే లాస్ట్ నుండి ఫాస్ట్ నుండి ఫస్ట్ నెంబర్‌లోకి రావాలి. ఎందుకంటే ఇప్పుడు కుర్చీలాట నడుస్తుంది ఇప్పుడు ఎవరు విజయం పొందారు అనేది అవుట్ అవ్వలేదు. ఆలశ్యంగా వచ్చారు కానీ వేగంగా వెళ్ళటం ద్వారా చేరుకోగలరు. కేవలం అమృతవేళ మీకు మీరు అమరభవ! అనే వరదానం స్మృతి ఉంచుకోండి. మంచిది - కొంతమంది దూరం నుండి, కొంతమంది దగ్గర నుండి వచ్చారు. బాప్‌దాదా మీ ఇంటికి భలే వచ్చారు అంటున్నారు. సంఘటన మంచిగా అనిపిస్తుంది. సభ నిండుగా ఉండటం ద్వారా ఎంత అందంగా ఉంది టి.విలో కనిపిస్తుంది కదా! ఎవరెడీ, అయిపోయారా? ఎవరెడీ యొక్క పాఠం చదువుకుంటారు కదా! మంచిది, ఇప్పుడేమి చేయాలి?

Created by Universal Document Converter

నలువైపుల ఉన్నటువంటి కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన భాగ్యవాన్ శ్రేష్ఠాత్మలకు, సదా తీవ్రపురుషార్థం ద్వారా ఏది ఆలోచిస్తున్నారో అది చేయాలి, శ్రేష్ఠంగా ఆలోచించడం, శ్రేష్ఠ కర్మ చేయటం, లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా ఉంచుకోవటం ఈ విధమైన విశేషాత్మలకు, సదా చాలా సమయంయొక్క పురుషార్థం ద్వారా రాజ్యభాగ్యం మరియు పూజ్యులుగా అయ్యే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా యొక్క స్నేహానికి బదులుగా తమని తాము పరివర్తన చేసుకునే నెంబర్‌వన్ ఆత్మలకు, విజయం పొందే భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. వర్తమాన సమయంలో వచ్చే విఘ్నం ఏమిటి? మన పరిశీలన ఏవిధంగా ఉండాలి?
2. స్మృతి తక్కువగా, సేవ ఎక్కువగా చేయటం వలన వచ్చే ఫలితం ఏవిధంగా ఉంటుంది?
3. ముక్తిద్వారాన్ని తెరిచే తాళంచెవి ఏమిటి?
4. ఏయే విషయాలలో బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలి?
5. పురుషార్థంలో సఫలత ఎప్పుడు లభిస్తుంది?
6. క్రొత్తగా వచ్చిన వారు వేగంగా ముందుకి వెళ్ళాలంటే విధి ఏమిటి?

## మనస్సుతో “ నాబాబా ” అనండి మరియు సర్వ అవినాశి ఖజానాలకు యజమానులై నిశ్చింతా చక్రవర్తులు కండి ...... 20-2-2005

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన పిల్లలందరి మస్తకం మధ్యలో మెరిసే భాగ్య రేఖలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న దివ్య సితార యొక్క రేఖలు కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి నయనాలలో స్నేహం మరియు శక్తి యొక్క రేఖలను చూస్తున్నారు. నోటి ద్వారా శ్రేష్ఠ మధురమాట యొక్క రేఖ, పెదవులపై మధుర చిరునవ్వు యొక్క రేఖ మెరుస్తూ ఉంది. మనస్సులో మనోభిరాముని స్నేహంలో లవలీనమైన రేఖను చూస్తున్నారు. చేతులు సదా సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉన్న రేఖ చూస్తున్నారు. పాదాల ద్వారా వేసే ప్రతీ అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే రేఖ చూస్తున్నారు. ఇటువంటి శ్రేష్ఠ భాగ్యం మొత్తం కల్పంలో మరెవ్వరికీ ఉండదు. పిల్లలైన మీకే ఈ సంగమయుగంలో ఇంతటి భాగ్యం లభించింది. ఇలా మీ భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇంత శ్రేష్ఠ భాగ్యం లభించింది అనే ఆత్మిక నషా అనుభవం చేసుకుంటున్నారా? ఓహో నా శ్రేష్ఠ భాగ్యం! అంటూ మనస్సులో స్వతహాగా పాడుకుంటున్నారా? సంగమయుగి భాగ్యం అవినాశి ఎందువలన? ఎందువలనంటే అవినాశి బాబా ద్వారా అవినాశి భాగ్యం ప్రాప్తించింది. కానీ ఈ ప్రాప్తి సంగమయుగంలోనే లభిస్తుంది. ఈ సంగమయుగంలోనే ఈ విశేష సంగమయుగి ప్రాప్తి అతి శ్రేష్ఠమైనది అని అనుభవం చేసుకుంటారు. మరి అటువంటి శ్రేష్ఠ భాగ్యం యొక్క అనుభవం సదా ప్రత్యక్షంగా ఉంటుందా? లేక అప్పుడప్పుడు గుప్తంగా, అప్పుడప్పుడు ప్రత్యక్షంగా ఉంటుందా? ఇంకా ఏమి పురుషార్థం చేశారు? ఇంత గొప్ప భాగ్యం యొక్క ప్రాప్తి

Created by Universal Document Converter

నలువైపుల ఉన్నటువంటి కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన భాగ్యవాన్ శ్రేష్ఠాత్మలకు, సదా తీవ్రపురుషార్థం ద్వారా ఏది ఆలోచిస్తున్నారో అది చేయాలి, శ్రేష్ఠంగా ఆలోచించడం, శ్రేష్ఠ కర్మ చేయటం, లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా ఉంచుకోవటం ఈ విధమైన విశేషాత్మలకు, సదా చాలా సమయంయొక్క పురుషార్థం ద్వారా రాజ్యభాగ్యం మరియు పూజ్యులుగా అయ్యే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా యొక్క స్నేహానికి బదులుగా తమని తాము పరివర్తన చేసుకునే నెంబర్‌వన్ ఆత్మలకు, విజయం పొందే భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రశ్నలు

1. వర్తమాన సమయంలో వచ్చే విఘ్నం ఏమిటి? మన పరిశీలన ఏవిధంగా ఉండాలి?
2. స్మృతి తక్కువగా, సేవ ఎక్కువగా చేయటం వలన వచ్చే ఫలితం ఏవిధంగా ఉంటుంది?
3. ముక్తిద్వారాన్ని తెరిచే తాళంచెవి ఏమిటి?
4. ఏయే విషయాలలో బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలి?
5. పురుషార్థంలో సఫలత ఎప్పుడు లభిస్తుంది?
6. క్రొత్తగా వచ్చిన వారు వేగంగా ముందుకి వెళ్ళాలంటే విధి ఏమిటి?

## మనస్సుతో "నా బాబా" అనండి మరియు సర్వ అవినాశి ఖజానాలకు యజమానులై నిశ్చింతా చక్రవర్తులు కండి...... 20-2-2005

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన పిల్లలందరి మస్తకం మధ్యలో మెరిసే భాగ్య రేఖలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న దివ్య సితార యొక్క రేఖలు కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి నయనాలలో స్నేహం మరియు శక్తి యొక్క రేఖలను చూస్తున్నారు. నోటి ద్వారా శ్రేష్ఠ మధురమాట యొక్క రేఖ, పెదవులపై మధుర చిరునవ్వు యొక్క రేఖ మెరుస్తూ ఉంది. మనస్సులో మనోభిరాముని స్నేహంలో లవలీనమైన రేఖను చూస్తున్నారు. చేతులు సదా సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉన్న రేఖ చూస్తున్నారు. పాదాల ద్వారా వేసే ప్రతీ అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే రేఖ చూస్తున్నారు. ఇటువంటి శ్రేష్ఠ భాగ్యం మొత్తం కల్పంలో మరెవ్వరికీ ఉండదు. పిల్లలైన మీకే ఈ సంగమయుగంలో ఇంతటి భాగ్యం లభించింది. ఇలా మీ భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇంత శ్రేష్ఠ భాగ్యం లభించింది అనే ఆత్మిక నషా అనుభవం చేసుకుంటున్నారా? ఓహో నా శ్రేష్ఠ భాగ్యం! అంటూ మనస్సులో స్వతహాగా పాడుకుంటున్నారా? సంగమయుగి భాగ్యం అవినాశి ఎందువలన? ఎందువలనంటే అవినాశి బాబా ద్వారా అవినాశి భాగ్యం ప్రాప్తించింది. కానీ ఈ ప్రాప్తి సంగమయుగంలోనే లభిస్తుంది. ఈ సంగమయుగంలోనే ఈ విశేష సంగమయుగి ప్రాప్తి అతి శ్రేష్ఠమైనది అని అనుభవం చేసుకుంటారు. మరి అటువంటి శ్రేష్ఠ భాగ్యం యొక్క అనుభవం సదా ప్రత్యక్షంగా ఉంటుందా? లేక అప్పుడప్పుడు గుప్తంగా, అప్పుడప్పుడు ప్రత్యక్షంగా ఉంటుందా? ఇంకా ఏమి పురుషార్థం చేశారు? ఇంత గొప్ప భాగ్యం యొక్క ప్రాప్తి

Created by Universal Document Converter

కొరకు పురుషార్థం ఎంత సహజమైనది! కేవలం నా బాబా అని మనస్సుతో గ్రహించారు, అంగీకరించారు మరియు స్వంతం చేసుకున్నారు. మనస్సుతో గ్రహించారు - నేను బాబా వాడిని, బాబా నా వాడు. బాబా నా వాడు అని అంగీకరించటం అంటే అధికారిగా అవ్వటం. అధికారం కూడా ఎంత గొప్పది? ఆలోచించండి - ఎవరైనా మీకు ఏమేమి లభించాయి అని అడిగితే ఏం చెప్తారు? ఏదైతే పొందాలనుకున్నామో అది పొందాం అని చెప్తారు కదా! పరమాత్మ ఖజానాలో అప్రాప్తి వస్తువు అనేది ఏదీ ఉండదు. ఇలా ప్రాప్తి స్వరూపం, యొక్క అనుభూతి చేసుకున్నారా లేక చేసుకుంటూ ఉన్నారా? భవిష్య ప్రాప్తి అనేది వేరే విషయం, ఈ సంగమయుగం యొక్క ప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేసుకోవాలి. సంగమయుగంలో అనుభవం చేసుకోలేకపోతే భవిష్య ప్రాప్తి కూడా ఉండదు. ఎందుకు? ఎందుకంటే ఈ పురుషార్థి జీవితంలో చేసే శ్రేష్ఠ కర్మల ద్వారానే భవిష్య ప్రాప్తి తయారవుతుంది. అంతిమంలో అనుభవీ స్వరూపులుగా అయిపోతాం అని అనుకోకండి. సంగమయుగంలో చాలా కాలం యొక్క అనుభవం ఉండాలి. జీవన్ముక్తి స్థితి యొక్క విశేష అనుభవం ఈ సమయంలోనిదే. నిశ్చింతా చక్రవర్తిగా అయ్యే అనుభవం ఇప్పటిదే. అయితే మరి అందరూ నిశ్చింతా చక్రవర్తులేనా లేక చింత ఉందా? ఎవరైతే నిశ్చింతా చక్రవర్తులో వారు చేతులెత్తండి. చక్రవర్తులు అయిపోయారా లేక అవుతూ ఉన్నారా? అయిపోయారు కదా! ఏదైనా చింత ఉందా? దాత యొక్క పిల్లలుగా అయిపోయారు ఇక ఏ చింత ఉంది? నా బాబా అన్నారు అంటే చింతల యొక్క అనేక రకాల గంపల బరువు దిగిపోయింది. భారం ఇంకా ఉందా? 1. ప్రకృతి యొక్క ఆట చూస్తున్నారు, మాయ యొక్క ఆట కూడా చూస్తున్నారు కానీ నిశ్చింతా చక్రవర్తులుగా అయ్యి, సాక్షిగా అయ్యి ఆటను చూస్తున్నారు. ప్రపంచంలో వారు ఏమౌతుందో అని భయపడతారు. కానీ మీకు కూడా భయం ఉందా? భయపడుతున్నారా? ఏది జరుగుతుందో అది మంచే జరుగుతుంది అని నిశ్చయం ఉంది మరియు నిశ్చింతగా ఉన్నారు. ఎందువలన? త్రికాలదర్శి అయ్యి ప్రతీ దృశ్యాన్ని చూస్తున్నారు. ఈరోజు ఏమిటి? రేపే ఏమి జరగనున్నది? అనేది మీకు బాగా తెలుసు. జ్ఞాన సాగరులు కదా! సంగమయుగం తర్వాత ఏమి జరగనున్నదో మీ అందరికి స్పష్టంగా తెలుసు కదా! నవయుగం రావలసిందే. ప్రపంచంలో వారు అంటారు - వస్తుందా? అని వారికి ప్రశ్న వస్తుంది. మీరేమంటారు? రానే వస్తుంది అంటారు. అంటే మీకు ప్రశ్నలేదు. స్వర్ణిమ యుగం రావాల్సిందే అని మీకు తెలుసు. రాత్రి తర్వాత అమృతవేళ అనగా ఇప్పుడు సంగమయుగం ఈ సంగమయుగం తర్వాత పగలు రావాల్సిందే. నిశ్చయం ఎవరికైతే ఉంటుందో వారు నిశ్చింతగా ఉంటారు. వారికి ఏ చింత ఉండదు. విశ్వ రచయిత ద్వారా విశ్వం యొక్క జ్ఞానం స్పష్టంగా లభించింది.

బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లలందరూ స్నేహం, సహయోగం, సంపర్కం యొక్క ప్రేమలో బంధింపబడి మీ ఇంటికి మీరు చేరుకున్నారు. బాప్‌దాదా స్నేహి పిల్లలందరికీ, సహయోగి పిల్లలందరికీ, సంపర్కంలో ఉండే పిల్లలకు తమ అధికారం తీసుకునేటందుకు తమ ఇంటికి వచ్చే శుభాకాంక్షలను ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాప్‌దాదా యొక్క ప్రేమ పిల్లలకంటే ఎక్కువా? లేక పిల్లల ప్రేమ బాప్‌దాదా కంటే ఎక్కువా? ఎవరిది ఎక్కువ? మీదా లేక బాబాదా? బాబా అంటున్నారు - పిల్లలదే ఎక్కువ అని. పిల్లలకి ప్రేమ ఉంది కనుకనే ఎక్కడెక్కడి నుండో వచ్చారు కదా! ఎన్ని దేశాల నుండి వచ్చారు? (50 దేశాల నుండి వచ్చారు) కానీ అందరి కంటే

Created by Universal Document Converter

దూరాతిదూరం నుండి ఎవరు వచ్చారు? అమెరికా వారు దూరం నుండి వచ్చారా? మీరు కూడా దూరం నుండే వచ్చారు కానీ బాబా పరంధామం నుండి వచ్చారు. పరంధామంతో పోల్చితే అమెరికా ఎంత దూరం? అమెరికా దూరమా లేక పరంధామం దూరమా? అందరి కంటే దూరదేశి బాప్‌దాదా. పిల్లలు బాబాని జ్ఞాపకం చేస్తారు బాబా ఏమి కోరుకుంటున్నారు అని అడుగుతారు కదా! 2. బాప్‌దాదా తన మధురాతి మధురమైన పిల్లలనుండి ఏమి కోరుకుంటున్నారు అంటే ఒక్కొక్క పిల్లవాడు స్వరాజ్యాధికారి రాజుగా అవ్వాలి అని. అందరూ రాజులేనా? స్వరాజ్యం ఉందా? స్వరాజ్యం అయితే ఉంది కదా! స్వరాజ్యాధికారి రాజును నేను అని భావించేవారు చేతులెత్తండి. చాలా మంచిది. 63 జన్మల నుండి పిల్లలు దు:ఖం, అశాంతి నుండి దూరం అవ్వాలి అని చాలా శ్రమ చేశారు అని బాప్‌దాదాకి పిల్లలను చూసి ప్రేమ వస్తుంది. కనుక బాబా ఏమి కోరుకుంటున్నారు అంటే ప్రతి ఒక్కరు ఇప్పుడు స్వరాజ్యాధికారి అవ్వాలి అని. మనస్సు - బుద్ధి - సంస్కారాలపై యజమానిగా, రాజుగా అవ్వాలి అని. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ ఎలా కావాలంటే అలా మనస్సు - బుద్ధి - సంస్కారాలను పరివర్తన చేయగలిగి ఉండాలి. చింతాముక్త జీవితం సదా ప్రత్యక్షంగా కనిపించాలి. బాప్‌దాదా చూస్తున్నారు - అప్పుడప్పుడు ఆ జీవితం గుప్తం అయిపోతుంది. ఇది చేయకూడదు, ఇది తప్పు, ఇది ఒప్పు అని ఆలోచిస్తున్నారు కానీ స్వరూపంలోకి తీసుకురావటం లేదు. ఆలోచించటం అంటే గుప్తంగా ఉండటం, స్వరూపంలోకి తీసుకురావటం అంటే ప్రత్యక్షంలోకి తీసుకురావటం. సమయం కోసం అయితే ఎదురుచూడటం లేదు కదా! అప్పుడప్పుడు ఎదురు చూస్తున్నారు. ఆత్మిక సంభాషణలో కొంతమంది పిల్లలు అంటున్నారు - సమయానికి సరి అయిపోతాం అని. సమయం మీ రచన. మీరు మాస్టర్ రచయితలు. మాస్టర్ రచయితలు రచన ఆధారంగా నడవరు. సమయం యొక్క సమాప్తిని మాస్టర్ రచయితలైన మీరే సమీపంగా తీసుకురావాలి. 3. ఒక్క సెకనులో మనస్సుకి యజమాని అయ్యి మనస్సుకి ఆర్డర్ చేయగలుగుతున్నారా? చేయగలుగుతున్నారా? మనస్సుని ఏకాగ్రం చేయగలుగుతున్నారా? బిందువు పెట్టగలుగుతున్నారా లేక బిందువు పెడుతుంటే ప్రశ్నార్థకం అవుతుందా? ఎందుకు, ఏమిటి, ఎలా, ఇది ఏమిటి, అది ఏమిటి ..... ఇలా ఆశ్చర్యార్థకం కూడా పెట్టకూడదు. బిందువు. సెకనులో బిందువు అయిపోండి. ఇక ఏ శ్రమ లేదు. ఒకే మాట - బిందువు. బిందువుని అభ్యాసంలోకి తీసుకురండి. బిందు స్వరూపంగా అవ్వాలి, వ్యర్థానికి బిందువు పెట్టాలి. మహావాక్యాల పాయింట్‌లను మననం చేసుకోవాలి. ఇక ఏ శ్రమ లేదు. బిందువుని జ్ఞాపకం ఉంచుకోండి, బిందువు పెట్టండి మరియు బిందువు అయిపోండి. ఈ అభ్యాసం రోజంతటిలో మధ్యమధ్యలో ఎంత బిజీగా ఉన్నా కానీ ప్రయత్నించండి - ఒక్క సెకనులో బిందువు కాగలుగుతున్నానా? ఒక్క సెకనులో బిందువు పెట్టగలుగుతున్నానా? ఈ అభ్యాసం మాటిమాటికీ చేసినప్పుడే రాబోయే అంతిమ సమయంలో పూర్తి మార్కులు పొందగలరు. పాస్‌విత్‌ఆనర్ అవుతారు. ఇదే పరమాత్మ చదువు మరియు ఇదే పరమాత్మ పాలన. ఎవరైతే మొదటిసారిగా వచ్చారో, మొదటిసారిగా మిలనం కొరకు వచ్చారో వారు చేతులెత్తండి! చాలా మంది వచ్చారు స్వాగతం! మొదటిసారిగా వచ్చారు కదా అలాగే మొదటి నెంబరు కూడా తీసుకోవాలి. మేము ఇప్పుడిప్పుడే మొదటిసారి వచ్చాము, మాకంటే ముందు నుండి ఉన్నవారు చాలామంది ఉన్నారు అనుకోకండి డ్రామాలో అవకాశం ఉంది - అంతిమంలో వచ్చినా తీవ్రంగా వెళ్ళి మొదటగా

Created by Universal Document Converter

రావచ్చు. (లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్) అవకాశం ఉంది. అవకాశం తీసుకునే వారిని అవకాశదారి అంటారు. అవకాశం తీస్కోండి. తీసుకుంటారా? తీసుకుంటాం అనే వారు చేతులెత్తండి. తీసుకుంటారా? వాహ్! శుభాకాంక్షలు. బాప్‌దాదా చూశారు - వచ్చిన వారిలో చాలా మంది చేతులెత్తారు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాప్‌దాదా రాబోయే మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలైన మిమ్మల్ని విశేషంగా జ్ఞాపకం చేశారు. ఎందువలన? ఎందువలన ఆహ్వానం ఇచ్చారో తెలుసా? ఆహ్వానం అయితే చాలా మందికి లభించింది కానీ మీరే వచ్చారు. ఎందువలన బాప్‌దాదా జ్ఞాపకం చేశారు? ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - ఎవరైతే వచ్చారో వారందరూ స్నేహి, సహయోగి నుండి సహజయోగి అయ్యే క్వాలిటీ ఆత్మలు. ధైర్యం పెట్టుకుంటే మీరు సహజయోగి అయ్యి ఇతరులకు కూడా సహజయోగిగా అయ్యే సందేశాన్ని ఇచ్చే సందేశవాహకులుగా అవుతారు. సందేశం ఇవ్వటం అంటే ఈశ్వరీయ సందేశవాహకులుగా అవ్వటం. ఆత్మలను దు:ఖం, అశాంతి నుండి విడిపించటం. వారు మీ సోదరీ సోదరులే కదా! 4. మీ సోదరీ సోదరులకు ఈశ్వరీయ సందేశం ఇవ్వటం అంటే వారిని ముక్తులుగా చేయటం. ఈ సేవ ద్వారా చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆశీర్వాదాలు లభించటం ద్వారా అతీంద్రియ సుఖం, అంతరంగిక సంతోషం యొక్క అనుభవం అవుతుంది. ఎందువలన? ఎందుకంటే సంతోషాన్ని పంచారు కదా సంతోషాన్ని పంచటం ద్వారా సంతోషం పెరుగుతుంది. అందరూ సంతోషమేనా? అందరూ సంతోషమేనా, విశేషంగా బాప్‌దాదా అతిథులను అడగటం లేదు, అధికారులను అడుగుతున్నారు. మిమ్మల్ని అతిథిగా భావించకండి, అధికారులు మీరు. అందరూ సంతోషమేనా? అనటానికి మిమ్మల్ని అతిథులు అన్నా కానీ మీరు అతిథులు కాదు, మహాన్ అయ్యి మహానుగా తయారుచేసేవారు. అయితే సంతోషమేనా? సంతోషం అయితే చేతులెత్తండి. ఇప్పుడు సంతోషంగా ఉన్నారు సరే వెళ్ళి ఏం చేస్తారు? సంతోషాన్ని పంచుతారు కదా! అందరికీ బాగా సంతోషాన్ని పంచాలి. ఎంత పంచుతారో అంత పెరుగుతుంది. మంచిది. బాగా చప్పట్లు కొట్టండి. (అందరూ బాగా చప్పట్లు కొట్టారు) ఇప్పుడు ఎలాగైతే చప్పట్లు కొట్టారో అలాగే సంతోషం యొక్క చప్పట్లు సదా మ్రోగుతూ ఉండాలి. స్వతహాగా మ్రోగాలి. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలందరికీ, సాకార రూపంలో ఎదురుగా ఉన్నా, దూరంగా ఉన్నా కానీ మనస్సుతో సమీపంగా ఉన్న పిల్లలకు, సదా శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, సదా నిమిత్తంగా అయ్యి నిర్మాణ కార్యాన్ని సఫలం చేసే విశేషాత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్ళే ధైర్యవంతుడైన పిల్లలకు, సదా ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే వారికి, ప్రపంచలోకెల్లా చాలా చాలా ధనవంతులైనవారికి, సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

**1.** ప్రకృతి యొక్క ఆటను ఏవిధంగా చూడాలి?

**2.** బాప్‌దాదా పిల్లలను ఏవిధంగా చూడాలనుకుంటున్నారు?

**3.** అంతిమ సమయంలో పాస్‌విత్‌ఆనర్‌గా అయ్యేటందుకు ఏ అభ్యాసం అవసరం?

**4.** సేవ ద్వారా వచ్చే లాభాలు ఏమిటి?

Created by Universal Document Converter

# సంపూర్ణ పవిత్రత యొక్క వ్రతం పెట్టుకోవటం మరియు నే అనే దానిని సమాప్తి చేయుటమే శివజయంతి జరుపుకోవటం .... 7-3-2005

ఈరోజు విశేషంగా శివతండ్రి తన సాలిగ్రామ పిల్లల యొక్క జన్మదినోత్సవాన్ని జరుపుకోవటానికి వచ్చారు. పిల్లలైన మీరు తండ్రి యొక్క జయంతిని జరుపుకునేటందుకు వచ్చారు మరియు బాబా పిల్లలైన మీ జయంతిని జరుపుకునేటందుకు వచ్చారు. ఎందుకంటే బాబాకి పిల్లలంటే చాలా ప్రేమ. బాబా అవతరిస్తూనే యజ్ఞాన్ని రచిస్తారు. మరియు బ్రాహ్మణులు లేకుండా యజ్ఞం సంపన్నం అవ్వదు. అందువలన ఈ జయంతి అలౌకిక మైనది, అతీతమైనది మరియు ప్రియమైనది. తండ్రి మరియు పిల్లల యొక్క జయంతి రెండూ కలిసి ఒకేరోజు రావటం అనేది కల్పం మొత్తంలో మరెప్పుడూ ఉండదు మరియు ఉండబోదు. తండ్రి నిరాకారుడు, కానీ నిరాకారుని జన్మది నోత్సవాన్ని జరుపుకుంటున్నారు. శివతండ్రి ఒక్కరికే శరీరం ఉండదు. కనుక బ్రహ్మ శరీరంలో అవతరిస్తారు. ఈ అవతరణనే జయంతిగా జరుపు కుంటున్నారు. మీరందరు మీ జయంతిని జరుపుకునేటందుకు వచ్చారా లేక తండ్రి జయంతిని జరుపుకునేటందుకు వచ్చారా? శుభాకాంక్షలు చెప్పేటందుకు వచ్చారా లేక శుభాకాంక్షలు తీసుకునేటందుకు వచ్చారా? వెనువెంట ఉండే ప్రతిజ్ఞ పిల్లలతో బాబా చేశారు. ఇప్పుడు ఈ సంగమ యుగంలో కూడా కంబైండ్‌గా వెంట ఉంటారు, అవతరణ కూడా వెనువెంట అవతరిస్తారు, పరివర్తన చేసే కార్యాన్ని కూడా వెంటే చేస్తారు మరియు తిరిగి ఇంటికి వెళ్ళటం కూడా వెంటే వెళ్తారు. ఇదే తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ స్వరూపం.

శివజయంతిని భక్తులు కూడా జరుపుకుంటారు కానీ వారు కేవలం పిలుస్తూ ఉంటారు, పాటలు పాడుతూ ఉంటారు. మీరు పిలవటం లేదు మీరు జరుపుకోవటం అంటే సమానంగా అవ్వటం. జరుపుకోవటం అంటే సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఎగురుతూ ఉండాలి. అందువలనే దీనిని ఉత్సవం అని అంటారు. ఉత్సవం అంటేనే ఉత్సాహంలో ఉండటం. కనుక సదా ఉత్సవంలో అనగా ఉత్సాహంలో ఉండేవారే కదా! సదా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా? బ్రాహ్మణ జీవితం యొక్క శ్వాసయే ఉత్సాహ ఉల్లాసాలు. శ్వాస లేకుండా ఎలా ఉండలేరో అలాగే ఉత్సాహ ఉల్లాసాలు లేకుండా బ్రాహ్మణ జీవితంలో ఉండలేరు. అలా అనుభవం చేసుకుంటున్నారు కదా! విశేషంగా జయంతిని జరుపుకునేటందుకు ఎక్కడెక్కడి నుండో దూరదూరాల నుండి పరుగు పెట్టుకుంటూ వచ్చారు కదా! బాప్‌దాదాకి తన జయంతి కంటే పిల్లల జయంతి యొక్క సంతోషం ఎక్కువ ఉంది. అందువలన బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ కోటానుకోట్ల సంతోషంతో నిండిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

1. బాప్‌దాదాకి ఈరోజు సత్యమైన భక్తులు కూడా చాలా స్మృతి వస్తున్నారు. వారు ఒక్కరోజు కొరకు వ్రతం పెట్టుకుంటారు మీరు జీవితమంతా సంపూర్ణ పవిత్రులుగా అయ్యే వ్రతం పెట్టుకున్నారు. వారు భోజనం కొరకు వ్రతం పెట్టుకుంటారు మీరు మనస్సు యొక్క భోజనానికి అనగా వ్యర్థ సంకల్పాలు, వ్యతిరేక సంకల్పాలు, అపవిత్ర సంకల్పాల యొక్క వ్రతం పెట్టుకున్నారు. వ్రతాన్ని ఫక్కాగా పెట్టుకున్నారు కదా! డబల్ విదేశీయులు ముందు కూర్చున్నారు. కుమారులు చెప్పండి - వ్రతం ఫక్కాగా పెట్టుకున్నారా? అపరిపక్వంగా కాదు కదా? మరియు

Created by Universal Document Converter

వింటూ ఉంది. అందరూ జెండాలు ఊపుతున్నారు కదా! మాయ చూస్తూ ఉంది. పవిత్రంగా తప్పక అవుతాం అని వ్రతం పెట్టుకోవటం అంటే వృత్తిని శ్రేష్టంగా చేసుకోవటం. ఎటువంటి వృత్తి ఉంటుందో అటువంటి దృష్టి మరియు కృతి తయారవుతాయి. అటువంటి వ్రతం పెట్టుకున్నారు కదా! 2. పవిత్ర శుభ వృత్తి, పవిత్ర శుభ దృష్టి ఉండాలి. పరస్పరం చూసుకున్నప్పుడు దేనిని చూస్తున్నారు? ముఖాన్ని చూస్తున్నారా లేక భ్రుకుటి మెరిసే ఆత్మను చూస్తున్నారా? ఎవరో అడిగారు – ఇతరులతో మాట్లాడాల్సి వచ్చినప్పుడు, ఇతరులతో కలిసి పని చేయాల్సి వచ్చినప్పుడు ముఖాన్ని చూసే మాట్లాడవలసి ఉంటుంది. కళ్ళ వైపుకే దృష్టి వెళ్తుంది కానీ అప్పుడప్పుడు ముఖాన్ని చూసినప్పుడు కొంచెం వృత్తి మారుతుంది అని. వారికి బాప్‌దాదా చెప్తున్నారు – కళ్ళతో పాటు భ్రుకటి కూడా ఉంది కదా! కనుక భ్రుకుటి మధ్యలో ఉన్న ఆత్మని చూసి మాట్లాడలేరా? ముఖంలోకి చూసినా కానీ భ్రుకుటిలో మెరిసే సితారను చూడండి. కనుక ఈ వ్రతాన్ని తీస్కోండి. తీసుకున్నారు కానీ మరింత ధ్యాస పెట్టండి. ఆత్మని చూసి మాట్లాడాలి. ఆత్మతో ఆత్మ మాట్లాడుతుంది. ఆత్మ ఆత్మని చూస్తుంది. ఈ అభ్యాసం చేస్తే వృత్తి సదా శుభంగా ఉంటుంది మరియు వెనువెంట రెండవ లాభం ఏమిటంటే ఎటువంటి వృత్తియో అటువంటి వాయుమండలం ఏర్పడుతుంది. వాయుమండలం శ్రేష్టంగా చేయటం ద్వారా స్వపురుషార్ధంతో పాటు సేవ కూడా జరుగుతుంది. రెండు లాభాలు ఉన్నాయి కదా! మీ వృత్తిని ఎంత శ్రేష్టంగా చేసుకోవాలంటే ఎటువంటి వికారి ఆత్మ అయినా, పతిత ఆత్మ అయినా పరివర్తన అయిపోవాలి. ఇటువంటి వ్రతం సదా స్మృతిలో మరియు స్వరూపంలో ఉండాలి.

వర్తమాన సమయంలో బాప్‌దాదా పిల్లల యొక్క చార్టు చూశారు. వృత్తి ద్వారా వాయుమండలాన్ని తయారుచేయటానికి బదులు అక్కడక్కడ అప్పుడప్పుడు ఇతరుల వాయుమండలం యొక్క ప్రభావంలోకి వెళ్ళిపోతున్నారు. కారణం ఏమిటి? పిల్లలు ఆత్మిక సంభాషణలో చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు. అంటున్నారు – వీరి విశేషత బావుంది, వీరు మంచి సహయోగులు .... ఇలా అంటున్నారు. కానీ ఆ విశేషత ప్రభు యొక్క వరదానం. బ్రాహ్మణ జీవితంలో లభించే ప్రాప్తి లేదా విశేషత అన్నీ ప్రభువు యొక్క ప్రసాదం. ప్రభువు యొక్క వరదానం. కనుక దాతను మర్చిపోయి దాత నుండి తీసుకున్నవారిని జ్ఞాపకం చేస్తే ..... ప్రసాదాన్ని ఎవరి వ్యక్తిగతమైనది కాదు కదా! దేవుని ప్రసాదం అంటారు. ఫలానా వారి ప్రసాదం అనరు కదా! అదేవిధంగా సహయోగం లభిస్తుంది అనేది మంచి విషయమే కానీ సహయోగాన్ని ఇప్పించే దాతను మర్చిపోకూడదు కదా! కనుక జన్మదినోత్సవం యొక్క పక్కా వ్రతం పెట్టుకున్నారు కదా! వృత్తి మారిపోయిందా? సంపన్న పవిత్రత యొక్క పక్కా పక్కా వ్రతం పెట్టుకున్నారు కదా! వృత్తి మారిపోయిందా? సంపన్న పవిత్రత యొక్క సత్య వ్రతాన్ని లేదా ప్రతిజ్ఞను చేయాలి. పరిశీలించుకోండి – పెద్ద పెద్ద వికారాల కొరకు వ్రతం పెట్టుకున్నారు కానీ చిన్న చిన్న వికారాల నుండి అనగా వాటి పిల్లల నుండి ముక్తులయ్యారా? జీవితంలో కూడా కుటుంబంలోని వారికి పిల్లల కంటే మనవలపై ఎక్కువ ప్రేమ ఉంటుంది కదా! మాతలకి ప్రేమ ఉంటుంది కదా! అదేవిధంగా పెద్ద పెద్ద రూపాలను జయించేశారు కానీ చిన్న చిన్న సూక్ష్మ రూపాలతో యుద్ధం చేయటం లేదు కదా! కొందరు అంటారు – ఆసక్తి లేదు కానీ మంచిగా కనిపిస్తుంది అని. ఈ వస్తువు చాలా ఇష్టంగా అనిపిస్తుంది కానీ ఆసక్తి లేదు అని. కానీ విశేషంగా

Created by Universal Document Converter

ఇష్టంగా ఎందుకు అనిపిస్తుంది? అందువలన పరిశీలించుకోండి – చిన్న చిన్న రూపాలలో కూడా అపవిత్రత యొక్క అంశం మిగిలిన ఉండలేదు కదా అని. ఎందుకంటే అంశం నుండి వంశం కాగలదు. 3. ఏ వికారం అయినా చిన్న రూపంలో అయినా పెద్ద రూపంలో అయినా రావటానికి ఒక మాట ఆధారం ఆ మాట ఏమిటంటే నేను. దేహాభిమానంతో కూడిన నేను అనే భావం. నేను అనే మాట వలనే అభిమానం వస్తుంది ఆ అభిమానం పూర్తి కాకపోతే క్రోధం కూడా వస్తుంది. ఎందుకంటే అభిమానం కల వారికి గుర్తు ఏమిటంటే వారు అవమాన కరమాట ఒక్కటి అయినా సహించలేదు. అందువలన క్రోధం వచ్చేస్తుంది. భక్తులు అయితే బలి ఇస్తారు కానీ మీరు మీలో ఉన్న హద్దులోని నేను అనే భావాన్ని బాబాకి సమర్పించండి, బాబాకి ఇచ్చేయండి. చేయాలి, అవ్వాలి కానీ .... ఇలా ఆలోచించకండి. సమర్థులయ్యి సమర్పితం చేయండి. క్రొత్త విషయమేమీ లేదు. ఎన్నో కల్పాలు మరియు ఎన్నో సార్లు విజయీ అయ్యారు కేవలం దానిని రిపీట్ చేయాలి. తయారై ఉన్న దానిని తయారుచేయాలి. అందువలనే తయారైపోయిన డ్రామా అని అంటారు. తయారై ఉంది కేవలం దానిని ఇప్పుడు రిపీట్ చేయాలి అంటే తయారుచేయాలి. కష్టమా లేక సహజమా? బాప్‌దాదా భావిస్తున్నారు సంగమయుగం యొక్క వరదానం – సహజ పురుషార్థం. ఈ జన్మలో సహజ పురుషార్థం యొక్క వరదానం ద్వారా 21 జన్మల సహజ జీవితం స్వతహాగానే ప్రాప్తిస్తుంది. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డని శ్రమ నుండి ముక్తుల్ని చేయడానికి వచ్చారు. 63 జన్మలు శ్రమ చేశారు, కనుక ఈ ఒక్క జన్మ పరమాత్మ ప్రేమ ద్వారా శ్రమ నుండి ముక్తులు అవ్వండి. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ ఉండదు. కనుక బాప్‌దాదా సహజ పురుషార్థి భవ అనే వరదానాన్ని ఇస్తున్నారు. శ్రమ నుండి ముక్తులయ్యేటందుకు సాధనం – ప్రేమ. బాబాతో మనస్పూర్వక ప్రేమ ఉండాలి. ప్రేమలో లవలీనం అయ్యి ఉండాలి మరియు ముఖ్య యంత్రం – మన్మనాభవ యొక్క మంత్రం. ఈ యంత్రాన్ని ఉపయోగించండి. ఉపయోగించటం వస్తుంది కదా! బాప్‌దాదా చూశారు – సంగమయుగంలో పరమాత్మ ప్రేమ ద్వారా బాప్‌దాదా నుండి ఎన్నో శక్తులు లభించాయి, గుణాలు లభించాయి, జ్ఞానం లభించింది, సంతోషం లభించింది. ప్రభువు యొక్క ఈ వరదానాలను, ఖజానాలను సమయానికి ఉపయోగించండి.

కనుక బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో విన్నారా? ప్రతి ఒక్కరు సహజ పురుషార్థిగా మరియు తీవ్ర పురుషార్థిగా అవ్వాలి. ధృడతను ఉపయో గించండి. తయారవ్వవలసిందే, మేము తయారవ్వకపోతే మరెవ్వరు తయార వుతారు, మేమే అయ్యాము, మేమే అవుతాము మరియు ప్రతి కల్పం మేమే తయారవుతాం అనే ధృఢనిశ్చయాన్ని స్వయంలో ధారణ చేయండి. చేస్తాం అని చెప్పకండి, చేయాల్సిందే అనండి. తయారవ్వాల్సిందే. తయారయ్యే ఉంది.

బాప్‌దాదా దేశ విదేశాల యొక్క పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. కేవలం ఎదురుగా ఉన్న మిమ్మల్నే చూడటం లేదు, నలువైపుల ఉన్న దేశ విదేశాలలోని పిల్లలను చూస్తున్నారు. అక్కడక్కడి నుండి ఎక్కువ మంది నుండి జన్మదినోత్సవ శుభాకాంక్షలు వచ్చాయి. కార్డులు వచ్చాయి. ఇ మెయిల్స్ వచ్చాయి. మనస్సు యొక్క సంకల్పాలు కూడా అందాయి. తండ్రి కూడా పిల్లల యొక్క పాట పాడుతున్నారు. మీరు పాట పాడతారు కదా – బాబా నీవు అద్భుతం చేశావు అని. అలాగే బాబా కూడా పాట పాడుతున్నారు – మధురమైన పిల్లలూ అద్భుతం చేశారు అని. బాప్‌దాదా సదా చెప్తారు – మీరు ఎదురుగా కూర్చున్నారు కానీ దూరంలో ఉన్న వారు కూడా

Created by Universal Document Converter

హృదయంలో ఉన్నారు. ఈరోజు నలువైపుల ఉన్న పిల్లల సంకల్పంలో ఇదే ఉంది - శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాప్‌దాదాకి మారుమూల ధ్వని కూడా చేరుకుంటుంది మరియు మనస్సు యొక్క సంకల్పాలు కూడా చేరుకుంటాయి. ఇవి కేవలం గ్రీటింగు కార్డులే కాదు, ఉత్తరాలే కాదు వజ్రాల కంటే ఎక్కువ విలువైన బహుమతులు. అందరూ వింటున్నారు, సంతోషిస్తున్నారు కదా! అందరూమీ జయంతిని జరుపుకున్నారా? రెండు సంవత్సరాల వారైనా, ఒక్క సంవత్సరం వారైనా, వారంరోజుల వారైనా కానీ ఇది యజ్ఞ స్థాపన యొక్క జయంతి. బ్రాహ్మణులందరూ యజ్ఞనివాసీలే కదా! అందువలన పిల్లలందరికీ చాలా చాలా మనస్ఫూర్వక ప్రియస్మృతులు మరియు ఆశీర్వాదాలు కూడా. సదా ఈ ఆశీర్వాదాలతో పాలింపబడుతూ ఉండండి. ఎగురుతూ ఉండండి. ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం సహజం కదా! సహజమేనా? సహజం అని భావించేవారు చేతులెత్తండి. జెండాలు ఊపండి. ఆశీర్వాదాలను వదలటం లేదు కదా! 4.అన్నింటికంటే సహజ పురుషార్థం - ఆశీర్వాదాలను ఇవ్వటం మరియు ఆశీర్వాదాలను తీసుకోవటం. దీనిలో యోగం కూడా వచ్చేస్తుంది, ధారణ మరియు సేవ కూడా వచ్చేస్తాయి. ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటంలో నాలుగు సబ్జక్టులు వచ్చేస్తాయి. డబల్ విదేశీయులకి ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం సహజమే కదా! సహజమేనా? 20 సం॥ల నుండి ఉన్నవారు చేతులెత్తండి. మీకు 20 సం॥లు పూర్తి అయినవి కానీ బాప్‌దాదా మీకు కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎన్ని దేశాల నుండి వచ్చారు? (69 దేశాల నుండి వచ్చారు) 69వ జయంతిని జరుపుకునేటందుకు 69 దేశాల నుండి వచ్చారు. ఎంత బావుంది! రావటంలో కష్టమనిపించలేదు కదా! సహజంగా వచ్చేశారు కదా! ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ కొంచెం కూడా శ్రమ ఉండదు. ఈరోజు యొక్క ఏ విశేష వరదానాన్ని జ్ఞాపకం పెట్టుకుంటారు? సహజ పురుషార్థి అనే వరదానాన్ని జ్ఞాపకం ఉంచుకోండి. సహజ పనిని త్వరత్వరగా చేసేస్తారు. కష్టమైన పని కష్టంగా ఉంటుంది కనుక చేయడానికి సమయం పడుతుంది. అయితే మీరందరు ఎవరు? సహజ పురుషార్థులు. చెప్పండి. జ్ఞాపకం ఉంచుకోండి. మీ దేశానికి వెళ్ళిపోయిన తర్వాత శ్రమలో పడిపోకూడదు. 5. ఒకవేళ ఏదైనా కష్టమైన పని వచ్చినా కానీ మనస్సుతో "బాబా! నా బాబా!" అనండి. అప్పుడు కష్టం సమాప్తి అయిపోతుంది. మంచిది. జరుపుకోవటం అయిపోయింది కదా! తండ్రి కూడా జరుపుకున్నారు మీరు కూడా జరుపుకున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే శ్రేష్ఠ పిల్లలకు, సదా సహజ పురుషార్థులు, సంగమయుగి సర్వ వరదాని పిల్లలకు, సదా బాబా మరియు నేను ఆత్మను ఈ స్మృతిలో నేను అని మాట్లాడేవారికి, సదా సర్వాత్మలకు తమ వృత్తి ద్వారా వాయుమండలం యొక్క సహయోగం ఇచ్చే మాస్టర్ సర్వశక్తివాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

## ప్రశ్నలు

1. బ్రాహ్మణాత్మలు ఏ విషయాల యొక్క వ్రతం పెట్టుకోవాలి?
2. వృత్తి మరియు దృష్టిని ఏవిధంగా పరివర్తన చేసుకోవాలి?
3. వికారాలన్నింటికీ మూలమైనది ఏది?

Created by Universal Document Converter

4. అన్నింటికంటే సహజ పురుషార్థం ఏమిటి?
5. కష్టాన్ని సమాప్తి చేసుకునే యుక్తి ఏమిటి?

## మాస్టర్ సూర్యులై అనుభూతి యొక్క కిరణాలను వెదజల్లండి, విదాత అవ్వండి, తపస్వి అవ్వండి ...... 25-3-2005

ఈ రోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న హోలీహంసలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. పిల్లలు కూడా ప్రేమ యొక్క బంధనలో బంధింపబడి హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. మిలనం జరుపుకునే టందుకు ఎంతో ప్రేమతో చేరుకున్నారు. బాప్‌దాదా పిల్లలందరి భాగ్యాన్ని చూస్తున్నారు. ఎంతో గొప్ప భాగ్యం. ఎంత పవిత్రులో అంత ఉన్నతులు. మొత్తం కల్పంలో చూడండి మీ కంటే ఉన్నత భాగ్యం మరెవ్వరికీ లేదు. మీ భాగ్యం గురించి మీకు తెలుసు కదా! వర్తమాన సమయంలో కూడా పరమాత్మ పాలన, చదువు మరియు వరదానాలతో పాలింపబడుతున్నారు. భవిష్యత్తులో కూడా విశ్వరాజ్యాధికారులుగా అవుతున్నారు. అవ్వాల్సిందే, నిశ్చితం మరియు నిశ్చయం. తర్వాత పూజ్యులుగా అయ్యే సమయంలో కూడా శ్రేష్ఠ ఆత్మలైన మీకు జరిగేటంత విధిపూర్వక పూజ మరెవ్వరికీ జరగదు. అంటే వర్తమానం, భవిష్యత్తు మరియు పూజ్య స్వరూపంలో కూడా ఉన్నతోన్నతులు. మీ జడచిత్రాలకు ప్రతీ కర్మకు పూజ జరుగుతుంది. అనేక ధర్మాత్మలు, మహానాత్మలు ఉన్నా కానీ విధిపూర్వక పూజ ఉన్నతోన్నతమైన పరమాత్మ పిల్లలైన మీకే జరుగుతుంది. ఎందుకంటే ఈ సమయంలో ప్రతీ కర్మలో కర్మయోగులై కర్మ చేసిన విధికి ఫలితంగా పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది. ఈ సంగమయుగి పురుషార్థం యొక్క ప్రాలబ్దం లభిస్తుంది. అనగా ఉన్నతోన్నతమైన పరమాత్మ పిల్లలైన మీకు కూడా ఉన్నతోన్నత ప్రాప్తిని ఇస్తున్నారు.

హోలీ అనగా పవిత్రత. పవిత్రులు మరియు ఉన్నతులు కూడా. ఈ బ్రాహ్మణ జీవితం యొక్క పునాదియే పవిత్రత. సంకల్పమాత్రపు అపవిత్రత కూడా శ్రేష్ఠంగా తయారు కానివ్వదు. పవిత్రతయే సుఖశాంతికి జనని. పవిత్రతయే సర్వ ప్రాప్తులకు తాళంచెవి. అందువలనే మీ అందరి సూక్తి - పవిత్ర భవ! యోగి భవ! స్మృతిచిహ్నా హోలీలో కూడా మొదట కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. కాల్చకుండా జరుపుకోరు. అనగా అపవిత్రతను కాల్చాలి. యోగాగ్ని ద్వారా అపవిత్రతను కాల్చుతున్నారు, పరమాత్మ సాంగత్యం యొక్క రంగు ద్వారా ఎరుపుగా అవుతున్నారు. సర్వ ఆత్మల పట్ల శుభభావన, శుభ కామన అనే కలయిక జరుపుకుంటున్నారు. దీనికి స్మృతి చిహ్నంగా వారు మంగళ కలయిక జరుపుకుంటారు. అందువలన 1. బాప్‌దాదా పిల్లలందరికీ ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు - సదా ప్రతి ఒక్కరి నుండి ఆశీర్వాదాలు తీస్కోండి మరియు ఆశీర్వాదాలు ఇవ్వండి. మీ ఆశీర్వాదాల యొక్క శుభకామన ద్వారా మంగళ కలయిక జరుపుకోండి. ఒకవేళ ఎవరైనా శాపం ఇచ్చినా కానీ వారు అపవిత్రతకి వశం అయి ఉన్నారు అని భావించండి. ఆ శాపాన్ని మీరు మనస్సులో పెట్టుకుంటే సంతోషంగా ఉండగలరా? సుఖంగా ఉండగలరా? లేక వ్యర్థ సంకల్పాల యొక్క ఎందుకు, ఏమిటి, ఎలా ఏవిధంగా..... ఇలా దుఃఖం యొక్క అనుభవం

Created by Universal Document Converter

4. అన్నింటికంటే సహజ పురుషార్థం ఏమిటి?
5. కష్టాన్ని సమాప్తి చేసుకునే యుక్తి ఏమిటి?

## మాస్టర్ సూర్యులై అనుభూతి యొక్క కిరణాలను వెదజల్లండి, విదాత అవ్వండి, తపస్వి అవ్వండి ...... 25-3-2005

ఈ రోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న హోలీహంసలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. పిల్లలు కూడా ప్రేమ యొక్క బంధనలో బంధింపబడి హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. మిలనం జరుపుకునే టందుకు ఎంతో ప్రేమతో చేరుకున్నారు. బాప్‌దాదా పిల్లలందరి భాగ్యాన్ని చూస్తున్నారు. ఎంతో గొప్ప భాగ్యం. ఎంత పవిత్రులో అంత ఉన్నతులు. మొత్తం కల్పంలో చూడండి మీ కంటే ఉన్నత భాగ్యం మరెవ్వరికీ లేదు. మీ భాగ్యం గురించి మీకు తెలుసు కదా! వర్తమాన సమయంలో కూడా పరమాత్మ పాలన, చదువు మరియు వరదానాలతో పాలింపబడుతున్నారు. భవిష్యత్తులో కూడా విశ్వరాజ్యాధికారులుగా అవుతున్నారు. అవ్వాల్సిందే, నిశ్చితం మరియు నిశ్చయం. తర్వాత పూజ్యులుగా అయ్యే సమయంలో కూడా శ్రేష్ఠ ఆత్మలైన మీకు జరిగేటంత విధిపూర్వక పూజ మరెవ్వరికీ జరగదు. అంటే వర్తమానం, భవిష్యత్తు మరియు పూజ్య స్వరూపంలో కూడా ఉన్నతోన్నతులు. మీ జడచిత్రాలకు ప్రతీ కర్మకు పూజ జరుగుతుంది. అనేక ధర్మాత్ములు, మహానాత్ములు ఉన్నా కానీ విధిపూర్వక పూజ ఉన్నతోన్నతమైన పరమాత్మ పిల్లలైన మీకే జరుగుతుంది. ఎందుకంటే ఈ సమయంలో ప్రతీ కర్మలో కర్మయోగులై కర్మ చేసిన విధికి ఫలితంగా పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది. ఈ సంగమయుగి పురుషార్థం యొక్క ప్రాలబ్దం లభిస్తుంది. అనగా ఉన్నతోన్నతమైన పరమాత్మ పిల్లలైన మీకు కూడా ఉన్నతోన్నత ప్రాప్తిని ఇస్తున్నారు.

హోలీ అనగా పవిత్రత. పవిత్రులు మరియు ఉన్నతులు కూడా. ఈ బ్రాహ్మణ జీవితం యొక్క పునాదియే పవిత్రత. సంకల్పమాత్రపు అపవిత్రత కూడా శ్రేష్ఠంగా తయారు కానివ్వదు. పవిత్రతయే సుఖశాంతికి జనని. పవిత్రతయే సర్వ ప్రాప్తులకు తాళంచెవి. అందువలనే మీ అందరి సూక్తి - పవిత్ర భవ! యోగి భవ! స్మృతిచిహ్నా హోలీలో కూడా మొదట కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. కాల్చకుండా జరుపుకోరు. అనగా అపవిత్రతను కాల్చాలి. యోగాగ్ని ద్వారా అపవిత్రతను కాల్చుతున్నారు, పరమాత్మ సాంగత్యం యొక్క రంగు ద్వారా ఎరువుగా అవుతున్నారు. సర్వ ఆత్మల పట్ల శుభభావన, శుభ కామన అనే కలయిక జరుపుకుంటున్నారు. దీనికి స్మృతి చిహ్నంగా వారు మంగళ కలయిక జరుపుకుంటారు. అందువలన 1. బాప్‌దాదా పిల్లలందరికీ ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు - సదా ప్రతి ఒక్కరి నుండి ఆశీర్వాదాలు తీస్కోండి మరియు ఆశీర్వాదాలు ఇవ్వండి. మీ ఆశీర్వాదాల యొక్క శుభకామన ద్వారా మంగళ కలయిక జరుపుకోండి. ఒకవేళ ఎవరైనా శాపం ఇచ్చినా కానీ వారు అపవిత్రతకి వశం అయి ఉన్నారు అని భావించండి. ఆ శాపాన్ని మీరు మనస్సులో పెట్టుకుంటే సంతోషంగా ఉండగలరా? సుఖంగా ఉండగలరా? లేక వ్యర్థ సంకల్పాల యొక్క ఎందుకు, ఏమిటి, ఎలా ఏవిధంగా..... ఇలా దుఃఖం యొక్క అనుభవం

Created by Universal Document Converter

అవుతుందా? శాపాన్ని స్వీకరించటం అంటే స్వయాన్ని దు:ఖీగా, అశాంతిగా అనుభవం చేసుకోవటం. అంటే అప్పుడు సుఖం ఇవ్వండి మరియు సుఖం తీస్కోండి అనే బాప్‌దాదా యొక్క శ్రీమతాన్ని ఉల్లంఘన చేసిన వారు అవుతారు. పిల్లలందరూ ఇప్పుడు సుఖం ఇవ్వటం మరియు తీసుకోవటం నేర్చుకున్నారు కదా! నేర్చుకున్నారా?

ప్రతిజ్ఞ మరియు ధృడత. ధృఢతతో ప్రతిజ్ఞ చేయండి. సుఖం ఇవ్వాలి మరియు సుఖం తీసుకోవాలి. ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు తీసుకోవాలి. ఇది ప్రతిజ్ఞ. ఈ ప్రతిజ్ఞ చేసే ధైర్యం ఉందా? ఎవరిలో ధైర్యం ఉందో, ఈరోజు నుండి ఆశీర్వాదాలు ఇస్తాం మరియు ఆశీర్వాదాలు తీసుకుంటాం అనే వారు చేతులెత్తండి. ఫక్కాయేనా? పక్కాయేనా? పచ్చిగా ఉంటే పచ్చిగా ఉన్న పళ్ళను పక్షులు బాగా తింటాయి. ధృడత సఫలతకు తాళంచెవి. తాళంచెవి ఉందా? జాగ్రత్తగా ఉందా, మాయ దొంగిలించటం లేదు కదా? ఈ తాళంచెవి అంటే మాయకు కూడా ఇష్టం. సదా ప్రతి సంకల్పంలో ఈ సంకల్పాన్ని ఎదురుగా పెట్టుకోండి. గుప్తంగా కాదు, ప్రత్యక్షంగా ఉంచండి. నేను చేయవల్సిందే అని సంకల్పాన్ని ప్రత్యక్షం చేయండి. తయారు కావల్సిందే, జరగవలసిందే, జరిగే ఉంది అని భావించండి. అలాంటి వారినే నిశ్చయబుద్ధి విజయంతి అని అంటారు. డ్రామాలో విజయం నిర్ణయమై ఉంది. కేవలం దానిని పునరావృత్తం చేయాలి. తయారైపోయిన డ్రామా. తయారై ఉంది, పునరావృత్తం చేసి ఇప్పుడు తయారుచేయాలి. కష్టమా? అప్పుడప్పుడు కష్టమనిపిస్తుందా? మీకు మీరే సహజాన్ని కష్టంగా చేసుకుంటున్నారు. చిన్న పొరపాటు చేస్తున్నారు – ఏ పొరపాటు చేస్తున్నారో తెలుసా? ఆ సమయంలో బాప్‌దాదాకి అటువంటి పిల్లలపై దయయే కాదు, ప్రేమ కూడా వస్తుంది. ఏమి ప్రేమ వస్తుంది? ఒకవైపు అంటున్నారు బాబా మాతో కంబైండ్‌గా ఉన్నారు. అని, ఉన్నారా? కంబైండ్‌గా ఉన్నారా? వెంట ఉండటం కాదు, కలిసి (కంబైండ్) ఉన్నారా? డబల్ విదేశీయులు కలిసి ఉన్నారా? వెనుక ఉన్నవారు కలిసి ఉన్నారా? గ్యాలరీలో వారు కలిసి ఉన్నారా?

మంచిది, ఈరోజు బాప్‌దాదాకి సమాచారం లభించింది ఏమిటంటే మధువన నివాసీయులు, పాండవ భవనం, జ్ఞాన సరోవరం మరియు ఇక్కడి వారు కూడా వేరే హాలులో వింటున్నారు. అయితే వారిని కూడా 2. బాప్‌దాదా అడుగుతున్నారు బాప్‌దాదాతో కంబైండ్‌గా ఉన్నారా? అయితే సర్వ శక్తివంతుడైన బాబాతో కలిసి ఉన్నప్పుడు మరలా ఒంటరిగా ఎందుకు అయిపోతున్నారు? ఒకవేళ మీరు బలహీనులు అయినా కానీ బాప్‌దాదా సర్వశక్తివంతులు కదా! ఒంటరిగా అయిపోతున్నారు అప్పుడే బలహీనం అయిపోతున్నారు. కంబైండ్ రూపంలో ఉండండి. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకి ప్రతి సమయం సహయోగిగా ఉంటారు. శివబాబా పరంధామం నుండి వచ్చిందే ఎందుకు? ఎందువలన వచ్చారు? పిల్లలకు సహయోగి అయ్యేటందుకు వచ్చారు. బ్రహ్మాబాబా కూడా వ్యక్తం నుండి అవ్యక్తం ఎందువలన అయ్యారు? సాకార శరీరంతో కంటే చాలా ఎక్కువగా అవ్యక్త రూపం ద్వారా సహయోగం ఇవ్వగలరు. అయితే బాప్‌దాదా ఇరువురు సహయోగం ఇచ్చేటందుకు ఆఫర్ ఇస్తుంటే మరలా ఒంటరిగా ఎందుకు అయిపోతున్నారు? శ్రమలో ఎందుకు ఉంటున్నారు? 63 జన్మల నుండి శ్రమ చేశారు కదా! ఆ శ్రమ యొక్క సంస్కారం ఇప్పటికీ ఆకర్షిస్తుందా? ప్రేమలో ఉండండి, ప్రేమలో లీనమై ఉండండి. ప్రేమయే శ్రమ నుండి విడిపించేది. శ్రమ ఇష్టమనిపిస్తుందా? అలవాటు కారణంగా బలహీనం

Created by Universal Document Converter

అయిపోతున్నారా? సహజ యోగులు మీరు. బాప్‌దాదా విశేషంగా పిల్లల కొరకు పరంధామం నుండి బహుమతి తీసుకువచ్చారు. ఏ బహుమతి తీసుకువచ్చారో తెలుసా? అరచేతిలో స్వర్గాన్ని తీసుకువచ్చారు. మీ చిత్రం కూడా ఉంది కదా! రాజ్య భాగ్యం తీసుకువచ్చింది పిల్లల కొరకు. అందువలన బాప్‌దాదాకి శ్రమ ఇష్టమనిపించటం లేదు.

బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ శ్రమ నుండి ముక్తులుగా ప్రేమలో లీనమైనవారిగా చూడాలనుకుంటున్నారు. శ్రమ నుండి లేదా మాయా యుద్ధం నుండి ముక్తులయ్యే సంకల్పం ఈ హోలీరోజున తీసుకుంటారా? ఈ బలహీనతను కాల్చేస్తారా? కాల్చేయటం అంటే నామరూపాలు లేకుండా అయిపోవటం. ఏ వస్తువుని అయినా కాల్చేస్తే నామరూపాలు లేకుండా పోతుంది కదా! ఇటువంటి హోలీ జరుపుకుంటారా? జరుపుకుంటారా? చేతులు అయితే ఊపుతున్నారు. చేతులూపటం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కానీ.... కానీ ... అనేది ఉందా? కానీ అనమంటారా, వద్దా? మనస్సు యొక్క చేతిని ఊపాలి. ఈ చేతులూపటం సహజం, చేయాల్సిందే అని మనస్సు అంగీకరించినప్పుడు అది జరిగితీరుతుంది. కొత్త - కొత్త వారు చాలామంది వచ్చారు. మొదటి సారిగా మిలనం చేసుకునేటందుకు వచ్చిన వారు చేతులెత్తండి. డబల్ విదేశీయులలో కూడా చాలా మంది ఉన్నారు.

ఇప్పుడు ఎవరైతే మొదటిసారిగా వచ్చారో, బాప్‌దాదా విశేషంగా వారికి తమ భాగ్యాన్ని తయారుచేసుకునే శుభాకాంక్షలను ఇస్తున్నారు. ఈ శుభాకాంక్షలను స్మృతిలో ఉంచుకోండి మరియు సదా ఇదే లక్ష్యం ఉంచు కోండి. ఎందుకంటే ఇప్పుడు ఇంకా అంతిమ ఫలితం ప్రకటించబడలేదు. అందరికీ అవకాశం ఉంది. చివరలో వచ్చినా కానీ లాస్ట్ సో ఫాస్ట్‌గా వెళ్ళి ఫస్ట్‌లోకి రావచ్చు. అవకాశం ఉంది, మరి వెళ్ళగలరా? ఆత్మనైనా నేను ఫాస్ట్‌గా వెళ్ళి ఫస్ట్ క్లాస్‌లోకి రావాలి అని సదా స్మృతిలో ఉంచుకోండి. వి.ఐ.పిలు చాలామంది వచ్చారు కదా! వి.ఐ.పిలు ఎవరైతే ఉన్నారో వారు బాగా చేయి ఎత్తండి. స్వాగతం. మీ ఇంటికి వచ్చేటందుకు స్వాగతం. సుస్వాగతం. ఇప్పుడు కేవలం పరిచయం కొరకు వి.ఐ.పిలు అని అంటున్నారు కానీ ఇప్పుడు వి.ఐ.పి నుండి వి.వి.వి.ఐ.పి.గా కావాలి. దేవతలు వి.వి.వి.ఐ.పిలు కనుక మీరు కూడా ఆవిధంగా తయారుకావాలి. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. సంబంధంలోకి వచ్చారు. వి.ఐ.పి.లు అందరూ నిల్చోండి. కూర్చుని కూర్చుని అలసిపోయి ఉంటారు, కొంచెం లేవండి. మంచిది.

మొదటిసారిగా కలుసుకునేటందుకు వచ్చిన మాతలు నిల్చోండి. వీరందరూ మొదటిసారిగా వచ్చారు. మంచిది, మొదటిసారిగా వచ్చిన పాండవులు నిల్చోండి. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, ఎందువలన? పిల్లలు బాగా సేవ చేశారు. సేవ యొక్క ఋజువు బాబా చూశారు. ఈ సీజన్‌లో ప్రతీ గ్రూపులో మొదటిసారిగా వచ్చానవారు సగం మంది కంటే ఎక్కువగా ఉన్నారు. అందువలన ఏ పిల్లలైతే పెద్ద కార్యక్రమం చేశారో వారికి, తమ తమ స్థానాలలో సేవ చేసిన వారికి, సేవ యొక్క ఋజువు చూపించిన వారందరికీ బాప్‌దాదా సేవ యొక్క శుభాకాంక్షలను మరియు మనస్సు యొక్క ఆశీర్వాదాలను ఇస్తున్నారు. ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి? దాదీ సందేశం పంపించారు, ఇక ముందు ఏమి చేయాలి? అని. 3. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషించారు కానీ ఇక ముందు ఇప్పుడు ఎవరైతే సంబంధ, సంపర్కాల్లోకి వచ్చారో ఆ ఆత్మలను విశేష గ్రూపులుగా ప్రతి సెంటర్ వారు పిలిచి వారి పునాదిని పక్కా చేసి పాలన చేయండి.

Created by Universal Document Converter

సంబంధం అయితే జోడించారు, అప్పుడప్పుడు వచ్చేవారు అయినా, రెగ్యులర్‌గా వచ్చేవారు అయినా, సంబంధంలోకి వచ్చేవారు అయినా, సంపర్కంలోకి వచ్చేవారు అయినా కానీ ఆ సంబంధంతో పాటు వారు పురుషార్థంలో ఎక్కువ శ్రమ చేయవలసిన అవసరం లేకుండా వారి యొక్క సంబంధాన్ని బాబాతో గట్టిగా జోడించండి. వారు మాటిమాటికి మాయతో యుద్ధం చేయకూడదు. విఘ్నం రాలేని విధంగా వారి మనస్సు యొక్క సంలగ్నతను పక్కా చేయండి. ఎక్కడ బాబాతో సంలగ్నత ఉంటుందో అక్కడ మాయ యొక్క విఘ్నం రాలేదు. మాయ రావటం అసంభవం. అందువలన సందేశం ఇచ్చే సేవ చేయండి కానీ ఆ సేవ ద్వారా వచ్చిన ఫలాన్ని పరిపక్వంగా తయారుచేయండి. పచ్చిగా ఉండిపోకూడదు. ఎందుకంటే సమయం వేగంగా వెళ్తూ ఉంది. సమయంపై నమ్మకం లేదు. ఎప్పుడైనా, ఏదైనా జరగవచ్చు మరియు అకస్మాత్తుగా జరుగుతుంది. ఎప్పుడు జరగనున్నదో బాప్‌దాదాకి తెలుసు కానీ చెప్పరు ఎందుకంటే అకస్మాత్తు పరీక్ష జరుగుతుంది. అందువలన జమా ఖాతాను బాగా పెంచుకోండి.

4. వర్తమాన సమయంలో బాప్‌దాదా రెండు విషయాలపై చాలా చాలా ధ్యాసను ఇప్పిస్తున్నారు – 1. స్టాప్ అనగా బిందువు పెట్టండి. 2. స్టాక్ జమ చేస్కోండి. రెండూ అవసరం. మూడు ఖనానాలను విశేషంగా జమ చేస్కోండి 1. మీ పురుషార్థం యొక్క ప్రాలబ్దం అనగా ప్రత్యక్ష ఫలాన్ని జమ చేస్కోండి 2. సదా సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. కేవలం సంతుష్టంగా ఉండటమే కాదు, సంతుష్టం చేయాలి కూడా. దానికి ఫల స్వరూపంగా ఆశీర్వాదాలను జమ చేస్కోండి. ఆశీర్వాదాల యొక్క ఖాతాను అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు జమ చేసుకుంటున్నారు కానీ నడుస్తూ – నడుస్తూ చిన్న చిన్న విషయాలలో అయోమయం అయిపోయి ధైర్యహీనులు అయిపోయి జమ అయిన ఖజానాలో అడ్డగీత పెట్టుకుంటున్నారు. 5. కనుక ఆశీర్వాదాల యొక్క ఖాతా కూడా జమ అవ్వాలి. దానికి విధి ఏమిటంటే సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. 3.సేవ ద్వారా ఫలాన్ని లేదా ఖజానాని జమ చేస్కోవాలి. మరియు సేవలో విశేషంగా నిమిత్తభావం, నిర్మాణభావం, నిర్మల మాట ఉండాలి. బేహద్ సేవ చేయాలి. నాది కాదు, బాబాది అనాలి, చేయించేవారు బాబా నాచే చేయిస్తున్నారు ఇదే బేహద్ సేవ. ఈ మూడు ఖాతాలను పరిశీలించుకోండి. మూడు ఖాతాలు జమ అయినవా? నాది అనే భావం తెలియనివారిగా ఉండాలి. ఇచ్ఛామాత్రం అవిద్యాగా ఉండాలి.

ఈ సంవత్సరంలో ఏమి చేయాలి? అని ఆలోచిస్తున్నారు. 6. సీజన్ పూర్తి కావస్తుంది ఇక 6 నెలలు ఏమి చేయాలి? అనుకుంటున్నారు. ఏమి చేయాలంటే 1. ఖాతాను జమ చేసుకోవాలి, బాగా పరిశీలించుకోవాలి. ఏదో ఒక మూలలో అయినా హద్దులోని కోరిక లేదు కదా? నేను మరియు నాది అనేది లేదు కదా? తీసుకునేవారిగా లేను కదా? అని పరిశీలించుకోవాలి. విధాతగా అవ్వండి, తీసుకునేవారిగా కాదు. గౌరవం, పేరు, ప్రతిష్టదేనినీ తీసుకోవాలనే కోరిక ఉండకూడదు. దాత మరియు విధాతగా అవ్వండి. ఇప్పుడు దు:ఖం చాలా చాలా పెరుగుతుంది మరియు ఇంకా పెరుగుతుంది. అందువలన మాస్టర్ జ్ఞాన సూర్యులై అనుభూతి యొక్క కిరణాలను వెదజల్లండి. సూర్యుడు ఒకే సమయంలో ఎన్ని ప్రాప్తులను అనుభవం చేయిస్తున్నాడు. కేవలం ఒకే ప్రాప్తి కాదు అనగా కేవలం ప్రకాశం ఇవ్వటమే కాదు, శక్తిని కూడా ఇస్తున్నాడు. అనేక ప్రాప్తులను ఇస్తున్నాడు. అదేవిధంగా మీరందరూ కూడా ఈ 6 నెలల్లో జ్ఞాన సూర్యులై సుఖం యొక్క సంతోషం యొక్క Created by Universal Document Converter

శాంతి యొక్క, సహయోగం యొక్క కిరణాలను వెదజల్లండి. అనుభూతి చేయించండి. మీ ముఖం చూడగానే దు:ఖం యొక్క అలలలో ఉన్నవారు చిరునవ్వు చిందించాలి. మీ దృష్టి ద్వారా వారికి ధైర్యం రావాలి. కనుక ఈ ధ్యాస పెట్టుకోవాలి. విధాతగా అవ్వాలి. తపస్వీగా అవ్వాలి. మీరు ఎటువంటి తపస్సు చేయాలంటే ఆ తపస్సు యొక్క జ్వాల ద్వారా ఏదోక అనుభూతిని చేయించాలి. కేవలం వినటం కాదు, అనుభూతి చేయించండి. అనుభూతి అమరంగా ఉంటుంది. కేవలం మాట అయితే అల్పకాలికంగా మంచిగా అనిపిస్తుంది, సదాకాలికంగా గుర్తు ఉండదు. అందువలన అనుభవం యొక్క అథార్టీతో అనుభవం చేయించండి. ఎవరైతే సంబంధ సంపర్కాలలోకి వస్తున్నారో వారికి ధైర్యం, ఉత్సాహ ఉల్లాసాలను మీ సహయోగం ద్వారా, బాబాతో సంబంధం ద్వారా వారికి ఇవ్వండి. వారిని ఎక్కువ శ్రమ చేయనివ్వకండి. స్వయం శ్రమించకండి, ఇతరులను శ్రమించనివ్వకండి. నిమిత్తులు కదా! కనుక ఉత్సాహ ఉలాస్లాల యొక్క తరంగాలను తయారుచేయండి. వాటి ద్వారా గంబీరులు కూడా ఉత్సాహ ఉల్లాసాలలోకి వచ్చేయాలి. సంతోషంలో వారి మనస్సు నాట్యం చేయాలి. ఏమి చేయాలో విన్నారా? ఫలితం చూస్తాను. ఏ స్థానంలోని వారు ఎంతమంది ఆత్మలను ధృడంగా తయారుచేశారు, స్వయం ఎంత ధృడంగా అయ్యారు అనేది చూస్తాను. సాధారణ లెక్కలఖాతా చూడను అనగా ఏ పొరపాటు చేయలేదు కదా, అసత్యం మాట్లాడలేదు కదా, వికర్మ ఏదీ చేయలేదు కదా అని. కానీ ఎంతమంది ఆత్మలను ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకువచ్చారు, అనుభూతి చేయించారు, ధృఢత అనే తాళంచెవిని ఇచ్చారు అది చూస్తాను. సరేనా? చేయాల్సిందే కదా! బాప్‌దాదా కూడా చేస్తారా అని అనటం లేదు, చేయాల్సిందే అని ఎందుకు అంటున్నారు? మీరు చేయకపోతే మరెవరు చేస్తారు? చివరలో వచ్చేవారు చేస్తారా? మీరే కల్పకల్పం బాబా ద్వారా అధికారులు అయి ఉన్నారు, అయ్యారు మరియు ప్రతి కల్పం అవుతారా కూడా. ఇటువంటి ధృఢతతో నిండిన పిల్లల యొక్క సంఘటన బాప్‌దాదా చూడవలసిందే. సరేనా? తయారవ్వవలసిందే అనే వారు చేతులెత్తండి, మనస్సు యొక్క చేయి ఎత్తాలి. ధృడ నిశ్చయం అనే చేయి ఎత్తండి. అందరూ పాస్ అయిపోయారు, అయ్యారు కదా! మంచిది.

అందరూ సంతోషమేనా? వసతి ఏర్పాట్లు చేసిన దాని కంటే ఎక్కువ మంది వచ్చారు (23 వేల మంది పైగా వచ్చారు) ఏమీ పర్వాలేదు. ఎక్కువ మంది వస్తే దాదీకి సంకల్పం వస్తుంది కదా! పెంచాలి అని. మంచిది రండి. హాలు ఎప్పుడోఅప్పుడు చిన్నది అవ్వవలసిందే. అవ్వవలసిందే కదా! మొదటి వరుసలో కూర్చున్నవారు చెప్పండి అవ్వవలసిందే కదా! అప్పుడే తయారు చేస్తారు కదా! డ్రామాలో వృద్ధి జరగవలసే ఉంది. సేవాధారులు అలసిపోవటం లేదు కదా! ఇప్పటి సేవ యొక్క అవకాశం ఎవరిది? గుజరాత్‌వారిది. గుజరాత్ పెద్దది. గుజరాత్ వారు నిల్చోండి. హాలులో సగం మంది గుజరాత్ వారే ఉన్నారు. (7వేల మంది ఉన్నారు) గుజరాత్ సేవాధారులు చాలా మంది వచ్చారు. అలసిపోలేదు కదా! లేదా? మాతలు చెప్పండి, రొట్టెలు చేసి చేసి అలసిపోయారా? అలసిపోకండి. అన్నింటికంటే కష్టమైన పని రొట్టెలు తయారు చేయటం. గుజరాత్ వారి వరదానం ఏమిటంటే దేశం యొక్క లెక్కతో ఎలా అయితే సమీప దేశమో అదేవిధంగా బాప్‌దాదా యొక్క హృదయానికి కూడా సమీపంగా ఉండాలి. ఉంటున్నారు మరియు ఉండాలి కూడా. బాప్‌దాదా చూశారు. ఎప్పుడైనా ఏదైనా అవసరం వస్తే గుజరాత్ వారు హాజరైపోతారు. ఇలా హాజరు అయ్యే ఆత్మల కొరకు బాప్‌దాదా కూడా సదా హాజరవుతారు.

Created by Universal Document Converter

మాతల యొక్క భావన మరియు ప్రేమకి విశేష శుభాకాంక్షలు, పాండవులకి సదా నెంబర్‌వన్ మరియు విజయీ అయ్యేటందుకు శుభాకాంక్షలు, విచ్చేసిన వి.ఐ.పిలు అందరికీ సదా ప్రతి అడుగులో ఉత్సాహ ఉల్లాసాల ద్వారా ముమ్ముందు సంబంధం పెంచుకునేటందుకు, అడగడుగులో కోటానుకోట్ల సంపాదన జమ చేసుకునేటందుకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

మంచిది. నలువైపుల ఉన్న హృదయ సింహాసనాధికారి పిల్లలకు, దూరంగా కూర్చుని కూడా పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకునే పిల్లలకు, సదా హోలీ అనగా పవిత్రత యొక్క పునాదిని దృఢంగా చేసుకునేవారికి, స్వప్నమాత్రపు అపవిత్రత యొక్క అంశానికి కూడా దూరంగా ఉండే మహావీర్, మహావీరిణులు అయిన పిల్లలకు, సదా ప్రతి సమయం సర్వ ఖజానాల ఖాతాను జమ చేసుకునే సంపన్న పిల్లలకు, సదా సంతుష్టమణియై సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టం చేసే బాప్ సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం అంటే ఏమిటి?
2. బలహీనత ఎందువలన వస్తుంది?
3. వర్తమాన సమయానుసారంగా సేవ ఏవిధంగా చేయాలి?
4. వర్తమాన సమయానుసారంగా బాబా ఏ రెండు విషయాలను గూర్చి ధ్యాస ఇప్పిస్తున్నారు?
5. ఆశీర్వాదాల ఖాతాను జమ చేసుకునే విధి ఏమిటి?
6. ఈ సీజన్‌లో బాబా మనకు ఇచ్చిన హోమ్‌వర్క్ ఏమిటి?

## శిక్షణతో పాటు క్షమ మరియు దయను ధారణ చేయండి, ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి అప్పుడు మీ ఇల్లు ఆశ్రమంగా అయిపోతుంది ..... 4-9-2005

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి మస్తకంలో పవిత్రత యొక్క రేఖలను చూస్తున్నారు, ఎందుకంటే బ్రాహ్మణ జీవితం యొక్క పునాదియే పవిత్రత. పవిత్రత యొక్క రేఖలు ఏమిటో తెలుసా? పవిత్రత సర్వులకి ప్రియమని పిస్తుంది. పవిత్రతయే సుఖం, శాంతి, ప్రేమ మరియు ఆనందాలకు జనని. పవిత్రత మానవ జీవితం యొక్క సత్యమైన అలంకరణ. పవిత్రత లేకపోతే మానవ జీవితానికి విలువ ఉండదు. దేవతలు పవిత్రులు కనుకనే గౌరవనీయులుగా, పూజ్యనీయులుగా ఉంటారు. ఈరోజుల్లో పవిత్రత లేకపోతే మానవ జీవితం ఎలా ఉంటుందో చూస్తున్నారు కదా! బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలైన మీ అందరికీ బ్రాహ్మణ జన్మ యొక్క వరదానం ఏమి ఇచ్చారంటే పవిత్ర భవ! యోగి భవ! ఎవరిలో పవిత్రత ఉంటుందో వారి నడక, నడవడిక మరియు ముఖం మెరుస్తూ ఉంటుంది. అందువలన పవిత్రతయే జీవితాన్ని శ్రేష్ఠంగా తయారు చేస్తుంది. వాస్తవానికి పిల్లలైన మీ అందరి ఆది స్వరూపం పవిత్రతయే. అనాది స్వరూపం కూడా

Created by Universal Document Converter

మాతల యొక్క భావన మరియు ప్రేమకి విశేష శుభాకాంక్షలు, పాండవులకి సదా నెంబర్‌వన్ మరియు విజయీ అయ్యేటందుకు శుభాకాంక్షలు, విచ్చేసిన వి.ఐ.పిలు అందరికీ సదా ప్రతి అడుగులో ఉత్సాహ ఉల్లాసాల ద్వారా మున్ముందు సంబంధం పెంచుకునేటందుకు, అడగడుగులో కోటానుకోట్ల సంపాదన జమ చేసుకునేటందుకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

మంచిది. నలువైపుల ఉన్న హృదయ సింహాసనాధికారి పిల్లలకు, దూరంగా కూర్చుని కూడా పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకునే పిల్లలకు, సదా హోలీ అనగా పవిత్రత యొక్క పునాదిని దృఢంగా చేసుకునేవారికి, స్వప్నమాత్రపు అపవిత్రత యొక్క అంశానికి కూడా దూరంగా ఉండే మహావీర్, మహావీరిణులు అయిన పిల్లలకు, సదా ప్రతి సమయం సర్వ ఖజానాల ఖాతాను జమ చేసుకునే సంపన్న పిల్లలకు, సదా సంతుష్టమణియై సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టం చేసే బాప్ సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు నమస్తే.

## ప్రశ్నలు

1. ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం అంటే ఏమిటి?
2. బలహీనత ఎందువలన వస్తుంది?
3. వర్తమాన సమయానుసారంగా సేవ ఏవిధంగా చేయాలి?
4. వర్తమాన సమయానుసారంగా బాబా ఏ రెండు విషయాలను గూర్చి ధ్యాస ఇప్పిస్తున్నారు?
5. ఆశీర్వాదాల ఖాతాను జమ చేసుకునే విధి ఏమిటి?
6. ఈ సీజన్‌లో బాబా మనకు ఇచ్చిన హోమ్‌వర్క్ ఏమిటి?

## శిక్షణతో పాటు క్షమ మరియు దయను ధారణ చేయండి, ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి అప్పుడు మీ ఇల్లు ఆశ్రమంగా అయిపోతుంది ..... 4-9-2005

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి మస్తకంలో పవిత్రత యొక్క రేఖలను చూస్తున్నారు, ఎందుకంటే బ్రాహ్మణ జీవితం యొక్క పునాదియే పవిత్రత. పవిత్రత యొక్క రేఖలు ఏమిటో తెలుసా? పవిత్రత సర్వులకి ప్రియమనిపిస్తుంది. పవిత్రతయే సుఖం, శాంతి, ప్రేమ మరియు ఆనందాలకు జనని. పవిత్రత మానవ జీవితం యొక్క సత్యమైన అలంకరణ. పవిత్రత లేకపోతే మానవ జీవితానికి విలువ ఉండదు. దేవతలు పవిత్రులు కనుకనే గౌరవనీయులుగా, పూజ్యనీయులుగా ఉంటారు. ఈరోజుల్లో పవిత్రత లేకపోతే మానవ జీవితం ఎలా ఉంటుందో చూస్తున్నారు కదా! బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలైన మీ అందరికీ బ్రాహ్మణ జన్మ యొక్క వరదానం ఏమి ఇచ్చారంటే పవిత్ర భవ! యోగి భవ! ఎవరిలో పవిత్రత ఉంటుందో వారి నడక, నడవడిక మరియు ముఖం మెరుస్తూ ఉంటుంది. అందువలన పవిత్రతయే జీవితాన్ని శ్రేష్ఠంగా తయారు చేస్తుంది. వాస్తవానికి పిల్లలైన మీ అందరి ఆది స్వరూపం పవిత్రతయే. అనాది స్వరూపం కూడా

Created by Universal Document Converter

పవిత్రతయే. అటువంటి పవిత్ర ఆత్మల జీవితంలో సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది. పవిత్రత యొక్క సత్యత. పవిత్రత యొక్క ఠీవి ముఖం మరియు నడవడికలో కనిపిస్తుంది. పవిత్రత యొక్క ఈ రేఖలే జీవితానికి అలంకరణ. పవిత్రత యొక్క సత్యత అంటే నేను ఆది, అనాది స్వరూప పవిత్ర ఆత్మను అనే స్మృతి ద్వారా సమర్ధులుగా అవుతారు. పవిత్రత యొక్క ఠీవి అంటే స్వయం స్వమానంలో ఉంటారు మరియు ప్రతి ఒక్కరికీ గౌరవం ఇస్తూ నడుస్తారు. పవిత్రత యొక్క వ్యక్తిత్వం అనగా సదా సంతుష్టత మరియు ప్రసన్నత. స్వయం సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టం చేస్తారు. పవిత్రత వలన లభించు ప్రాప్తులు అనేకం. బాప్‌దాదా పిల్లలైన మీ అందరికీ ఏమేమి ప్రాప్తులను ఇచ్చారో తెలుసు కదా! ఎన్ని ఖజానాలతో నిండుగా చేశారు, ఈ ప్రాప్తులను స్మృతిలో ఉంచుకుంటే నిండుగా అయిపోతారు. 1. బాబా ఇచ్చిన అన్నింటికంటే మొదటి ఖజానా – జ్ఞాన ఖజానా. దీని ద్వారా జీవితంలో ఉంటూ కూడా దు:ఖం అశాంతి నుండి ముక్తులుగా ఉంటున్నారు. వ్యర్థ సంకల్పాలు, వ్యతిరేఖ సంకల్పాలు, వికర్మల నుండి ముక్తులవుతారు. ఒకవేళ ఏ వ్యర్థ సంకల్పం లేదా వికల్పం వచ్చినా కానీ జ్ఞానం యొక్క బలంతో విజయీ అయిపోతారు. రెండవ ఖజానా – స్మృతి లేదా యోగం. యోగం ద్వారా శక్తులు ప్రాప్తిస్తాయి. ఆ శక్తుల ఆధారంగా సర్వ సమస్యలను, సర్వ విఘ్నాలను సహజంగా దాటుతున్నారు. మూడవ ఖజానా – ధారణ యొక్క ఖజానా. దీని ద్వారా సర్వ గుణాలు ప్రాప్తిస్తాయి. నాల్గవ ఖజానా – సేవ యొక్క ఖజానా. దీని ద్వారా ఎవరికి సేవ చేస్తున్నారో వారి ద్వారా ఆశీర్వాదాలు లభిస్తాయి. సంతోషం ప్రాప్తిస్తుంది.

ఇన్ని ఖజానాలు బాబా ద్వారా పిల్లలందరికీ ప్రాప్తిస్తున్నాయి. బాబా పిల్లలందరికీ ఒకేవిధంగా ఖజానాలను ఇస్తున్నారు, కొందరికీ ఎక్కువ, కొందరికి తక్కువ ఇవ్వటం లేదు. కానీ తీసుకునే వారిలో తేడా ఉంది. కొంతమంది పిల్లలు ఖజానాలను పొంది తింటూ, త్రాగుతూ, మజాగా ఉంటూ ఆ మజాలో ఖజానాలను పోగొట్టుకుంటున్నారు. కొంతమంది పిల్లలు తింటూ, త్రాగుతూ, మజాగా ఉంటూ కూడా జమా చేసుకుంటున్నారు. మరి కొంతమంది పిల్లలు వాటిని కార్యంలో ఉపయోగిస్తూ కూడా పెంచుకుంటు న్నారు. కనుక ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి – ఈ విశేష ఖజానాలు జమ అయి ఉన్నాయా? ఉందా జమా? ఏమంటారు? ఉన్నాయా లేక కొంచెం కొంచెం ఉన్నాయా? ఎవరి వద్ద ఈ ఖజానాలు జమ అయి ఉంటాయో వారు నిండుగా ఉంటారు. ఏ వస్తువు అయినా నిండుగా ఉంటే అది తొణకదు కదా, నిండుగా లేనిది కదులుతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా సర్వ ఖజానాలతో నిండుగా లేకపోతే కదులుతారు. బాబా యొక్క ఖజానాలన్నీ నా యొక్క జన్మసిద్ధఅధికారం అనే నషా సదా ఉండాలి. బాబా ఇచ్చారు, మీరు తీసుకున్నారు అంటే ఎవరివి అయినట్లు? మీవే కదా! అయితే ఎవరి వద్ద ఖజానాలు ఉంటాయో వారు ఎంత నషాగా ఉంటారు? చిన్నరాజు యొక్క రాజకుమారునికి కూడా నషా ఉంటుంది, తన తండ్రి దగ్గర ఏమేమి ఉన్నాయో తెలియకపోయినా కానీ తండ్రి ఖజానా అంతా నా ఖజానాయే అనే నషా ఉంటుంది. ఆ సంతోషంలో ఉంటాడు. అదేవిధంగా మీకు కూడా సంతోషం తక్కువగా ఉంటుంది అంటే కారణం ఏమిటి? బాబా అయితే ఖజానాలు ఇచ్చారు, విన్నారా! కానీ ఒకరు – వినేవారు, రెండవ వారు – నింపుకునేవారు. నింపుకునేవారు నషాలో ఉంటారు. ఈరోజు క్రొత్త క్రొత్త పిల్లలు కూడా వచ్చారు. బాప్‌దాదా అదృష్టవంతు లైన మీ అందరికీ మీ భాగ్యానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీ భాగ్యాన్ని

Created by Universal Document Converter

మీరు గుర్తించారా? పరమాత్మ ప్రేమ అవినాశి ప్రేమ, ఇది కేవలం ఒక్క జన్మ కొరకే కాదు అనేక జన్మలు ఈ ప్రేమ స్థిరంగా ఉంటుంది, ఇది సంగమయుగం అనగా భాగ్యవంతమైన యుగం. సత్యయుగాన్ని కూడా భాగ్యవంతయుగం అంటారు. కానీ దానికంటే సంగమయుగం మరింత భాగ్యవంతయుగం. ఎందువలన? ఈ సంగమయుగంలోనే తండ్రి ద్వారా అఖండ భాగ్యం యొక్క వరదానం మరియు వారసత్వం ప్రాప్తిస్తాయి. ఇటువంటి సంగమయుగి భాగ్యవంత సమయంలో మీరందరు మీ భాగ్యాన్ని తీసుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరికీ పురుషార్థం యొక్క చాలా సహజ విధిని చెప్తున్నారు. సహజమైనది కావాలి కదా! కష్టమైనది కావాలనుకోరు కదా! ఈ పిల్లలకు భాగ్యం యొక్క సహజ విధి లభించింది. లభించింది కదా? ఇంకేమీ చేయనవసరం లేదు కేవలం ఒక్క విషయం చేయండి అది కూడా చాలా సహజమైనది. ఒక్క విషయం అయితే చేయగలరు కదా? చేయగలరో లేదో చెప్పండి! చేయగలం అని చెప్పండి. 2. అన్నింటికంటే సహజ వీధి – అమృతవేళ నుండి ఎవరిని ఎవరు కలుసుకున్నా వారి నుండి ఆశీర్వాదాలను తీస్కోండి మరియు ఆశీర్వాదాలను ఇవ్వండి. క్రోధి ఆత్మ వచ్చినా కానీ మీరు ఆ ఆత్మకి కూడా ఆశీర్వాదాలను ఇవ్వండి మరియు తీస్కోండి. ఎందుకంటే ఆశీర్వాదాలు తీవ్ర పురుషార్థానికి చాలా సహజ యంత్రం. విజ్ఞాన సాధనం అయిన రాకెట్ ఎంత వేగవంతంగా పనిచేస్తుందో అదేవిధంగా ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం కూడా ముందుకు వెళ్ళేటందుకు సహజ సాధనం. అమృతవేళ బాబా యొక్క సహజ స్మృతి ద్వారా ఆశీర్వాదాలను తీస్కోండి మరియు రోజంతటిలో ఆ ఆశీర్వాదాలను ఇవ్వండి, ఇది చేయగలరా? చేయగలరా? చేయగలిగితే చేతులెత్తండి. ఎవరైనా శాపం ఇస్తే ఏమి చేస్తారు? మిమ్మల్ని వారు మాటిమాటికి విసిగిస్తుంటే ఏమి చేస్తారు? చూడండి, మీరు పరమాత్మ యొక్క పిల్లలు, దాత యొక్క పిల్లలు, మాస్టర్ దాతలు మరి దాత యొక్క పని ఏమిటి? ఇవ్వటమే దాత యొక్క పని. కనుక అన్నింటికంటే మంచిపని ఆశీర్వాదాలను ఇవ్వటం. ఎటువంటి వ్యక్తి అయినా కానీ మీ సోదరీసోదరులే కదా! పరమాత్మ పిల్లలు పరస్పరం సోదరీసోదరులు కదా! కనుక పరమాత్మ సంతానం, నా యొక్క ఈశ్వరీయ సోదరుడు లేదా సోదరి అని భావించి ఏమి ఇవ్వాలి? వారికి శాపం ఇస్తారా? బాబా ఎప్పుడైనా శాపం ఇస్తారా? ఇస్తారా? ఇస్తారా? ఇస్తారా, ఇవ్వరా? ఇస్తారో ఇవ్వరో చెప్పండి. అందరికీ ఆశీర్వాదాలు ఇవ్వటం ద్వారా చాలా సంతోషంగా ఉంటారు. ఎందువలన? ఎందుకంటే శాపం ఇచ్చిన వారికి కూడా మీరు ఆశీర్వాదం ఇస్తే అనగా వారు ఆశీర్వాదం ఇచ్చినా ఇవ్వకపోయినా మీరు ఇస్తూ ఉంటే దు:ఖం ఎలా వస్తుంది? బాప్‌దాదా ఇప్పుడు ఇక్కడికి వచ్చినటువంటి పిల్లలకి ఒక వరదానం ఇస్తున్నారు, ఆ వరదానాన్ని స్మృతిలో ఉంచుకుంటే చాలా సంతోషంగా ఉంటారు. వరదానం చెప్పనా? వింటారా? 3. వరదానం – ఒకవేళ ఎవరైనా మీకు దు:ఖం ఇచ్చినా కానీ మీరు దు:ఖం తీసుకోకండి. వారు ఇస్తారు కానీ మీరు తీసుకోకూడదు. ఎందుకంటే ఇచ్చేవారు ఇచ్చేశారు, కానీ తీసుకునేవారు మీరే కదా! వారు దు:ఖం అంటే చెడు వస్తువుని మీకు ఇస్తుంటే మీరు తీసుకుంటారా? తీసుకుంటారా? తీసుకోరా? ఎందుకు తీసుకుంటున్నారు? దు:ఖం తీసుకుంటే ఎవరు దు:ఖి అవుతారు? మీరు అవుతారా లేక వారు అవుతారా? తీసుకువారే ఎక్కువ దు:ఖి అవుతారు. కనుక ఇప్పటి నుండే మీరు దు:ఖం తీసుకోకపోతే సగం దు:ఖం దూరం అయిపోతుంది. ఎందుకంటే మీరు తీసుకోలేదు కదా! మరియు మీరు దు:ఖం తీసుకోకుండా వారికి సుఖం ఇస్తే

Created by Universal Document Converter

ఆశీర్వాదాలు లభిస్తాయి కదా! అప్పుడు సుఖిగా ఉండగలరు మరియు ఆశీర్వాదాల ఖజానా కూడా నిండుతూ ఉంటుంది.

ఏ ఆత్మ ఎలా ఉన్నా కానీ మీరు ప్రతి ఆత్మ నుండి ఆశీర్వాదాలను తీస్కోండి. శుభభావన, శుభకామన ఉంచుకోండి. అప్పుడప్పుడు ఏమి జరుగుతుంది? ఎవరైనా పొరపాటు పని చేస్తే, వారికి శిక్షణ ఇచ్చేటందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని మంచిగా చేస్తాను అని శిక్షణ ఇస్తున్నారు.

4. శిక్షణ ఇవ్వండి కానీ శిక్షణ ఇచ్చే సర్వోత్తమ విధి ఏమిటంటే క్షమారూపమై శిక్షణనివ్వండి. కేవలం శిక్షణ ఇవ్వకండి, దయ మరియు క్షమ చూపించండి మరియు శిక్షణ కూడా ఇవ్వండి. రెండు మాటలను గుర్తు పెట్టుకోండి – శిక్షణ మరియు క్షమ లేదా దయ. దయాహృదయులై శిక్షణ ఇవ్వటం ద్వారా మీ శిక్షణ పనిచేస్తుంది. దయాహృదయులై ఇవ్వకపోతే మీ శిక్షణను ఒక చెవితో వింటారు, మరో చెవితో వదిలేస్తారు. శిక్షణను ధారణ చేయరు. అలా జరుగుతుంది కదా! అనుభవం ఉందా? శిక్షకులుగా అవ్వటం త్వరగా వస్తుంది కానీ క్షమించటం కూడా వెనువెంట ఉండాలి. దయకు విధి శుభ భావన మరియు శుభ కామన. సత్యమైన ప్రేమ రాతిని కూడా నీరుగా చేస్తుంది అని అంటారు కదా! అదేవిధంగా క్షమా స్వరూపంతో శిక్షణ ఇవ్వటం ద్వారా మీరు దేని గురించి అయితే ఇలా చేయకూడదు, ఇలా కాదు అని అనుకుంటున్నారో అది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. మీరు దయాహృదయులై శిక్షణ ఇచ్చిన ప్రభావంతో వారి కఠినహృదయం కూడా పరివర్తన అయిపోతుంది.

కనుక ఏమి వరదానం లభించింది? దు:ఖం ఇవ్వకూడదు, దు:ఖం తీసుకోకూడదు. ఇష్టమేనా? ఇష్టమేనా? ఇప్పుడిక తీసుకోకూడదు. పొరపాటు చేయకూడదు. బాబా దు:ఖం ఇవ్వరు కదా మరి తండ్రిని అనుసరించాలి కదా! అనుసరిస్తున్నారు. అప్పుడప్పుడు కొంచెం కొంచెం మందలిస్తున్నారు, కానీ అలా చేయకూడదు. దయచూపించండి. దయతో పాటు శిక్షణనివ్వండి. మాటిమాటికి ఎవరినైనా మందలిస్తూ ఉంటే ఆ ఆత్మ మరింత శత్రువు అయిపోతుంది. ఏవగింపు వస్తుంది. పరమాత్మ యొక్క పిల్లలు కదా! మరి ఎలా అయితే బాబా పతితులను కూడా పావనంగా చేస్తారో అదేవిధంగా మీరు దు:ఖీ ఆత్మలకు సుఖం ఇవ్వలేరా? ఇక్కడి నుండి వెళ్ళిన తర్వాత నుండి ప్రయత్నించండి. ప్రయతిస్తారా? చేస్తారు కదా? అయితే మొదట ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించండి. పరివారంలో ఎవరైనా దు:ఖం ఇచ్చిన కానీ తీసుకోకూడదు. ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు దయాహృదయులు అవ్వాలి, ముందుగా మీ ఇంట్లో వారిపై ప్రయోగం చేయండి. అప్పుడు మీ ఇంటి యొక్క ప్రభావం మీ వీధిపై (పట్టణపు పేట) పడుతుంది, వీధి యొక్క ప్రభావం దేశంపై పడుతుంది. దేశం యొక్క ప్రభావం ప్రపంచంపై పడుతుంది. సహజం కదా! కనుక మీ కుటుంబం నుండి ప్రారంభించండి. ఎందుకంటే చూడండి ఇంట్లో ఒక్కరు అయినా క్రోధంగా మాట్లాడితే ఆ ఇంటి యొక్క వాతావరణం ఎలా ఉంటుంది? ఇల్లు అనిపిస్తుందా లేక యుద్ధమైదానం అనిపిస్తుందా? ఆ సమయంలో ఇల్లు మంచిగా అనిపిస్తుందా? 5. మీ కోసం కూడా (మధువన నివాసీయులతో) మీ మీ సహయోగులతో, మీ మీ కార్యకర్తలతో దు:ఖం ఇవ్వకూడదు, దు:ఖం తీసుకోకూడదు. ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు తీసుకోవాలి. ఒకవేళ అటువంటి సమయంలో కూడా మీరు అధికారంతో మనస్సుతో నా బాబా, పరమాత్మ బాబా, నా బాబా ఎలా అన్నా బాబా హాజరైపోతారు. భగవంతుడు సదా హాజరై ఉంటాడు అనే మహిమ ఉంది కదా! కనుక మీరు

Created by Universal Document Converter

మనస్సుతో అటువంటి సమయంలో కూడా అధికార రూపంలో నా బాబా అనగానే బాబా హాజరు అయిపోతారు. ఎందుకంటే తండ్రి ఉన్నదే ఎవరి కొరకు? పిల్లలకొరకే కదా! అధికారి పిల్లలకు బాబా సహయోగం లభించకపోవటం అనేది జరగనే జరగదు. అసంభవం. కనుక పరివర్తన చేసుకుని వెళ్ళాలి. ఎలా వచ్చారో అలా వెళ్ళిపోకూడదు. పరివర్తన చేసుకునే వెళ్ళాలి. ఇంత ఖర్చుపెట్టుకుని వచ్చారు కదా. టికెట్ కోసం ఖర్చు పెట్టారు కదా, అంటే ధనం ఖర్చు చేశారు, సమయం ఉపయోగించారు దాని యొక్క విలువ పొందాలి కదా! కనుక స్వ పరివర్తన ద్వారా ఇంటి పరివర్తన, తర్వాత దేశం మరియు ప్రపంచం. అప్పుడు మీ ఇల్లు ఆశ్రమం అయిపోతుంది. ఇల్లు కాదు, ఆశ్రమం. ఇంటిని ఆశ్రమంగా చేసుకోవాలి. ఆశ్రమం యొక్క కార్యం - ఆశీర్వాదాలను ఇవ్వటం మరియు తీసుకోవటం. మీ ఇల్లు మందిరంగా అయిపోతుంది. మందిరంలో విగ్రహం యొక్క కర్తవ్యం ఏమిటి? ఆశీర్వాదాలను ఇస్తుంది కదా! విగ్రహం ఎదురుగా వెళ్ళి ఏమంటారు? ఆశీర్వాదం అడుగుతారు కదా! దయ అడుగుతారు కదా! అదేవిధంగా మీరు కూడా ఏమి ఇవ్వాలి? ఆశీర్వాదాలు ఇవ్వాలి. ఈశ్వరీయ ప్రేమను ఇవ్వండి. ఆత్మిక ప్రేమను ఇవ్వండి. శారీరక ప్రేమ కాదు. ఆత్మిక ప్రేమను ఇవ్వండి. ఈరోజుల్లో ప్రేమ స్వార్థపూరిత ప్రేమ. సత్యమైన మనస్సు యొక్క ప్రేమ లేదు. స్వార్థంతో ప్రేమనిస్తారు. స్వార్థం లేకపోతే పట్టించుకోరు. కనుక మీరు ఏమి చేస్తారు? ఆత్మిక ప్రేమను ఇవ్వండి, ఆశీర్వాదాలు ఇవ్వండి, దు:ఖం ఇవ్వకూడదు, తీసుకోకూడదు. మీకు అవకాశం లభించింది కదా! బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది. 6. ఇక్కడికి ఎవరైతే వచ్చారో వారందరి ఇళ్ళు ఆశ్రమాలు అవుతాయి కదా! అలా తయారుచేస్తారు కదా? తయారుచేస్తారా? లేక కొంచెం అపరిపక్వంగా ఉన్నారా? ఏమైనా కానీ, కొంచెం సహించవలసి వచ్చినా, ఇముడ్చుకునే శక్తి కార్యంలో ఉపయోగించవలసి వచ్చినా కానీ ఆశ్రమంగా తయారుచేసి తీరుతాం అనే వారు చేతులెత్తండి. సహనశక్తి యొక్క ఫలం చాలా మధురంగా ఉంటుంది. సహించవలసి ఉంటుంది కానీ ఫలం చాలా మధురంగా ఉంటుంది. ఇంటింటిని స్వర్గంగా తయారు చేసుకుంటాం, మందిరంగా తయారు చేసుకుంటాం, ఆశ్రమంగా తయారు చేసుకుంటాం అనేవారు చేతులెత్తండి. ఒకరిని చూసి ఒకరు చేతులెత్తకండి. ఎందుకంటే బాబా తర్వాత మరలా లెక్కిస్తారు. సత్యమైన మనస్సుతో చేయి ఎత్తండి. మంచిది. దాదీలు, వీరికి ఏమి బహుమతి ఇస్తారు? (దాదీతో) చెప్పండి ఇంతమంది ఆశ్రమాలను తయారు చేస్తే మీరు ఏమి బహుమతి ఇస్తారు? బాబా ఏ ఆజ్ఞ ఇస్తే అదే) మీకు బహుమతి అయితే లభిస్తుంది అదేమి గొప్ప విషయం కాదు కానీ ..... కానీ అనేది ఉందా? కానీ చెప్పనా? మీరు ఇక్కడి నుండి వెళ్ళిన తర్వాత నుండి మీ ధారణ ద్వారా పరివర్తన చేయాలి మరియు 15 రోజులు లేదా నెల రోజుల తర్వాత ఫలితాన్ని వ్రాసి పంపాలి. ఒక్క నెల అయినా కానీ దు:ఖం తీసుకోము మరియు ఇవ్వము అని అటువంటి వారికి చాలా మంచి బహుమతి ఉంటుంది. ఒకవేళ మీరు వస్తే మంచిదే శుభాకాంక్షలు ఒకవేళ మీరు రాలేకపోతే సెంటర్‌కి పంపుతారు. ఈ రోజు వీరి కొరకే రావలసి వచ్చింది కదా! కనుక అద్భుతం చేసి చూపించాలి. 7. పరమాత్మ యొక్క పిల్లలు అద్భుతం చేయకపోతే ఏమి చేస్తారు? అలజడి కాదు, అద్భుతం చేయాలి. ఒకవేళ పొరపాటుగా చెడు సంకల్పం ఏదైనా వచ్చినా వస్తే ఏమి చేస్తారు? ఏమి చేస్తారు? అవి వస్తాయి ఎందువలనంటే మీరు చాలా సమయం ఆ చెడుని పాలన చేసారు, ఉదా హరణకి ఏదైనా పశవుని మీరు పాలన చేస్తే దానిని దూరంగా వదిలేసి వచ్చినా కానీ తిరిగి

Created by Universal Document Converter

మీ దగ్గరికే వచ్చేస్తుంది కదా! మీరు చేతులెత్తారు, మంచిదే కానీ పొరపాటున ఏదైనా బలహీనత వచ్చేస్తే ఏమి చేస్తారు? బలహీనతను రానిస్తారా? దీనికి కూడా విధి చెప్తున్నాను. మీరు ప్రతిజ్ఞ చేసి చెడుని బాబాకి వచ్చేశారు. ఎవరికైనా ఏదైనా వస్తువు ఇచ్చేశారు తిరిగి మీ దగ్గరకి వస్తే ఏమి చేస్తారు? మీ దగ్గర ఉంచుకుంటారా? తిరిగి ఇచ్చేస్తారా? తిరిగి ఇచ్చేస్తారు కదా! అదేవిధంగా మీ వద్దకు కొంచెం క్రోధం, లోభం, మోహం, అభిమానం పొరపాటున వచ్చేసినా కానీ తిరిగి బాబాకి ఇచ్చేయాలి. బాబా ఇది మీకు ఇచ్చేసిన వస్తువు మీదే భారం నాది కాదు అని బాబా సాగరం కదా ఆ సాగరంలో కలిపేయాలి. మీరు ఉపయోగించకూడదు. ఎందుకంటే బాబాకి ఇచ్చేశారు కదా మరలా దానిని స్వంతం చేసుకోకూడదు. బాబాకి ఇచ్చేయండి, బాబా నీ వస్తువు నీకే తెలుసు, నేను ఉపయోగించను అని చెప్పాలి. చిన్న పిల్లలకు మీరు నేర్పిస్తారు కదా మట్టి తినకూడదు అని. కానీ పిల్లలు మరలా మట్టి తింటారు వారికి మట్టి ఇష్టమనిపిస్తుంది అప్పుడు మీరు ఏమి చేస్తారు? మాటిమాటికి వారిని తొలగించి తీసుకువస్తారా లేక తిననిస్తారా? తొలగిస్తారు కదా! ఒక్క అడుగు మీ ధైర్యానిది, వేల అడుగులు బాబా యొక్క సహాయం తప్పక ఉంటుంది. అనుభవం చేసి చూడండి. ధైర్యాన్ని వదలకూడదు, మనస్సుని బలహీనం చేసుకోకూడదు. సర్వశక్తివంతుని పిల్లలు బలహీనం కాకూడదు. ధైర్యాన్ని కోల్పోకూడదు, ధృడ సంకల్పం చేయాలి, సఫలత మీ జన్మసిద్ధ అధికారం.

నలువైపుల ఉన్న దేశ విదేశాలలోని పిల్లల యొక్క స్మృతి బాబా దగ్గరకి చేరుకుంది. ఫోన్‌ల ద్వారా, ఉత్తరాల ద్వారా, మనస్సు ద్వారా అందరిదీ చేరుకుంది. బాప్‌దాదా దేశ విదేశాలలోని పిల్లలందరికీ జవాబుగా ఆశీర్వాదాలు మరియు కోటానుకోట్ల ప్రియస్మృతులు ఇస్తున్నారు.

**నలువైపుల** ఉన్న పరమాత్మ ప్రేమ యొక్క అధికారి పిల్లలకు, సర్వ ఖజానాలతో నిండుగా ఉండే పిల్లలకు, నిర్వికల్ప, నిర్వ్యర్థ సంకల్పాలు గల శ్రేష్ఠ ఆత్మలకు, స్వ పరివర్తన చేసుకునే మరియు చేయించే ఉత్సాహ ఉల్లాసాలతో ఎగురుతూ ఉండే పిల్లలకు, వెనువెంట బాప్‌దాదాకి సత్యమైన మనస్సుతో తమ మనస్సు యొక్క సమాచారం వినిపించే సత్యమైన మనస్సు గల పిల్లలకు విశేషంగా మనోభిరాముని రూపంలో, తండ్రి రూపంలో, శిక్షకుని రూపంలో, సద్గురువు రూపంలో కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రశ్నలు

**1.** బాబా ద్వారా లభించిన ఖజానాలు ఏవి మరియు ప్రాప్తులు ఏవి?
**2.** తీవ్ర పురుషార్థానికి అన్నింటికంటే సహజ విధి ఏమిటి?
**3.** సదా సంతోషంగా ఉండటానికి ఏ వరదానాన్ని స్మృతిలో ఉంచుకోవాలి?
**4.** ఇతరులకు శిక్షణ ఇచ్చే సర్వోత్తమ విధి ఏమిటి?
**5.** ఇతరులు దు:ఖం ఇచ్చిన సమయంలో ఏ స్మృతిలో ఉండాలి?
**6.** ఇంటిని ఏవిధంగా తయారుచేసుకోమని బాబా చెప్పారు?
**7.** పొరపాటున చెడు సంకల్పం ఏదైనా వస్తే ఏమి చేయాలి?

Created by Universal Document Converter

# సంపూర్ణంగా మరియు సంపన్నంగా అయ్యే తేదీ నిర్ణయం చేసుకుని ఇప్పుడు ఎవరెడీగా అవ్వండి ...... 21-10-2005

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క మూడు రూపాలను చూస్తున్నారు. ఎలా అయితే బాబా యొక్క విశేష మూడు సంబంధాలు స్మృతి ఉంటున్నాయో అదేవిధంగా పిల్లల యొక్క మూడు రూపాలను చూసి బాబా సంతోషిస్తున్నారు. మీ యొక్క మూడు రూపాలు గురించి తెలుసు కదా! ఈ సమయంలో పిల్లలందరు బ్రాహ్మణరూపంలో ఉన్నారు మరియు బ్రాహ్మణ జీవితం యొక్క చివరి స్థితి - ఫరిస్తా, తిరిగి ఫరిస్తా నుండి దేవత. అన్నింటికంటే విశేషమైనది వర్తమాన బ్రాహ్మణ జీవితం. బ్రాహ్మణ జీవితం విలువైనది. బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత - పవిత్రత. పవిత్రతయే బ్రాహ్మణ జీవితం యొక్క సత్యత. పవిత్రతయే బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వం. పవిత్రతయే సుఖశాంతికి జనని. ఎంత పవిత్రత ఉంటుందో అంత స్వతహాగా జీవితంలో సుఖశాంతి సహజ సంస్కారంగా ఉంటుంది మరియు పవిత్ర ఆత్మల యొక్క లక్ష్యం బ్రాహ్మణుల నుండి దేవత కాదు, మొదట ఫరిస్తా కావాలి, ఫరిస్తా నుండి దేవతగా కావాలి. బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవత ఈ మూడు రూపాలు బాపదాదా చూస్తున్నారు. మీ అందరికీ మీ మూడు రూపాలు ఎదురుగా వచ్చాయా? వచ్చాయా? బ్రాహ్మణులుగా అయితే అయ్యారు ఇప్పుడు లక్ష్యం- ఫరిస్తా కావాలి. ఇదే లక్ష్యం కదా! ఫరిస్తాగా అవ్వాలి. ఫరిస్తాస్థితి యొక్క విశేషతలు జీవితంలో ఎన్ని కనిపిస్తున్నాయి? ఫరిస్తా అంటే పాత ప్రపంచంతో మరియు పాత సంస్కారాలతో ఏ సంబంధం ఉండదు. ఫరిస్తా అంటే కేవలం సమస్యల సమయంలోనే డబల్‌లైట్‌గా అవ్వటం కాదు కానీ సదా మనసా, వాచా, సంబంధ, సంపర్కాలలో డబల్‌లైట్‌గా తేలికగా ఉండాలి. తేలికైన వస్తువు ఇష్టమనిపిస్తుందా, బరువైన వస్తువు ఇష్టమనిపిస్తుందా, ఏది ఇష్టమనిపిస్తుంది? తేలికగా ఉండేది ఇష్టం కదా? 1. ఫరిస్తా అంటే అతీతమైనవారు మరియు సర్వులకు ప్రియమైనవారు, కొద్దిమందికి కాదు. కేవలం ప్రియంగా అవ్వటమే కాదు, ఎంత ప్రియమో అంత అతతీమైనవారు. ఫరిస్తా అంటే సర్వులకీ ప్రియమైనవారు, ఎవరు వారిని కలుసుకున్నా, ఎవరు వారి సంబంధంలోకి వచ్చినా, సంపర్కంలోకి వచ్చినా వీరు నావారు అని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే బాబాని అందరూ నా బాబా అని అనుభవం చేసుకుంటారు కదా? అలాగే ఫరిస్తా అంటే అందరు నావారు అని అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే తేలికగా ఉంటారు కదా ఆ తేలికతనమే అందరికీ ప్రియంగా చేస్తుంది. మొత్తం బ్రాహ్మణపరివారం నావారు అనే అనుభవం చేసుకుంటారు. బరువు ఉండదు ఎందుకంటే ఫరిస్తా యొక్క అర్థమే డబల్‌లైట్. ఫరిస్తా అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధంలో బేహద్‌గా ఉంటారు, హద్దు ఉండదు. అందరు నావారు మరియు నేను అందరివాడిని అనే భావన ఉంటుంది. ఎక్కడ ఎక్కువగా నావారు అనే భావన ఉంటుందో అక్కడ ఎక్కువగా తేలికతనం ఉంటుంది. సంస్కారాలలో కూడా తేలికతనం ఉండాలి కనుక ఎంత శాతం ఫరిస్తాస్థితి వరకు చేరుకున్నాను? అనేది పరిశీలన చేసుకోండి. పరిశీలించు కోవటం వస్తుందా? పరిశీలకులుగా కూడా అయ్యారు, తయారయ్యేవారిగా కూడా అయ్యారు. శుభాకాంక్షలు.

బాప్‌దాదా మీ అందరి హోమ్‌వర్క్ యొక్క ఫలితం చూసారు. అందరూ హోమ్‌వర్క్ యొక్క ఫలితం వ్రాసారు కదా! ఫలితంలో ఏమి కనిపించింది? బాప్‌దాదా యొక్క శుభ ఆశ

Created by Universal Document Converter

ఏమిటంటే - తక్కువలో తక్కువ వర్తమాన సమయంలో అన్ని విషయాలలో, ముఖ్యంగా 7 విషయాలు వ్రాసారు కదా ఈ 7 విషయాలలో వర్తమాన సమయం అనుసరించి 75 శాతం తప్పకుండా ఉండాలి. కొంతమంది కొన్నింటిలో తక్కువగా, కొద్దిమంది కొన్నింటిలో తక్కువ ఉన్నారు కానీ బాప్‌దాదా యొక్క శుభ ఆశ ఏమిటంటే ఇప్పుడు సమయం ప్రకారం ఎవరైతే మహారథులు ఉన్నారో వారి స్థితి 95 శాతం ఉండాలి.

ఉండాలి కదా! పాండవులకు ఉంటుందా? రెండవ నెంబర్ అయినా కానీ 75 శాతం ఉండాలి. దాదీలు ఏమని భావిస్తున్నారు? 95 శాతం ఉందా? ముందు లైన్‌లో కూర్చున్నవారు ఏమని భావిస్తున్నారు? 95 శాంత ఉందా? మరియు మీకు ఎంత శాతం ఉండాలి? 75 శాతం ఉందా? మీరు కూడా 75 శాతం ఉందని భావిస్తున్నారా? మంచిది, రేపే వినాశనం అయిపోతే? 75 శాతంతో వెళ్ళిపోతారా? 75 శాతం ఉంటే వన్, వన్, వన్‌లోకి రారు. అప్పుడేమి చేస్తారు? ఈరోజు విశేషమైనరోజు కదా కనుక ఈరోజు జరిగిపోయిందేదో జరిగిపోయింది అంటున్నారు మంచిదేనా? మంచిది, రేపటి నుండి 75 శాతం అంటున్నారు కదా, 95 శాతం కాదు కానీ 85 వరకు వస్తారా? వస్తారా? ఎల్లుండి వినాశనం చేసేస్తే 85 శాతం వరకు వస్తారా? వెనుక ఉన్నవారు అవుతారా? చేతులు ఎత్తండి! మంచిది, 85 శాతం వరకు వస్తారా? (ఎవరో 98 శాతం వరకు వస్తాము అని చెప్పారు) శుభాకాంక్షలు, గులాబ్‌జామ్ తినండి ఎందుకంటే అవ్వవలసిందే అని తెలుసుకుంటున్నారు. అవుతాము అని కాదు, అవ్వవలసిందే. అవుతాము, అవుతాము అనకండి. అయిపోతాము, చూస్తాము, ప్రయత్నిస్తాము.... అనే భాష ఇప్పుడు పరివర్తన చేయండి. ఏ సంకల్పం చేసినా ఎంత శాతం నిశ్చయంతో మరియు సఫలతాపూర్వకంగా ఉంది? అనేది పరిశీలన చేసుకోండి. ఇప్పుడు పరిశీలన చేసుకునే వేగం తీవ్రం చేసుకోండి. మొదట పరిశీలన చేసుకోండి, తర్వాత కర్మలోకి తీసుకురండి. ఏ సంకల్పం వస్తే అది, ఏ మాట వస్తే ఆ మాట, ఎలా కావాలంటే అలా సంబంధ సంపర్కాలు ఉండకూడదు. ఎవరైతే వి.వి.ఐ.పిలు ఉంటారో వారు ఎలా పరిశీలన చేసుకుంటారో తెలుసు కదా! ప్రతి విషయం మొదట పరిశీలన చేసుకుని తర్వాత అడుగు వేస్తారు. రెండు, నాలుగు గంటల తర్వాత పరిశీలన జరగదు. ఈరోజుల్లో వి.ఐ.పి (విశేష వ్యక్తులు)లు, ఈ ఒక జన్మలోనే అది కూడా కొద్ది సమయానికే. కానీ మీరు మొదట పరిశీలన చేసుకుని తర్వాత అడుగు వేయాలి ఎందుకంటే బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అయ్యే మీ ముందు ఎన్ని విలు పెట్టినా తక్కువే. మీరు మీ యొక్క చిత్రం చూసుకుంటున్నారు కదా మీ చిత్రం పూజింపబడుతుంది మందిరం చూడకపోవచ్చు కానీ మీ చిత్రం అయితే చూసుకున్నారు కదా! ఇప్పుడు కూడా వాటికి ఎంత విలువ ఉంది! ఎంత పెద్ద, పెద్ద మందిరాలను తయారు చేస్తున్నారు! మీ యొక్క చిత్రం అయితే మూడు అడుగులే ఉంటుంది కానీ దానికి ఎంత విలువ ఉంటుంది! జడచిత్రాలకు కూడా విలువ ఉంటుంది. ఉంది కదా! మీ చిత్రాన్ని చూడడానికి క్యూలో ఉంటారు! మరియు చైతన్యంలో మీరు వి.వి.ఐ.పిలు (చాలా విశేష వ్యక్తులు). అడుగు వేసే ముందే పరిశీలన చేసుకోండి చేసిన తర్వాత పరిశీలన చేసుకుంటే ఆ అడుగు వేసేశారు, అది మరలా మీ చేతులలోకి రాదు. అజ్ఞానంలో కూడా ఆలోచించుకుని అర్థం చేసుకుని కర్మ చేయండి అంటారు కదా! పని చేసేసిన తర్వాత ఆలోచించడం కాదు, మొదట ఆలోచించండి. తర్వాత చేయండి. స్వమానం యొక్క స్థితిలో స్థితులై ఉండండి. ఎంత మీ స్థితిలో ఉంటారో అంత

Created by Universal Document Converter

వ్యతిరేకత ఉండదు. స్థితిలో లేనప్పుడే వ్యతిరేకత కూడా వస్తుంది. ఇప్పుడు బాప్‌దాదా ఒక ప్రశ్న అడుగుతున్నారు – మీ అందరి లక్ష్యం సంపూర్ణంగా, సంపన్నంగా అవ్వాలి అనా లేక కొద్దికొద్దిగా అవ్వాలనా? మీ అందరి లక్ష్యం సంపూర్ణంగా అవ్వాలి అని కదా? అందరు చేతులు ఎత్తండి! మంచిది, ఎప్పటి వరకు? మీరు అందరినీ అడుగుతారు కదా, టీచర్స్, విద్యార్థులను మీ లక్ష్యం ఏమిటి? అని అడుగుతారు కదా! ఈరోజు విశేషంగా బాప్‌దాదా టీచర్స్‌ని అడుగుతున్నారు – మీ లక్ష్యం ఏమిటి? అని. ఈరోజు విశేషంగా బాప్‌దాదా టీచర్స్‌ని అడుగుతున్నారు. 30 సంవత్సరాల నుండి ఉన్నవారు కూర్చున్నారు కదా! 30 సంవత్సరాల నుండి ఉన్నవారు రేపే పరస్పరం కూర్చుని ప్రోగ్రామ్ తయారుచేసుకోవాలి. మీటింగ్స్ అయితే చాలా చేస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు – మీటింగ్, సిటింగ్ – మీటింగ్, సీటింగ్ ఇలా చాలా మీటింగ్స్ చేస్తున్నారు కానీ ఇప్పుడు ఎప్పటికి సంపన్నంగా అవుతారు? అనే మీటింగ్ చేయండి. అన్ని ప్రోగ్రామ్స్ చేస్తున్నారు, తేదీ నిర్ణయిస్తున్నారు, ఫలానా ప్రోగ్రామ్ ఫలానా రోజు అని మరి దీనికి తేది లేదా? ఎన్ని సంవత్సరాలు కావాలో చెప్పండి. బాప్‌దాదా ఎందుకు అడుగుతున్నారు? ఎందుకంటే బాబాని ప్రకృతి ఎప్పుడు వినాశనం చేయాలి? అని అడుగుతుంది. బాప్‌దాదా ఏమి జవాబు చెప్పాలి! బాప్‌దాదా పిల్లలనే అడుగుతారు కదా! ఎప్పటి వరకు సమయం కావాలి? ఈరోజు టాపిక్ ఇదే. డబల్ విదేశీయులు కూర్చున్నారు కదా! డబల్ పురుషార్థం చేస్తారు కదా! అద్భుతం చేయండి. విదేశీయులు ఉదాహరణగా అవ్వండి.

2. బ్రాహ్మణ పరివారం ముందు, విశ్వం ముందు సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వటంలో ఉదాహరణగా అవ్వండి. సర్వగుణాలు, సర్వ శక్తులతో సంపన్నంగా అంటే సంపూర్ణంగా అవ్వాలి. మనసా, వాచా, సంబంధ, సంపర్కం ఈ నాల్గింటిలో ఒక దానిలో బలహీనత ఉండిపోయినా సంపన్నం అనరు. నాలుగు విషయాలు జ్ఞాపకం ఉన్నాయి కదా – మనసా, వాచా, సంబంధం, సంపర్కంలో కర్మ కూడా వచ్చేస్తుంది. నాలుగు విషయాలలో సంపన్నం అవ్వాలి. మనసా, వాచాలో మంచిగా ఉన్నాము సంబంధ, సంపర్కంలో కొద్దిగా తక్కువ ఇలా ఉండకూడదు. చెప్పాను కదా – ఎవరి ఎదురుగా వెళ్ళినా, ఎవరి సంపర్కంలోకి వెళ్ళినా వీరు నావారు అనే అనుభవం చేసుకోవాలి. నావారు అనుకున్నప్పుడు అధికారం ఉంటుంది కదా కానీ ఇతరులపై అంత తేలికతనం ఉండదు, కొద్దిగా బరువు ఉంటుంది కానీ మనవారు అనుకున్నప్పుడు తేలికతనం ఉంటుంది. అందరితో తేలికగా అవ్వాలి. కేవలం మీ సెంటర్‌లో, మీ జోన్‌లో తేలికగా అవ్వటం కాదు. ఒకవేళ కేవలం సెంటర్‌లో, జోన్‌లో తేలికగా అయితే విశ్వమహారాజుగా ఎలా అవుతారు? విశ్వకళ్యాణకారిగా కాలేరు, విశ్వమహారాజుగా కాలేరు. రాజు అంటే కేవలం సింహాసనంపై కూర్చోవడమే కాదు, రాజధానిలో రాయల్‌ఫ్యామిలీలో కూడా రాజుకి రాజ్యాధికారం ఉంటుంది. కనుక ఏమి చేస్తారు? ఎప్పటి వరకు సమయం కావాలి అనే దానికి సమాధానం చెప్తారు కదా! మీటింగ్ పెట్టుకుంటారా? మీటింగ్ పెట్టుకుని ఫైనల్ చేయండి. సరేనా? మంచిది. చేయాలి, తయారవ్వాలి అనే ఉత్సాహం వస్తుంది కదా? బాప్‌దాదా ఉత్సాహ ఉల్లాసాలను ఇప్పిస్తున్నారు. మాయ కూడా చూస్తుంది ఉత్సాహ ఉల్లాసాలతో వీరు పురుషార్థం చేసేస్తారు అని ఎందుకంటే మాయకి కూడా ఇప్పుడు అంతిమ సమయం సమీపంగా వస్తుంది కదా! అందువలన మాయ కూడా తన అస్త్రశస్త్రాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఉపయోగిస్తుంది మరియు ఎంత మంచిగా పాలన చేస్తుందంటే ఇది మాయ యొక్క పాలన అని కూడా తెలియదు. మాయ మతమా లేక బాబా మతమా అనేది కూడా తెలియదు

Created by Universal Document Converter

దానిలో కలిపేస్తుంది. ఫరిస్తా స్థితిలో లేక 3. పురుషార్థంలో ముఖ్యంగా రెండు మాటలే విఘ్నం వేస్తాయి అవి సాధారణ మాటలే, కష్టమేమీ లేదు, అందరు అనేకసార్లు వీటిని ఉపయోగిస్తూ ఉంటారు. అవి ఏమిటి? నేను మరియు నాది. బాప్‌దాదా ఈ నేను మరియు నాది అనే వాటిని పరివర్తన చేసుకోవడానికి ఇంతకు ముందు కూడా విధి చెప్పారు జ్ఞాపకం ఉందా? ఏ సమయంలో మీకు నేను అనే మాట వస్తుందో అప్పుడు నేను ఆత్మను అని ఆత్మ రూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి. నేను ఆత్మను అని మాట్లాడటం కాదు, నేను అనే మాట రాగానే ఆత్మ యొక్క స్థితి స్వతహాగా వచ్చేయాలి. నాది అనే మాట మాట్లాడేటప్పుడు మొదట నా బాబా అనండి. నా రుమాలు, నా చీర, ఇది నాది అంటారు కదా కానీ నాది అనే మాట వచినప్పుడు మొదట నా బాబా అని రావాలి. నాది అనే మాట రాగానే బాబా ఎదురుగా రావాలి. నేను అనే మాట రాగానే ఆత్మ ఎదురుగా రావాలి. దీనిని స్వతహా సంస్కారంగా చేసుకోండి. కష్టమా లేక సమజమా? నేను ఆత్మను అని తెలుసు కానీ ఆ సమయంలో అంగీకరించి నడవడం లేదు. 100 శాతం తెలుసుకున్నారు కానీ అంగీకరించడంలో శాతం వచ్చేస్తుంది. దేహాభిమానం అనేది స్వతహా సంస్కారం అయిపోయింది కదా లేక నేను దేహాన్ని అని జ్ఞాపకం చేసుకోవలసి వస్తుందా? నేను అనే మాట నోటితో మాట్లాడేముందు మనసులో వస్తుంది కదా! నేను అనే మాట మనస్సులో రాగానే వెంటనే ఆత్మ స్వరూపం ఎదురుగా రావాలి. ఈ అభ్యాసం చేయాలి, కేవలం నేను అని అనటం కాదు ఆత్మగా భావించి మాట్లాడాలి అప్పుడు ఫక్కా అయిపోతుంది. ఫక్కాయే కదా! ఇతరులు ఎవరైనా పిలిచినా మీరు ఇలా చేస్తారు కదా! నేను ఆత్మ, ఆత్మ యొక్క ప్రపంచం బాప్‌దాదా, ఆత్మ యొక్క సంస్కారం బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవత. ఇలా మనస్సు యొక్క వ్యాయామం చేయండి. ఈరోజుల్లో వైద్యులు వ్యాయామం చేయండి, వ్యాయామం చేయండి అని చెప్తున్నారు కదా! నేను ఆత్మ, నా బాబా ఈ వ్యాయామం చేయండి. ఎందుకంటే డ్రామానుసారం సమయం యొక్క వేగం తగ్గించవలసివస్తుంది. రచయిత వేగంగా ఉండాలి. రచన కాదు కానీ ఇప్పుడు సమయం వేగంగా వెళ్ళిపోతుంది. ప్రకృతి ఎవరెడీగా ఉంది ఇప్పుడు కేవలం ఆజ్ఞ కోసం ఆగి ఉంది. డ్రామా యొక్క సమయమే ఆజ్ఞ వస్తుంది కదా! స్థాపన చేసేవారు ఎవరెడీగా కాకపోతే వినాశనం అయిపోయిన తర్వాత కల్పాంతము అయిపోతుందా? అయిపోవాలా కల్పాంతం? వినాశనం తర్వాత స్థాపన అవ్వాలి కదా? స్థాపనకి నిమిత్తమైన ఆత్మలు ఇప్పుడు సమయం ప్రకారం ఎవరెడీగా అవ్వాలి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - బ్రహ్మాబాబా అర్జునుడిగా, ఉదాహరణగా అయ్యారు కదా అదేవిధంగా బ్రహ్మాబాబాని అనుసరించే వారిగా ఎవరు అవుతారు? స్వయాన్ని కూడా చూసుకోండి, సమయాన్ని కూడా చూడండి. 4.బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - వర్తమాన సమయంలో బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అయ్యే ఆత్మలు నిమిత్తభావం మరియు నిర్మానభావం ఈ రెండు మాటలను అండర్ లైన్ చేసుకోండి. (ధ్యాసలో ఉంచుకోండి) వీటి ద్వారా దేహాభిమానం యొక్క నేను అనే భావం మరియు నాది అనే భావం కూడా సమాప్తి అయిపోతాయి. నిమిత్తభావం మరియు నిర్మానభావం ఉండాలి. ఎంత నిర్మానంగా ఉంటారో అంత గౌరవం లభిస్తుంది. ఎందుకంటే ఎవరైతే నిర్మానంగా ఉంటారో వారు సర్వులకి ప్రియంగా అవుతారు. మరియు ఎప్పుడైతే సర్వులకి ప్రియంగా అవుతారో అప్పుడు గౌరవం కూడా లభిస్తుంది. నిమిత్తం మరియు నిర్మానభావం మరియు శుభభావన ఉండాలి. భావం మరియు భావన రెండు విషయాలు. నిమిత్తం

Created by Universal Document Converter

మరియు నిర్మానభావం మరియు ప్రతి ఆత్మ పట్ల శుభభావన మరియు శుభకామన. ఎవరు ఎలా ఉన్నా కానీ మీ యొక్క నిమిత్త, నిర్మానభావం మరియు శుభభావన ద్వారా వాయుమండలాన్ని ఎలా తయారుచేస్తుంది అంటే ఎదురుగా వచ్చిన వారు కూడా ఆ తరంగాల ద్వారా మారిపోతారు. 5. కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణ చేస్తున్నారు - మేము ఒక నెల నుండి శుభభావన పెట్టుకుంటున్నాము కానీ వారు మారటంలేదు అని అలసిపోతున్నారు, మనస్సుని బలహీనం చేసుకుంటున్నారు. కానీ వారి దృష్టి లేదా వృత్తి రాతి వలె కఠినంగా ఉంటే అది మారడానికి సమయం పడుతుంది కదా! పోనీ వారు మారకపోయినా కానీ మిమ్మల్ని మీరు మంచిగా ఉంచు కోవాలి కదా! మీ స్థితిలో మీరు ఉండాలి కదా! మీరెందుకు మనస్సుని బలహీనం చేసుకుంటున్నారు? బలహీనం అవ్వకండి. వారు మారకపోయినా నేను వారితో పాటు మారిపోకూడదు అనుకోవాలి. మీరు బలహీనం అయ్యారు అంటే వారు శక్తిశాలి అయినట్లు కదా ఎందుకంటే వారు మిమ్మల్ని మార్చేసారు. మీరు మీ స్వమానం యొక్క సీట్ ఎందుకు వదిలేస్తున్నారు? ఎందుకు అనే వ్యర్థసంకల్పాలు కూడా రాకూడదు. ఎందుకు అన్నారంటే వ్యర్థసంకల్పాల తలుపు తెరుచుకుంది. ఆ తలుపు తెరుచుకుంటే తిరిగి మూసివేయటం చాలా కష్టం అవుతుంది. అందువలన ఎందుకు అని ఆలోచించకండి దయాహృదయులుగా అయ్యి తరంగాలు వ్యాపింపచేస్తూ ఉండండి. మీరు మీ సీట్‌ని వదిలి ఎందుకు బలహీనం అవుతున్నారు? మీ స్థితి నుండి క్రిందికి రాకూడదు ఇది జ్ఞాపకం ఉంచుకుంటారు కదా! లేకపోతే చాలా వ్యతిరేకత వస్తుంది. వ్యక్తికి మధ్య వ్యతిరేకత వస్తుంది, స్వభావ, సంస్కారాలలో వ్యతిరేకత వస్తుంది, ఆలోచనలలో వ్యతిరేకత వస్తుంది కనుక మీ స్థితిలో మీరు ఉండండి. రేపు ఏమి చేస్తారు? జ్ఞాపకం ఉందా? బాప్‌దాదాపై ప్రేమ ఉంది కదా కనుక అందరు బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలి అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. బ్రహ్మాబాబా ముందు వ్యతిరేకత రాలేదా ఏమిటి! మాయ ద్వారా, ఆత్మల ద్వారా, ప్రకృతి ద్వారా కూడా వ్యతిరేకత వచ్చింది కానీ బ్రహ్మాబాబా తన స్థితిని వదిలారా? వదలలేదు కదా? అప్పుడే ఫరిస్తాగా అయ్యారు కదా! 6. ఇప్పుడు ఒకరికొకరు ఫరిస్తాగా భావించి నడవండి, నేను ఫరిస్తా మరియు అందరు ఫరిస్తా. నాది అనేది లేదు పాతప్రపంచం యొక్క సంస్కారాలతో, బ్రాహ్మణాత్మలతో సంబంధం లేదు. అన్నీ సమాప్తి అయిపోయాయి అంతే. వీరు కూడా ఫరిస్తా, వారు కూడా ఫరిస్తా ఈ దృష్టితో చూడండి. ఈ వాయుమండలం వ్యాపింపచేయండి. మంచిది.

డబల్‌విదేశీయులకు డబల్‌నషా ఉంటుంది కదా! ఈరోజు అవకాశం లభించింది కదా! భారతవాసీయులు మీకు సహాయం చేసారు కనుక మీకు అవకాశం ఇచ్చి వారు క్రింద కూర్చున్నారు క్రింద కూర్చున్న వారికి బాప్‌దాదా త్యాగం యొక్క భాగ్యాన్ని జమ చేసేస్తున్నారు. మంచిది, ఇప్పుడేమి చేయాలి?

అందరు ఇప్పుడెలా అయితే మధురంగా నవ్వుతున్నారో ఇలా సదా ఉండాలి. ఎప్పుడు ఎవరితో మాట్లాడుతున్న నవ్వుతూ ఉండండి. మీ నవ్వు ద్వారా వారి సగం దు:ఖం దూరం అయిపోతుంది. ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించాలి. ఎవరితో మాట్లాడుతున్న, మీ సహయోగి బ్రాహ్మణాత్మలతో అయినా, అజ్ఞానీ ఆత్మలతో అయినా నవ్వుతూ ఉండే ముఖంలో, ఆత్మిక గులాబిగా ఉండాలి. ఏం చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారు అని సీరియస్‌గా మాట్లాడకండి. నవ్వుతూ మాట్లాడండి. నవ్వు యొక్క స్టాక్ మీ దగ్గర ఉందా? సమాప్తి అయిపోలేదు కదా? నవ్వుతూ ఉండే

Created by Universal Document Converter

ముఖం ఎంత బావుంటుంది! ఆవేశంతో ఉండేవారి ముఖం చూస్తేనే ఇతరులు అక్కడినుండి వెళ్ళిపోవాలి అనుకుంటారు మరియు నవ్వుతూ ఉండే వారి దగ్గరికి అందరు వెళ్ళాలను కుంటారు. ఇప్పుడు మీ  అందరికీ మీ నవ్వుతూ ఉండే ముఖం యొక్క ఫోటో తీసిస్తారు. ఆ ఫోటో మీ వెంట ఉంచుకోండి. ఈ కాగితం యొక్క ఫోటో ఉంచు కుంటాం లేక మనస్సు యొక్క ఫోటో ఉంచు కుంటారా?  మంచిది.

మిడిల్ ఈస్ట్ వారు సేవలో చాలా ముందుకి వెళ్తున్నారు – చాలా మంచి, మంచి రత్నాలు ఉన్నారు. ఎవరి విశేషత వారిది. చేయించేవారు బాబా చేయిస్తున్నారు మరియు పిల్లలైన మీరు నిమిత్తంగా చేస్తున్నారు. సేవా ఉత్సాహ, ఉల్లాసాల యొక్క సర్టిఫికెట్ దాదీల ద్వారా లభించింది దీనికి చాలా చాలా శుభాకాంక్షలు కానీ దీనికి కారణం ఏమిటి? ఏ సేవాస్థానం అయినా సేవలో వృద్ధి అవుతుంది మరియు నిర్విఘ్నంగా ఉంటుంది అంటే దానికి కారణం ఏమిటి? తెలుసా? పాలన. కొన్ని సెంటర్స్‌లో వి.ఐ.పిల యొక్క సేవ చాలా చేస్తున్నారు కానీ విద్యార్థుల యొక్క పాలన తక్కువగా చేస్తున్నారు అందువలనే విద్యార్థులు పెరగటంలేదు. విద్యార్థులు సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండరు. క్లాస్‌కి వస్తారు, ఏది చెప్తే అది  చేస్తారు  కానీ  తమకి  తాము ఉత్సాహ, ఉల్లాసాలలోకి రారు. ఇది పాలన యొక్క ఫలితం. శుభాకాంక్షలు.

ఎవరైతే ఇక్కడ నిమిత్తమైన టీచర్స్ కూర్చున్నారో వారు ఎంత వి.ఐ.పి సేవపై ధ్యాస పెడుతున్నారో అంత విద్యారులకు కూడా పాలన ఇవ్వండి. విద్యార్థులలో నవీనత తీసుకురండి. ఏదోక క్రొత్తదనం తీసుకురావటం ద్వారా ఉత్సాహ, ఉల్లాసాలు పెరుగుతాయి. సేవలో చాలా బిజీ అయిపోయి అలసిపోతున్నారు మరలా పాలనలో అంత రుచి చూపించడం లేదు. మొదట రాజధానిని తయారుచేయండి. అది విద్యార్థుల ద్వారానే అవుతుంది. మనస్సుతో పాలన చేయండి. ఒక్కొక్కరి బలహీనత తొలగించే శ్రమ చేయండి. సంతోషంతో శ్రమ చేయండి ఎందుకంటే క్లాస్ విద్యార్థులు ఎంతగా పెరుగుతారో అంత రాజధాని తొందరగా తయారవుతుంది. వారిని సంబంధంలోకి తీసుకువచ్చి విద్యార్థిగా చేయండి. మంచిది, చాలా సేవ చేస్తున్నారు అని టీచర్స్ యొక్క మహిమ విన్నాను, మంచి ప్లాన్ తయారు చేస్తున్నారు. టీచర్స్ చేతులు ఎత్తండి! మంచిది, మీకు లక్షరెట్లు శుభాకాంక్షలు.

ఇప్పుడు ఒక నిమిషం సర్వశక్తుల సంపన్నంగా విశ్వాత్మలకు శక్తిశాలి కిరణాలు ఇవ్వండి మీ శక్తుల యొక్క వైబ్రేషన్స్ విశ్వంలో నలువైపుల వ్యాపించాలి. మంచిది.

**నలువైపుల ఉన్న బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అయ్యే ఆత్మలకు, సదా స్వదర్శనం ద్వారా స్వయాన్ని పరిశీలన చేసుకుని పరివర్తన చేసుకునే వారికి, బ్రహ్మాబాబాని అనుసరించే ఆజ్ఞాకారి పిల్లలకు, సదా డబల్‌లైట్‌గా అయ్యి సేవ మరియు పురుషార్థం చేసే ఫరిస్తా ఆత్మలకు, సదా తమ స్థితి అనే సీట్‌పై సెట్ అయ్యి వ్యతిరేకాన్ని సమాప్తి చేసుకునే మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలకు, సంగమయుగం యొక్క ప్రత్యక్షఫలాన్ని అనుభవం చేసుకునే బాబా సమీప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

డబల్‌విదేశీ సోదరీ, సోదరులు బాప్‌దాదా దగ్గరికి క్రింద తెలియజేసిన 7 విషయాల యొక్క చార్ట్ సందేశీ ద్వారా పంపించారు, వాటి ఫలితం చూసి ఇక ముందు చేయవలసిన పురుషార్థం కొరకు సైగ చేస్తున్నారు.

1. స్వపరివర్తన యొక్క వేగం ఎంత ఉంది?
2. స్వమానంలో నిరంతరం స్థితులై ఇతరులకు సన్మానాన్ని ఇస్తున్నానా?
3. సర్వుల నుండి ఆశీర్వాదాలు తీసుకున్నానా మరియు ఇచ్చానా?
4. సర్వఖజానాల యొక్క స్టాక్ ఎంత వరకు జమ చేసుకున్నాను?
5. మనస్సుని సెకనులో ఏకాగ్రం మరియు నిరంతరం  ఏకీరసంగా ఉంచగలుగు తున్నానా?
6. బిందువుగా అయ్యి బిందువుని జ్ఞాపకం చేసి సెకనులో బిందువు పెట్టగలుగుతున్నానా?
7. ఆరునెలల నుండి సంతోషం, శాంతి మరియు శక్తి యొక్క కిరణాలను వ్యాపింపచేసే జ్ఞాన సూర్యునిగా అయ్యానా?

ప్రశ్నలు

1. ఫరిస్తా అని ఎవరిని అంటారు?
2. విశ్వ మహారాజుగా అయ్యేటందుకు ఎటువంటి స్థితి ఉండాలి?
3. పురుషార్థంలో విఘ్నం వేసే ముఖ్య రెండు మాటలు ఏమిటి?
4. బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అయ్యేటందుకు ఏ రెండు మాటలను స్మృతిలో ఉంచుకోవాలి?
5. ఇతరుల పట్ల శుభ భావన పెట్టుకున్నా కానీ వారు మారకపోతే మనం ఏమనుకోవాలి?
6. సర్వులను ఏ దృష్టితో చూడాలి?

## సత్యమైన మనస్సుతో బాబాకి మరియు పరివారానికి స్నేహిగా అయ్యి శ్రమ నుండి ముక్తి అయ్యే ప్రతిజ్ఞ చేయండి మరియు లాభం పొందండి ...... 15-11-2005

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న శ్రేష్ఠ స్వరాజ్యాధికారి, స్వమానధారి పిల్లలను చూస్తున్నారు. బాబా పిల్లలకు తన కంటే ఉన్నతమైన స్వమానాన్ని ఇచ్చారు. పాదాల దగ్గర ఉండే పిల్లలను విడిపించి శిరోకిరీటాలుగా చేసారు. స్వయాన్ని సదా ప్రియమైన పిల్లలకు సేవాధారి అన్నారు. ఇంత ఉన్నతమైన అధికారం యొక్క స్వమానాన్ని పిల్లలకు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఈ విధంగా మిమ్మల్ని మీరు స్వమానధారిగా భావిస్తున్నారా? స్వమానధారి యొక్క విశేష లక్షణాలు ఏమిటి? 1. ఎవరు ఎంత స్వమానధారి ఉంటారో అంతగానే సర్వులకు సన్మానాన్ని ఇచ్చేవారిగా ఉంటారు. ఎంత స్వమానధారిగా ఉంటారో అంతగా నిర్మాణంగా, సర్వులకు స్నేహిగా ఉంటారు. స్వమానధారి యొక్క గుర్తు - బాబాకి ప్రియంగా ఉండటంతో పాటు సర్వులకు

Created by Universal Document Converter

డబల్‌విదేశీ సోదరీ, సోదరులు బాప్‌దాదా దగ్గరికి క్రింద తెలియజేసిన 7 విషయాల యొక్క చార్ట్ సందేశీ ద్వారా పంపించారు, వాటి ఫలితం చూసి ఇక ముందు చేయవలసిన పురుషార్థం కొరకు సైగ చేస్తున్నారు.

1. స్వపరివర్తన యొక్క వేగం ఎంత ఉంది?
2. స్వమానంలో నిరంతరం స్థితులై ఇతరులకు సన్మానాన్ని ఇస్తున్నానా?
3. సర్వుల నుండి ఆశీర్వాదాలు తీసుకున్నానా మరియు ఇచ్చానా?
4. సర్వఖజానాల యొక్క స్టాక్ ఎంత వరకు జమ చేసుకున్నాను?
5. మనస్సుని సెకనులో ఏకాగ్రం మరియు నిరంతరం ఏకీరసంగా ఉంచగలుగు తున్నానా?
6. బిందువుగా అయ్యి బిందువుని జ్ఞాపకం చేసి సెకనులో బిందువు పెట్టగలుగుతున్నానా?
7. ఆరునెలల నుండి సంతోషం, శాంతి మరియు శక్తి యొక్క కిరణాలను వ్యాపింపచేసే జ్ఞాన సూర్యునిగా అయ్యానా?

ప్రశ్నలు

1. ఫరిస్తా అని ఎవరిని అంటారు?
2. విశ్వ మహారాజుగా అయ్యేటందుకు ఎటువంటి స్థితి ఉండాలి?
3. పురుషార్థంలో విఘ్నం వేసే ముఖ్య రెండు మాటలు ఏమిటి?
4. బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అయ్యేటందుకు ఏ రెండు మాటలను స్మృతిలో ఉంచుకోవాలి?
5. ఇతరుల పట్ల శుభ భావన పెట్టుకున్నా కానీ వారు మారకపోతే మనం ఏమనుకోవాలి?
6. సర్వులను ఏ దృష్టితో చూడాలి?

## సత్యమైన మనస్సుతో బాబాకి మరియు పరివారానికి స్నేహిగా అయ్యి శ్రమ నుండి ముక్తి అయ్యే ప్రతిజ్ఞ చేయండి మరియు లాభం పొందండి ...... 15-11-2005

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న శ్రేష్ఠ స్వరాజ్యాధికారి, స్వమానధారి పిల్లలను చూస్తున్నారు. బాబా పిల్లలకు తన కంటే ఉన్నతమైన స్వమానాన్ని ఇచ్చారు. పాదాల దగ్గర ఉండే పిల్లలను విడిపించి శిరోకిరీటాలుగా చేసారు. స్వయాన్ని సదా ప్రియమైన పిల్లలకు సేవాధారి అన్నారు. ఇంత ఉన్నతమైన అధికారం యొక్క స్వమానాన్ని పిల్లలకు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఈ విధంగా మిమ్మల్ని మీరు స్వమానధారిగా భావిస్తున్నారా? స్వమానధారి యొక్క విశేష లక్షణాలు ఏమిటి? 1. ఎవరు ఎంత స్వమానధారి ఉంటారో అంతగానే సర్వులకు సన్మానాన్ని ఇచ్చేవారిగా ఉంటారు. ఎంత స్వమానధారిగా ఉంటారో అంతగా నిర్మాణంగా, సర్వులకు స్నేహిగా ఉంటారు. స్వమానధారి యొక్క గుర్తు - బాబాకి ప్రియంగా ఉండటంతో పాటు సర్వులకు

Created by Universal Document Converter

ప్రియంగా ఉంటారు. హద్దు యొక్క ప్రేమ కాదు, బేహద్ ప్రేమ. బాబా అందరికీ ప్రియమే అందువలనే ఒక నెల పిల్లలైనా, ఆదిరత్నాలైనా నేను బాబా వాడిని, బాబా నావాడు అని అంగీకరిస్తారు. ఇదే సర్వులకు ప్రియంగా, శ్రేష్టస్వమానం యొక్క గుర్తు ఎందుకంటే అటువంటి పిల్లలు తండ్రిని అనుసరించేవిధంగా ఉంటారు. బాబా ప్రతి ఒక వర్గం వారికి, చిన్న పిల్లల నుండి ముసలివారైనా పిల్లలకు కూడా స్వమానాన్ని ఇచ్చేవారు. యువకులకు వినాశకారి నుండి కళ్యాణకారి యొక్క స్వమానాన్ని ఇచ్చారు. మహాన్‌గా చేసారు. ప్రకృతిలో ఉండేవారిని మహాత్ములు, జగద్గురువుల కంటే ఉన్నతంగా ప్రవృత్తిలో ఉంటూ పర - వృత్తిలో ఉండేవారిని మహాత్ముల తలను కూడా వంచేవారిగా చేసారు. కన్యలను శివశక్తి స్వరూపం యొక్క స్వమానాన్ని స్మృతి ఇప్పించారు. అలా తయారుచేసారు. ముసలివారిని బ్రహ్మాబాబాకి భుజాలును అనుభవీఆత్మలు అనే స్వమానాన్ని ఇచ్చారు. అలాగే స్వమానధారి ఆత్మ కూడా ప్రతి ఆత్మను ఈవిధమైన స్వమానంతో చూస్తుంది. కేవలం అలా చూడటమే కాదు, సంబంధ, సంపర్కంలోకి వస్తుంది. ఎందుకంటే స్వమానం దేహాభిమానాన్ని తొలగిస్తుంది. ఎక్కడ స్వమానం ఉంటుందో అక్కడ దేహం యొక్క అభిమానం ఉండదు. దేహాభిమానం తొలగించుకోవడానికి సహజసాధనం - సదా స్వమానంలో ఉండాలి. సదా ప్రతి ఒక్కరిని స్వమానంతో చూడాలి. కాలిబలంవారైనా, 16 వేలలో చివరి నెంబర్ అయినా కానీ చివరి నెంబర్‌లో కూడా డ్రామానుసారం ఏదోక విశేషత ఉంటుంది. స్వమానధారి విశేషతలను చూసి స్వమానాన్ని ఇస్తారు. వారి దృష్టిలో, వృత్తిలో, కృతిలో ప్రతి ఒక్కరి విశేషత ఇమిడి ఉంటుంది. ఎవరు బాబా పిల్లలుగా అయినా విశేషాత్మలే. నెంబర్‌వార్ అయినా ప్రపంచంలో కొద్దిమందిలో కొద్దిమంది. ఇలా మిమ్మల్ని మీరు విశేషాత్మగా భావిస్తున్నారా? స్వమానంలో స్థితులవ్వాలి, దేహాభిమానంలో కాదు.

బాబాకి ప్రతి ఒక పిల్లవాడిపై ప్రేమ ఉంటుంది. ఎందుకు? ఎందుకంటే నన్ను గ్రహించి, నా వారిగా అయ్యారు అని. ఈ మేళాలో ఎవరైతే మొదటిసారి వచ్చారో వారిని కూడా బాబా నా ప్రేమకు పాత్రులు అంటారు. బాప్‌దాదాకి నలువైపుల ఉన్న పిల్లలందరు ప్రియమైనవారే. ఎవరు అప్రియం కాదు అందరు ప్రియమైనవారే. చూడండి ఏ పిల్లలైనా నా బాబా అని అంటున్నారంటే ఈ నావాడు అనేది ఎలా వచ్చింది? స్నేహం ద్వారా. ఇక్కడ కూర్చున్నవారందరు స్నేహమే బాబా వారిగా చేసింది అని భావిస్తున్నారా! బాబా యొక్క స్నేహం అనేది అయస్కాతం, ఈ అయస్కాంతమే బాబా వారిగా చేసింది. స్నేహం అనేది కేవలం చెప్పటం వరకు కాదు. మనస్ఫూర్వకమైన స్నేహం ఉండాలి. మనస్ఫూర్వకమైన స్నేహమే బ్రాహ్మణ జీవితానికి పునాది. బాబాని కలుసుకునేటందుకు ఎందుకు వస్తున్నారు? స్నేహమే తీసుకువచ్చింది కదా! ఇక్కడ కూర్చున్నవారందరు ఎందుకు వచ్చారు? స్నేహమే ఆకర్షించింది కదా! ఎంత స్నేహం ఉంది? 100 శాతమా లేక ఇంకా తక్కువ ఉందా? ఎవరైతే 100 శాతం ఉంది అంటారో వారు చేతులు ఎత్తండి! స్నేహంలో 100 శాతం ఉందా, కొద్దిగా కూడా తక్కువ లేదు కదా? మంచిది. మరి ఇంత స్నేహమే బ్రాహ్మణపరివారంపై ఉందా? దీనిలో చేతులు ఎత్తతున్నారా? దీనిలో శాతం ఉంది. ఎలా అయితే బాబా అందరికీ స్నేహియో అదేవిధంగా పిల్లలు కూడా సర్వులకు స్నేహిగా, సర్వుల నుండి స్నేహం తీసుకునేవారిగా ఉండాలి. ఇతరుల బలహీనతలు చూడకండి. ఒకవేళ ఎవరైనా సంస్కారాలకు వశీభూతం అయితే ఎవరిని అనుసరించాలి? వశీభూతం అయినవారిని అనుసరించాలా? మీరు వశీభూత మంత్రం

Created by Universal Document Converter

ఇచ్చేవారా, వశీభూతం నుండి విడిపించే మంత్రం ఇచ్చేవారా? విడిపించేవారు కదా! లేక చూస్తూ ఉండేవారా? ఏమి కనిపిస్తుంది? ఒకవేళ ఏదైనా చెడు వస్తువు కనిపిస్తే ఏం చేస్తారు? చూస్తూ ఉంటారా లేక దానిని తొలగించేస్తారా? ఎందుకంటే ఎవరైతే బాబాపై మనస్ఫూర్వకమైన స్నేహం పెట్టుకుంటారో వారు సర్వులకు తప్పకుండా స్నేహిగా అవుతారు. 2. సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యేటందుకు సహజ విధి - మనస్ఫూర్వకమైన స్నేహం. ఎవరు ఎంత జ్ఞానిగా ఉన్నా కానీ ఒకవేళ మనస్ఫూర్వకమైన స్నేహం లేకపోతే బ్రాహ్మణజీవితంలో రమణీయత ఉండదు. ఎందుకంటే జ్ఞానంలో స్నేహం లేకుండా ఒకవేళ జ్ఞానం ఒకటే ఉంటే దానిలో ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వస్తాయి. కానీ జ్ఞానసహితమైన స్నేహం ఉంటే స్నేహి సదా స్నేహంలో లవలీనమై ఉంటారు. స్మృతి చేయడానికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. కేవలం జ్ఞానీగా ఉండి స్నేహం లేకపోతే శ్రమ చేయవలసి వస్తుంది. వీరు శ్రమ యొక్క ఫలం తింటారు, వారు ప్రేమ యొక్క ఫలం తింటారు. జ్ఞానమనేది బీజం స్నేహమనేది నీరు. జ్ఞానబీజానికి స్నేహమనే నీరు లభించకపోతే ఫలం రాదు.

కనుక ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క మనస్సు యొక్క స్నేహాన్ని పరిశీలిస్తున్నారు. బాబాతో మరియు సర్వులతో ఎంత స్నేహం ఉంది? అని. మీరందరు మిమ్మల్ని మీరు ఏమని భావిస్తున్నారు? స్నేహీలేనా? స్నేహీలేనా? మనస్సు యొక్క స్నేహం మాకు ఉంది అనే వారు చేతులు ఎత్తండి! సర్వుల స్నేహీలేనా? సర్వుల పట్ల స్నేహం ఉందా? మంచిది. బాబాతో మనస్ఫూర్వకమైన స్నేహం ఉంది అలాగే సర్వులతో ఉందా? ఉందా సర్వులతో? వీరు నా సోదరి లేదా సోదరుడు అని అందరు భావిస్తున్నారా? వీరు నా వారు అని ప్రతి ఒక్కరు భావిస్తున్నారా? భావిస్తున్నారా? లేక కొందరే భావిస్తున్నారా? బాబాపై స్నేహం విషయంలో అందరు చేతులు ఎత్తుతారు అదేవిధంగా సర్వుల స్నేహీలేనా అనే విషయంలో కూడా చేతులు ఎత్తుతారా? వీరు సర్వుల స్నేహి అనే సర్టిఫికెట్ మీకు లభిస్తుందా? ఎందుకంటే బాప్‌దాదా ఇంతకుముందు కూడా చెప్పారు - కేవలం బాబాతోనే సర్టిఫికెట్ తీసుకోవటం కాదు, బ్రాహ్మణపరివారంతో కూడా తీసుకోవాలి ఎందుకంటే ఈ సమయంలో బాబా ధర్మం మరియు రాజ్యము రెండింటినీ వెనువెంట స్థాపన చేస్తున్నారు. రాజ్యంలో కేవలం బాబాయే ఉండరు. పరివారం కూడా ఉంటారు. కనుక బాబాకి మరియు పరివారానికి కూడా ప్రియంగా ఉండాలి. జ్ఞానీగా అయ్యారు కానీ వెనువెంట స్నేహీగా కూడా తప్పక కావాలి. స్వమానంలో ఉండాలి మరియు సర్వులకి సన్మానం (గౌరవం) ఇవ్వాలి. రెండూ తప్పనిసరి. బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే బాబా ప్రతి ఒక పిల్లవానికి గౌరవాన్ని ఇచ్చారు. అప్పుడే మీరు ఉన్నతంగా అయ్యారు. ఈ ఒక జన్మలో గౌరవం ఇవ్వటం ద్వారా దానికి ప్రాలబ్ధంగా కల్పమంతా గౌరవం ప్రాప్తిస్తుంది. అర్ధకల్పం రాజ్యాధికారి యొక్క గౌరవం లభిస్తుంది, మిగతా అర్ధకల్పం భక్తిలో భక్తుల ద్వారా గౌరవం లభిస్తుంది.

ఈరోజు ఈ సీజన్ యొక్క మొదటి మిలనం. నలువైపుల ఉన్న పిల్లలందరు స్నేహంతో చేరుకున్నారు. మొదటిసారిగా వచ్చినవారు చేతులు ఎత్తండి! చాలా మంది వచ్చారు. మొదటిసారి వచ్చారు, మొదటి అవకాశం తీసుకున్నారు. శుభాకాంక్షలు. పరివారం యొక్క వృద్ధి చూసి అందరికీ సంతోషంగా ఉంది కదా! మా సోదరీ, సోదరులందరు ఓహో భలే చేరుకున్నారు అనుకుంటున్నారు. కదా! బాప్‌దాదాకి కూడా చాలా సంతోషంగా ఉంటుంది. తప్పిపోయిన పిల్లలు మరలా తమ

Created by Universal Document Converter

అధికారం తీసుకునేటందుకు చేరుకున్నారు. కనుక అందరు సంతోషంగా ఉన్నారా లేక చాలా చాలా చాలా సంతోషంగా ఉన్నారా? చాలా, చాలా సంతోషంగా ఉన్నారు. మంచిది. డబల్ విదేశీయులు కూడా వచ్చారు. డబల్‌విదేశీయులు తెలివైనవారు. ఏ మిలనాన్ని వదులుకోరు. మంచిది. అవకాశం తీసుకునేవారిని అవకాశదారులు అంటారు. అవకాశం తీసుకోవటంలో తెలివైనవారు. డబల్‌విదేశీయులకి బాప్‌దాదా విశేషంగా ఒక విషయం గురించి విశేష శుభాకాంక్షలను ఇస్తున్నారు. ఏ విషయం గురించి? ఎక్కడెక్కడికో చెల్లాచెదురైపోయారు, దేశం మారిపోయారు, కొందరైతే ధర్మం కూడా మారిపోయారు, సంస్కృతి మారిపోయింది కానీ మారిపోయి కూడా మరలా గుర్తించే నేత్రం శక్తివంతంగా ఉంది. గుర్తించడంలో తెలివైనవారు. గుర్తించారు మరియు బాబాని తమవారిగా చేసుకున్నారు. పరివారాన్ని కూడా సొంతం చేసుకున్నారు, బ్రాహ్మణ సంస్కృతిని అలవరుచున్నారు అంటే తెలివైనవారు కదా! బాప్‌దాదా సదా వీరిలో ఏమి విశేషత చూస్తారంటే బాబాతో కూడా ప్రేమ ఉంటుంది, సేవతో చాలా ప్రేమ ఉంటుంది, సేవతో ప్రేమ ఉన్న కారణంగా చాలా బిజీగా ఉంటారు. డబల్ సేవ చేస్తారు. డబల్‌సేవ కాదు త్రిబుల్ సేవ చేస్తారు. అంటే మూడు రకాల సేవలు చేస్తారు. ఒకటి - లౌకిక ఉద్యోగం, రెండు - జ్ఞానం చెప్పే సేవ, మరియు వీటితో పాటు ఎక్కువ మంది సెంటర్‌లో కర్మణాసేవలో కూడా సహయోగి అవుతారు. బాప్‌దాదా ఎప్పుడు చూసినా కానీ మూడు రకాల సేవలలో పిల్లలు బిజీగా ఉంటారు, అది చూసి బాబా సంతోషిస్తారు, మనస్సులోనే శుభాకాంక్షలు ఇస్తూ ఉంటారు. ఇప్పుడు కూడా బాప్‌దాదా చూస్తున్నారు - నలువైపుల విదేశాలలో కొందరు రాత్రిలో, కొందరు వగలులో కలయిక జరుపుకుంటున్నారు. పురుషార్థం యొక్క వేగాన్ని మంచిగా పెంచేటందుకు మంచి దాదీ కూడా మీకు లభించారు. అవును కదా? ఏ కొంచెం లోపం చూసినా కానీ వెంటనే క్లాస్ మీద క్లాస్ చేయిస్తారు. 3.దేశంలో కానీ, విదేశాలలో కానీ ఏ పిల్లవానికైనా ఏ విషయంలోనైనా శ్రమ అనిపిస్తుందంటే దానికి ముఖ్య కారణం - మనస్సు యొక్క స్నేహం లోపంగా ఉండటం. స్నేహమంటే లవలీనమైపోవటం.స్నేహముంటే స్మృతి చేయటం కష్టమనిపించదు, మర్చిపోవటం కష్టమనిపిస్తుంది. కనుక శ్రమ అనిపిస్తుందంటే మనస్సు యొక్క స్నేహాన్ని పరిశీలించుకోండి. ఎక్కడా లీకేజ్ లేదు కదా? 4. వ్యక్తితో కానీ, వ్యక్తి యొక్క విశేషతతో కానీ, సాధనాలతో కానీ, సౌకర్యాలతో కానీ తగుల్పాటు ఉంటే లీకేజ్ ఉన్నట్లు. నియమప్రమాణంగా సౌకర్యాలను ఉపయోగించుకోవటం సరైనదే కానీ సౌకర్యాలతో ఎక్కువ ప్రేమ పెట్టుకోవటం తగుల్పాటు. ఆ సౌకర్యాలే జ్ఞాపకం వస్తూ ఉంటాయి. దానికి గుర్తు ఏమిటంటే - ఎక్కడైనా కానీ లీకేజ్ ఉంటే జీవితంలో సదా ఏదొక కారణంగా అసంతుష్టత అనుభవం అవుతుంది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ సదా ప్రసన్నత ఉంటుంది. ఆత్మికగులాబి వలె సదా నవ్వుతూ ఉంటారు, వికసించి ఉంటారు, మూడ్‌ఆఫ్ అవ్వరు. సదా డబల్‌లైట్‌గా ఉంటారు. కనుక ఇప్పుడు అర్థమైందా! శ్రమ నుండి రక్షించబడండి. పిల్లల యొక్క శ్రమ బాప్‌దాదాకి ఇష్టమనిపించదు. అర్థకల్పం శ్రమ చేసారు, ఇప్పుడు మజాగా ఉండండి. ప్రేమలో లవలీనమై ఉండండి. జ్ఞానసాగరం యొక్క లోతులో అనుభవం యొక్క ముత్యాలు పొందండి. కేవలం సాగరంలో మునిగి వచ్చేయకండి. లవలీనం అవ్వండి.

అందరు ప్రతిజ్ఞ చేసారు కదా! బాబా నీ వెంటే ఉంటాము, నీ వెంటే వెళ్తాము అని. చేసారా? చేసారా ప్రతిజ్ఞ వెంట వెళ్తారా లేక వెనుక వస్తారా? వెంట వెళ్ళటానికి తయారుగా

Created by Universal Document Converter

ఉన్నవారు చేతులు ఎత్తండి? తయారేనా? ఆలోచించుకుని చేయి ఎత్తండి! తయారేనా అంటే బాబా సమానమేనా? బాబా వెంట ఎవరు వెళ్ళగలరు? బాబా సమానమైనవారే బాబా వెంట వెళ్ళగలరు. ఎవరెడీయేనా? మొదటి వరసలో వారు ఎవరెడీయేనా? ఎవరెడీయేనా? రేపే వెళ్ళేటందుకు ఆజ్ఞ ఇస్తే వెళ్తారా? పిల్లలు జ్ఞాపకం రారా? మాతలు వెళ్తారా? తయారేనా మాతలు? ఎవరు గుర్తురారా? టీచర్స్‌కి సెంటర్ గుర్తు వస్తుందా? విద్యార్థులు గుర్తు వస్తారా? గుర్తురారా? మంచిది, అందరు నిర్మోహి అయిపోయారా? అయితే చాలా మంచిది. అప్పుడిక శ్రమ చేయవలసిన అవసరం లేదు.

ఈరోజు బాప్‌దాదా అందరినీ అంటే ఎదురుగా కూర్చున్నా కానీ దూరంగా కూర్చున్న కూడా బాబా హృదయంలో కూర్చున్నవారందరినీ శ్రమ నుండి ముక్తులు చేయాలనుకుంటున్నారు. అవుతారా? చప్పట్లు అయితే కొట్టేసారు. కానీ తయారవుతారా? రేపటి నుండి ఎవరు దాదీల దగ్గరికి రారు కదా? శ్రమ ఇవ్వరు కదా? మజాగా కలుసుకుంటారు కదా? జోన్ హెడ్‌ల దగ్గరికి వెళ్ళి ఫిర్యాదులు చేయరు కదా! సంపూర్ణంగా ఉంటారు కదా? సరేనా? ఇప్పుడు చేతులు ఎత్తండి? ఆలోచించుకుని ఎత్తండి? మామూలుగా ఎత్తేయటం కాదు. మొదటి లైన్‌లో వారు చేతులు ఎత్తటంలేదు. మీరు చేతులు ఎత్తారు. నేను అనేది ఉండకూడదు, నాది అనేది ఉండకూడదు. ప్రతిజ్ఞ అయితే చేసారు కదా, మంచిది, శుభాకాంక్షలు. కానీ ఆ ప్రతిజ్ఞ యొక్క లాభం పొందటంలేదు. ప్రతిజ్ఞ చాలా త్వరగా చేసేస్తున్నారు కానీ దాని యొక్క లాభం పొందేటందుకు ఒకటి - దానిని అనుభవం చేసుకోండి, రెండు - దానిని రివైజ్ చేసుకోండి. అమృతవేళ బాబాని కలుసుకున్న తర్వాత ప్రతిజ్ఞ మరియు దాని యొక్క లాభం రెండింటి సమానతను పరిశీలించుకోండి. ఏ ప్రతిజ్ఞ చేసాము మరియు ఆ ప్రతిజ్ఞను ఎంత వరకు నిలుపుకున్నాను! ఇలా మీలో మీరు అనుభవం చేసుకోండి. మరియు మాటిమాటికి రివైజ్ చేసుకోండి. సమానత ఉంటే మంచిది. బాప్‌దాదాకి తెలుసు - మీటింగ్ వారు ప్రతిజ్ఞ చేసారు, మీటింగ్ వారు నిల్చోండి. మంచిది. ప్రతిజ్ఞ పక్కాగా చేసారా? లేక ఫైల్‌లో ఉండేటందుకు ప్రతిజ్ఞ చేసారా? చేసారా? నిజంగానే చేసారా? చప్పట్లు కొట్టండి. బాగా కొట్టండి. చాలా మంచిగా చేసారు, కూర్చోండి. ఇంతమంది సంపూర్ణం అయిపోతే వెనుక నెంబర్ వారు తప్పక సంపూర్ణం అయిపోతారు. ఎందుకంటే సేవకి మీరు విశేష ఆధారమూర్తులు, నిమిత్తులు. స్వసేవ ద్వారానే సేవలో సఫలత లభిస్తుంది. స్వసేవయే విశ్వసేవకి ఆధారం. ఇంతమంది ప్రతిజ్ఞ నిలుపుకునేవారైతే మీ నిమిత్తభావం ఇతరులకు కూడా సహయోగం ఇస్తుంది. మాటిమాటికి మనస్సులోనే అనుభూతి చేసుకోవాలి ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అని. చేయకూడదు అనే విషయానికి 21 జన్మల వరకు ఆల్‌మైటీ గవర్నమెంట్ సీల్ వేసేయండి. మాస్టర్ సర్వశక్తివంతులు కదా! అంటే ఏది కావాలంటే అది చేయగలరు. అంత అధికారం బాబా నుండి లభించింది. ఏ సంకల్పమైనా, మాట అయినా, కర్మ అయినా చేసేముందు ఇది బాబా సమానంగా ఉందా, లేదా అని పరిశీలించుకోండి. పరిశీలించుకున్న తర్వాత చేయండి. మీ వివేకం చేయమని చెప్తే చేయండి. సమానంగా అవ్వాలంటే సమానంగా చేయాలి కదా! సమానంగా నడవాలి కదా! బాప్‌దాదా అయితే ప్రతి ఒక బిడ్డపై చాలా, చాలా ఉన్నతోన్నత ఆశతో చూస్తున్నారు. వీరే తయారవ్వాలి అని. ఒకప్పుడు అయ్యారు, ఇప్పుడు కూడా తప్పక తయారవుతారు అని అనుకుంటారు. కేవలం రెండు మాటలని జ్ఞాపకం పెట్టుకోండి - నిమిత్తము మరియు నిర్మాణం.

Created by Universal Document Converter

నాది, నేను అనేవి సమాప్తి అయిపోవాలి. నేను నిమిత్తము మరియు నిర్మాణంగా అవ్వాలని భావించండి. ఇప్పుడు 70వ సంవత్సరం జరుపుకుంటున్నారు. విదేశీయులు మరియు భారతవాసీయులు కార్యక్రమం జరిపేటందుకు మీటింగ్ పెట్టుకున్నారు కదా! బాప్‌దాదా ఈ 70వ సంవత్సరాన్ని ఏ విధితో జరుపుకోవాలనుకుంటున్నారో తెలుసా? జరుపుకునేటందుకు అందరికీ ఉత్సాహం ఉంది కదా? మాతలకి ఉందా? డబల్‌విదేశీయులకి ఉందా? జరుపుకోవాలా? సేవ ప్రోగ్రామ్ అయితే మీరే తయారుచేస్తారు, దీనిలో తెలివైనవారే. బాప్‌దాదా చూస్తున్నారు – చాలా మంచి, మంచి ప్లాన్స్ తయారుచేస్తున్నారు, అవి బాబాకి కూడా ఇష్టమే. కానీ బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? 5. బాప్‌దాదా కేవలం ఒక మాట కోరుకుంటున్నారు – సఫలం చేసుకోండి, సఫలులు అవ్వండి. ఏవైతే ఖజానాలు, శక్తులు ఉన్నాయో అంటే సంకల్పం, మాట, కర్మ కూడా ఒక శక్తి, సమయం కూడా ఒక ఖజానా. ఇలా శక్తులను, ఖజానాలను అన్నింటినీ సఫలం చేసుకోండి. స్థూలధనమైనా, అలౌకికఖజానా అయినా అన్నింటినీ సఫలం చేసుకోండి. సఫలతామూర్తులు అనే సర్టిఫికెట్ తీసుకోవలసిందే. సఫలం చేసుకోండి మరియు సఫలం చేయించండి. ఒకవేళ ఎవరైనా అసఫలం చేస్తున్నా కానీ మాట ద్వారా శిక్షణ ఇవ్వటం కాదు, మీ శుభభావన, శుభకామన సదా శుభగౌరవాన్ని ఇవ్వటం ద్వారా సఫలం చేసుకోండి.

కేవలం శిక్షణ ఇవ్వకండి, శిక్షణ ఇవ్వవలసి వచ్చినా కానీ క్షమ మరియు శిక్షణ అనగా క్షమారూపులై శిక్షణనివ్వండి. దయాహృదయులు అవ్వండి. మీ దయాహృదయరూపం మీ శిక్షణకి ఫలాన్ని తప్పక ఇస్తుంది. చూడండి, ఈరోజుల్లో వైద్యులు ఆపరేషన్ చేసేముందు ఏం చేస్తారు? మత్తు ఇచ్చి పడుకోపెడతారు. తర్వాత కోస్తారు. అలాగే మీరు కూడా ముందు దయాహృదయులు అవ్వండి తర్వాత శిక్షణ ఇవ్వండి అప్పుడు ప్రభావం పడుతుంది. లేకపోతే ఏమౌతుంది? మీరు శిక్షణ ఇస్తున్నారు, కానీ వారు మీ కంటే పెద్ద శిక్షకులు, శిక్షకుడు శిక్షకుని శిక్షణ వినడు కదా! ఇలా చేయకండి, ఇలా చేయండి అని మీరు ఒక పాయింట్ చెప్తే దానిని కట్ చేయడానికి వాళ్ళదగ్గర 10 పాయింట్లు ఉంటాయి. అందువలన క్షమ మరియు శిక్షణ వెనువెంట ఉండాలి. కనుక ఈ 70వ సంవత్సరం జరుపుకునే పద్ధతి ఏమిటంటే – సఫలం చేసుకోండి మరియు సఫలం చేయించండి, సఫలతా మూర్తులు అవ్వండి, అన్నింటినీ సఫలం చేసుకోండి. డబల్‌లైట్‌గా అవ్వాలి కదా! కనుక సఫలం చేసుకోండి. సంస్కారాన్ని కూడా సఫలం చేసుకోండి. మీ వాస్తవిక అనాది సంస్కారాలు మరియు ఆది దేవతా సంస్కారాలను నింపుకోండి. వ్యతిరేక సంస్కారాల యొక్క అంతిమ సంస్కారం చేయండి. ఆది, అనాది సంస్కారాలను ప్రత్యక్షం చేయండి. సంస్కారాలు మారటంలేదు, సంస్కారాలు మారటంలేదు ..... ఇదే అందరి ఫిర్యాదు. కనుక ఈ 70వ సంవత్సరంలో ఏదోక అద్భుతం చేస్తారు కదా! కనుక పరివర్తన యొక్క విశేషతను చూపించండి. సరేనా? ఈ 70వ సంవత్సరంలో చేస్తారు కదా! చేయాలి, చేస్తారా? లేక అదే జరగనున్నదా? కేవలం నిమిత్తంగా అవ్వాలంతే. మంచిది.

ఇప్పుడు ఒక నిమిషంలో అందరు శ్రమ నుండి ముక్తులు అవుతాము అని ఏదైతే ప్రతిజ్ఞ చేసారో, చేసారు కదా? చేసారా? ఫోటో తీయండి. ఇప్పుడు ఒక నిమిషంలో మీ మనస్సుతో ఈ ప్రతిజ్ఞను దృఢం చేసుకోండి. అండర్‌లైన్ చేసుకోండి. మనస్సులోఖచ్చితం చేయండి. ఇప్పుడు

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న స్వమానధారి పిల్లలకు, సదా బాబా యొక్క మనస్సు యొక్క స్నేహీలకు, సర్వుల యొక్క స్నేహీ శ్రేష్టాత్మలకు, సదా శ్రమ నుండి ముక్తులుగా, జీవన్ముక్తులుగా అనుభవం చేసుకునే తీవ్రపురుషార్థి పిల్లలకు, సదా ప్రతిజ్ఞ మరియు ప్రతిజ్ఞ యొక్క లాభాన్ని తీసుకునే వారికి, సమానత ఉంచుకుని ఆశీర్వాదాలు పొందే ఆత్మలకు, సదా ఆనందంలో ఉండేవారికి, ఇతరులను కూడా ఆనందంలో ఉంచేవారికి, ఇలా సంగమయుగీ శ్రేష్ఠ భాగ్యం యొక్క అధికారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనోభిరాముని యొక్క మనస్సు యొక్క ఆశీర్వాదాలు స్వీకరించండి, ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రశ్నలు

1. స్వమానధారి యొక్క విశేష లక్షణాలు ఏమిటి?
2. సంపన్నత మరియు సంపూర్ణతకు సహజ విధి ఏమిటి?
3. ఏ విషయంలోనైనా శ్రమకు కారణం ఏమిటి?
4. జీవితంలో అసంతుష్టత ఎందుకు అనుభవం అవుతుంది?
5. బాప్‌దాదా పిల్లలను ఏమి కోరుకుంటున్నారు?

# సమయం యొక్క సమీపతననుసరించి ఇప్పుడు స్వయాన్ని హద్దు యొక్క బంధనాల నుండి ముక్తి చేసుకుని సంపన్నంగా మరియు సమానంగా అవ్వండి ...... 30-11-2005

ఈరోజు నలువైపుల ఉన్న సంపూర్ణ సమాన పిల్లలను చూస్తున్నారు. సమానమైన పిల్లలే బాబా యొక్క హృదయంలో ఇమిడి ఉన్నారు. 1. సమాన పిల్లల యొక్క విశేషత - సదా నిర్విఘ్నంగా, నిర్వికల్పంగా, నిర్మాణంగా మరియు నిర్మలంగా ఉంటారు. వీరు సదా స్వతంత్రంగా ఉంటారు. ఏవిధమైన హద్దు యొక్క బంధనలో బంధింపబడి ఉండరు. కనుక మిమ్మల్ని మీరు అడగండి - ఈవిధమైన బేహద్ స్వతంత్ర ఆత్మగా అయ్యానా? అని. మొదటి స్వతంత్రత - దేహాభిమానం నుండి స్వతంత్రంగా అవ్వాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహాన్ని ఆధారంగా తీసుకోవాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహానికి అతీతం అవ్వాలి. దేహం యొక్క ఆకర్షణలోకి రాకూడదు. రెండవ విషయం - స్వతంత్ర ఆత్మ ఏవిధమైన పాత స్వభావ, సంస్కారాల యొక్క బంధనలో బంధించబడదు. పాత స్వభావ, సంస్కారాల నుండి ముక్తిగా ఉంటుంది. వెనువెంట ఏ దేహధారి ఆత్మ యొక్క సంబంధ, సంపర్కానికి ఆకర్షితం అవ్వదు. సంబంధ, సంపర్కంలోకి వస్తూ అతీతంగా, ప్రియంగా ఉంటుంది. కనుక మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - ఏ చిన్న కర్మేంద్రియం అయినా బంధనలో బంధించడం లేదు కదా? మీ స్వమానాన్ని జ్ఞాపకం చేయండి - మాస్టర్ సర్వశక్తివంతులు, త్రికాలదర్శి, త్రినేత్రి, స్వదర్శనచక్రధారి. ఈ స్వమానం ఆధారంగా సర్వశక్తివాన్

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న స్వమానధారి పిల్లలకు, సదా బాబా యొక్క మనస్సు యొక్క స్నేహీలకు, సర్వుల యొక్క స్నేహీ శ్రేష్టాత్మలకు, సదా శ్రమ నుండి ముక్తులుగా, జీవన్ముక్తులుగా అనుభవం చేసుకునే తీవ్రపురుషార్థి పిల్లలకు, సదా ప్రతిజ్ఞ మరియు ప్రతిజ్ఞ యొక్క లాభాన్ని తీసుకునే వారికి, సమానత ఉంచుకుని ఆశీర్వాదాలు పొందే ఆత్మలకు, సదా ఆనందంలో ఉండేవారికి, ఇతరులను కూడా ఆనందంలో ఉంచేవారికి, ఇలా సంగమయుగీ శ్రేష్ట భాగ్యం యొక్క అధికారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనోభిరాముని యొక్క మనస్సు యొక్క ఆశీర్వాదాలు స్వీకరించండి, ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. స్వమానధారి యొక్క విశేష లక్షణాలు ఏమిటి?
2. సంపన్నత మరియు సంపూర్ణతకు సహజ విధి ఏమిటి?
3. ఏ విషయంలోనైనా శ్రమకు కారణం ఏమిటి?
4. జీవితంలో అసంతుష్టత ఎందుకు అనుభవం అవుతుంది?
5. బాప్‌దాదా పిల్లలను ఏమి కోరుకుంటున్నారు?

## సమయం యొక్క సమీపతననుసరించి ఇప్పుడు స్వయాన్ని హద్దు యొక్క బంధనాల నుండి ముక్తి చేసుకుని సంపన్నంగా మరియు సమానంగా అవ్వండి ...... 30-11-2005

ఈరోజు నలువైపుల ఉన్న సంపూర్ణ సమాన పిల్లలను చూస్తున్నారు. సమానమైన పిల్లలే బాబా యొక్క హృదయంలో ఇమిడి ఉన్నారు. 1. సమాన పిల్లల యొక్క విశేషత - సదా నిర్విఘ్నంగా, నిర్వికల్పంగా, నిర్మాణంగా మరియు నిర్మలంగా ఉంటారు. వీరు సదా స్వతంత్రంగా ఉంటారు. ఏవిధమైన హద్దు యొక్క బంధనలో బంధింపబడి ఉండరు. కనుక మిమ్మల్ని మీరు అడగండి - ఈవిధమైన బేహద్ స్వతంత్ర ఆత్మగా అయ్యానా? అని. మొదటి స్వతంత్రత - దేహాభిమానం నుండి స్వతంత్రంగా అవ్వాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహాన్ని ఆధారంగా తీసుకోవాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహానికి అతీతం అవ్వాలి. దేహం యొక్క ఆకర్షణలోకి రాకూడదు. రెండవ విషయం - స్వతంత్ర ఆత్మ ఏవిధమైన పాత స్వభావ, సంస్కారాల యొక్క బంధనలో బంధించబడదు. పాత స్వభావ, సంస్కారాల నుండి ముక్తిగా ఉంటుంది. వెనువెంట ఏ దేహధారి ఆత్మ యొక్క సంబంధ, సంపర్కానికి ఆకర్షితం అవ్వదు. సంబంధ, సంపర్కంలోకి వస్తూ అతీతంగా, ప్రియంగా ఉంటుంది. కనుక మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - ఏ చిన్న కర్మేంద్రియం అయినా బంధనలో బంధించడం లేదు కదా? మీ స్వమానాన్ని జ్ఞాపకం చేయండి - మాస్టర్ సర్వశక్తివంతులు, త్రికాలదర్శి, త్రినేత్రి, స్వదర్శనచక్రధారి. ఈ స్వమానం ఆధారంగా సర్వశక్తివాన్

Created by Universal Document Converter

పిల్లలను ఏ కర్మేంద్రియం అయినా ఆకర్షితం చేయగలదా? ఎందుకంటే సమయం యొక్క సమీపతననుసరించి మిమ్మల్ని మీరు చూసుకోండి - సెకనులో సర్వ బంధనాల నుండి ముక్తి అవుతున్నానా? అని. ఏవిధమైన బంధన మిగిలిపో లేదు కదా? ఎందుకంటే 2. అంతిమ పేపర్‌లో నెంబర్‌వన్‌గా అయ్యే ప్రత్యక్ష ప్రమాణంగా - మీ బుద్ధిని సెకనులో ఎక్కడ కావాలంటే అక్కడ, ఎలా కావాలంటే అలా స్థిరం చేయగలగాలి. అలజడిలోకి రాకూడదు.

ఎలా అయితే స్థూలశరీరం ద్వారా ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళగలుగుతున్నారు కదా! అదేవిధంగా బుద్ధి ద్వారా ఏ స్థితిలో కావాలంటే ఆ స్థితిలో స్థిరం కాగలుగుతున్నారా? సైన్స్ ద్వారా తయారైన లైట్‌హౌస్, మైట్‌హౌస్ సెకనులో స్విచ్ ఆన్ చేయటం ద్వారా నలువైపుల లైట్, మైట్ ఇస్తాయి. అలాగే మీరు స్మృతి అనే స్విచ్ ఆన్ చేయటం ద్వారా లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి విశ్వానికి లైట్, మైట్ ఇవ్వగలుగుతున్నారా? ఒక సెకనులో అశరీరి అయిపోండి అని ఆజ్ఞ లభించగానే అశరీరి అయిపోతారు కదా! లేక యుద్ధం చేయవలసి వస్తుందా? చాలా కాలం యొక్క ఈ అభ్యాసమే అంతిమంలో సహాయం చేస్తుంది. ఒకవేళ చాలా కాలం నుండి ఈ అభ్యాసం లేకపోతే ఆ సమయంలో అశరీరీ అవ్వటంలో కష్టం అనిపిస్తుంది. అందువలన బాప్‌దాదా ఇదే సైగ చేస్తున్నారు - మొత్తం రోజంతటిలో కర్మ చేస్తూ కూడా ఈ అభ్యాసం చేయండి. దీనికొరకు 3. మనస్సు యొక్క కంట్రోలింగ్ పవర్ (అదుపు చేసుకునే శక్తి) అవసరం. మనస్సు కంట్రోల్‌లో ఉంటే ఏ కర్మేంద్రియం తనకి వశీభూతం చేసుకోలేదు.

ఇప్పుడు సర్వాత్మలకు మీ ద్వారా శక్తి యొక్క వరదానం కావాలి. సర్వశక్తివాన్ ఆత్మలైన మీ పట్ల ఆత్మలకు ఇదే శుభకోరిక ఉంది - శ్రమ లేకుండా వరదానం ద్వారా, దృష్టి ద్వారా, వైబ్రేషన్స్ ద్వారా మిమ్మల్ని ముక్తి చేయాలి అని. ఇప్పుడు శ్రమ చేసి అందరు అలసిపోయారు. మీరందరు శ్రమ నుండి ముక్తి అయిపోయారు కదా! లేక ఇప్పుడు కూడా శ్రమ చేయవలసి వస్తుందా? శ్రమ నుండి ముక్తి అయ్యే సాధనం చెప్పాను కదా - మనస్సుతో బాబాకి అతి స్నేహిగా అవ్వాలి. బ్రాహ్మణాత్మలైన మీరు జన్మతో చేసిన ప్రతిజ్ఞ జ్ఞాపకం ఉందా? బాబా మిమ్మల్ని తనవారిగా చేసుకున్నప్పుడు, బ్రాహ్మణజన్మ ఇచ్చినప్పుడు మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటి? ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అని కదా! ప్రతిజ్ఞ జ్ఞాపకం ఉందా? పక్కాగా జ్ఞాపకం ఉందా లేక అప్పుడప్పుడు మర్చిపోతున్నారా? 63 జన్మల నుండి మర్చిపోయేవారిగా అయ్యారు ఈ ఒక జన్మ జ్ఞాపకం ఉందా? ఎంత సహజంగా ఇచ్చారు - ఒకే బాబాలో మొత్తం ప్రపంచం, ఒకే బాబాతో సర్వసంబంధాలు, ఒకే బాబా ద్వారా సర్వప్రాప్తులు. చదివించేవారు ఒక్కరే, పాలన చేసేవారు ఒక్కరే అన్నింటిలో ఒక్కరే. ఈశ్వరీయ పరివారం ఉన్నా కానీ ఈ ఈశ్వరీయ పరివారం కూడా ఒకే బాబా పరివారం. వేర్వేరు తండ్రుల యొక్క పరివారం కాదు. ఒకే పరివారం పరివారంలో కూడా ఒకరి పట్ల ఒకరికి ఆత్మికస్నేహం ఉండాలి, కేవలం స్నేహం కాదు, ఆత్మికస్నేహం ఉండాలి, జన్మతోనే చేసిన ప్రతిజ్ఞను బాప్‌దాదా జ్ఞాపకం చేస్తున్నారు. ఇంకా ఏమి ప్రతిజ్ఞ చేసారు? అందరు చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో మనస్సుతో బాబా ముందు అన్నీ నీవే అని అని చెప్పారు కదా! తనువు, మనస్సు, ధనం అన్నీ నీవే అని. మనం ఇచ్చేసిన వస్తువులను బాబా తిరిగి మనకి తాకట్టు రూపంలో కార్యంలో ఉపయోగించ డానికి ఇచ్చారు, మీరయితే బాబాకి ఇచ్చేసారు, ఇచ్చేసారు కదా? లేక కొద్దికొద్దిగా తిరిగి తీసుకుంటున్నారా? తిరిగి తీసుకుంటున్నారు అంటే తాకట్టులో నాది అనేది కలుపుకున్నట్లే. కొంతమంది

Created by Universal Document Converter

పిల్లలు అంటున్నారు మరియు ఆత్మిక సంభాషణ చేస్తున్నారు - నా మనస్సు అశాంతిగా ఉంటుంది అని. నా మనస్సు అనేది ఎక్కడి నుండి వచ్చింది? ఎప్పుడైతే నాది అనేది నీదిగా అర్పణ చేసేసారో ఇక నా మనస్సు అనేది ఎక్కడి నుండి వచ్చింది? మీరు గుడ్డిగవ్వ కూడా లేకుండానే చక్రవర్తులుగా అయిపోయారు, ఇప్పుడు మీకు ఏమీ లేదు, గుడ్డిగవ్వ లేకుండానే చక్రవర్తులుగా అయ్యారు ఎలా? బాబా యొక్క ఖజానా మీ ఖజానాగా అయిపోయింది. నీది అనే దానిలో నాది అనేది కలపకండి. బాబా చెప్తున్నారు - బాబా మిమ్మల్ని ఖజానాలలో సంపన్నంగా చేసారు, బాధ్యత బాబా తీసుకున్నారు, ఏ మాటలలో చెప్పారు? మీరు నన్ను జ్ఞాపకం చేయండి అప్పుడు సర్వప్రాప్తులకు అధికారులు అవుతారు అని. కేవలం బాబాని జ్ఞాపకం చేయండి అంతే. మీరు అన్నారు - నేను నీవాడిని, నీవు మా వాడివి అని. ఇదే ప్రతిజ్ఞ కదా! కనుక బాబా చెప్తున్నారు - ఖజానాలను సదా స్వయం పట్ల సర్వుల పట్ల కార్యంలో ఉపయోగించండి. ఎంత కార్యంలో ఉపయోగిస్తారో అంతగా పెరుగుతాయి. సర్వశక్తుల యొక్క ఖజానాను కార్యంలో ఉపయోగించండి. నేను సర్వశక్తివంతుడిని అని కేవలం బుద్ధిలో జ్ఞానం ఉంచుకోవం కాదు, కానీ సమయం అనుసరించి సర్వశక్తులను కార్యంలో ఉపయోగించండి మరియు సేవలో ఉపయోగించండి.

బాప్‌దాదా చాలామంది పిల్లల యొక్క ఖాతా చూసారు, రెండు శక్తులను సదా జ్ఞాపకం ఉంచుకుని వాటిని సమయానికి కార్యంలోకి తీసుకువచ్చి సదా నిర్విఘ్నంగా ఉండండి. అప్పుడిక విఘ్నానికి మీ ముందుకి వచ్చే శక్తి ఉండదు. ఇది బాబా యొక్క గ్యారంటీ. సర్వశక్తులు ఉండాలి కానీ సహనశక్తి మరియు అనుభవం చేసుకునే శక్తి. అనుభవం చేసుకుంటున్నారు కానీ ప్రత్యక్ష స్వరూపంలోకి తీసుకురావటంలో ధ్యాస తక్కువగా ఉంటుంది. అందువలనే ఏ సమయంలో అనుభవం చేసుకుంటున్నారో ఆ సమయంలో నడవడిక మరియు ముఖం మారిపోతుంది. చాలా మంచి ఉత్సాహ, ఉల్లాసాలలోకి వస్తున్నారు అనుభవం చేసుకున్నాము అని, కానీ మరలా ఏమౌతుంది? అందరు అనుభవీలే కదా! మరలా ఏమౌతుంది? దానిని ప్రతి సమయం స్వరూపంలోకి తీసుకురావటంలో తేడా వచ్చేస్తుంది. ఎందుకంటే ఇక్కడ స్వరూపంగా అవ్వాలి. కేవలం బుద్ధి ద్వారా తెలుసుకోవటం వేరే విషయం కానీ స్వరూపంలోకి తీసుకురావాలి. 4.అప్పుడప్పుడు బాప్‌దాదాకి కొంతమంది పిల్లల పట్ల దయ కూడా వస్తుంది పిల్లలు కష్టపడకూడదు, పిల్లల బదులు నేనే చేయాలి అనుకుంటు న్నారు కానీ డ్రామా యొక్క రహస్యం ఏమిటంటే - ఎవరు చేసుకుంటే వారు పొందుతారు. అందువలన బాప్‌దాదా సహయోగం తప్పకుండా ఇస్తారు కానీ చేయవలసింది మాత్రం పిల్లలే. 5. బాప్‌దాదా చూసారు - పిల్లలు సంకల్పాలు చాలా మంచిగా చేస్తున్నారు. అమృతవేళ బాబా దగ్గరికి మంచి, మంచి సంకల్పాల యొక్క మాలలు చాలా వస్తున్నాయి. ఇది చేస్తాము, అది చేస్తాము ....అని. బాప్‌దాదా కూడా ఓహో నా పిల్లలు! ఓహో!! అని సంతోషిస్తున్నారు. కానీ చేయటంలో ఎందుకు బలహీనం అయిపోతున్నారు? దీనికి కారణం ఏమిటంటే - బ్రాహ్మణ పరివారంలో సంఘటన యొక్క వాయుమండలం. అక్కడక్కడ వాయు మండలం బలహీనంగా కూడా ఉంటుంది, దాని ప్రభావం త్వరగా పడుతుంది. మరలా వారి భాష ఎలా ఉంటుందో చెప్పనా? చాలా మధురమైన భాష ఉంటుంది, ఇది నడుస్తూనే ఉంటుంది, ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, అంటారు. అటువంటి సమయంలో ఏ సంకల్పం నడవాలి! ఇది జరుగుతూనే ఉంది, ఇది ఇలా నడుస్తూనే ఉంది ఈ సంకల్పాలు సోమరితనాన్ని

Created by Universal Document Converter

తీసుకువస్తాయి కానీ ఆ సమయంలో భాషని పరివర్తన చేయండి బాబా యొక్క ఆజ్ఞ ఏమిటి? బాబాకి ఇష్టమైనది ఏమిటి? బాబా ఏ విషయాన్ని ఇష్టపడతారు? బాబా ఇలా చెప్పారా? ఇది చేసారా? ఇలా బాబా జ్ఞాపకం వస్తే సోమరితనం సమాప్తి అయ్యి ఉత్సాహ, ఉల్లాసాలలోకి వస్తారు. సోమరితనం కూడా రకరకాలుగా వస్తుంది. మీరు పరస్పరం క్లాస్ చేసుకోండి, లిస్ట్ తీయండి, ఒకటి – సాధారణమైన సోమరితనం, రెండు – రాయల్ (సూక్ష్మ) సోమరితనం. సోమరితనం అనేది ధృఢతను రానివ్వదు, ధృఢతయే సఫలతకి సాధనం. అందువలనే సంకల్పం వరకు ఉండిపోతుంది కానీ స్వరూపంలోకి రావటంలేదు.

ఈరోజు ఏమి విన్నారు? ప్రతిజ్ఞను జ్ఞాపకం చేశారు కదా? మంచి మంచి ప్రతిజ్ఞలు చేస్తారు ఆ ప్రతిజ్ఞలు విని బాప్‌దాదా సంతోషం అయిపో తారు. కానీ ఎంత ప్రతిజ్ఞలు చేస్తున్నారో అంత వాటి లాభం పొందటం లేదు. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, మన నుండి బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అని అడుగుతున్నారు. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – సమయానికంటే ముందే అందరు ఎవరెడీ అవ్వండి. సమయం మీకు మాష్టర్‌గా కాకూడదు. మీరు సమయానికి మాష్టర్. అందువలన బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – సమయానికంటే ముందే సంపన్నంగా అయ్యి విశ్వం యొక్క స్టేజ్‌పై బాబాతో పాటు వెనువెంట పిల్లలు కూడా ప్రత్యక్షం అవ్వాలి. మంచిది.

బాప్‌దాదా ఒక సెకనులో అశరీరీభవ యొక్క డ్రిల్ (వ్యాయామం) చూడాలనుకుంటున్నారు. అంతిమంలో పాస్ అవ్వాలంటే ఈ డ్రిల్ చాలా అవసరం. అందువలన ఇప్పుడు ఇంత పెద్ద సంఘటనలో కూర్చున్నా ఒక సెకనులో దేహాభిమానానికి అతీతమైన స్థితిలో స్థితులవ్వండి. ఏ ఆకర్షణా ఆకర్షితం చేయకూడదు. మంచిది.

**నలువైపుల ఉన్న తీవ్రపురుషార్థి పిల్లలకు, సదా స్వపరివర్తన మరియు విశ్వపరివర్తన యొక్క సేవలో తత్పరులై ఉండే విశేషాత్మలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా కర్మయోగులుగా అయ్యే ఆత్మలకు, కర్మ యొక్క, కర్మేంద్రియాల యొక్క ఆకర్షణ నుండి ముక్తి అయ్యే ఆత్మలకు, సదా ప్రతి సంకల్పంలో, ప్రతి మాటలో, ప్రతి కర్మలో ధృడతను స్వరూపంలోకి తీసుకువచ్చే బాబాకి సమీపమైన మరియు బాబా సమానమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క మనస్సు యొక్క ఆశీర్వాదాలు మరియు మనస్సు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రశ్నలు

1. బాబా సమాన పిల్లల యొక్క విశేషతలు ఏమిటి?
2. అంతిమ పరిక్షలో మొదటి నెంబరు పొందేటందుకు ఏ అభ్యాసం అవసరం?
3. సర్వ కర్మేంద్రియాలు ఎప్పుడు అధీనంలో ఉంటాయి?
4. పురుషార్థంలో పిల్లలు చేసే శ్రమ చూసి బాబాకి ఏమనిపిస్తుంది?
5. సంకల్పం మరియు స్వరూపం రెండింటిలో తేడాకు కారణం ఏమిటి?

Created by Universal Document Converter

# క్రొత్త సంవత్సరంలో స్నేహం మరియు సహయోగం యొక్క రూపురేఖను వేదికపైకి తీసుకురండి ప్రతి ఒక్కరికీ గుణాలు మరియు శక్తుల యొక్క బహుమతి ఇవ్వండి ..... 15-12-2005

ఈరోజు పరమాత్మ తండ్రి నలువైపుల ఉన్న పరమాత్మ ప్రేమకు అధికారులైన పిల్లలను చూస్తున్నారు. 1. పరమాత్మ ప్రేమ విశ్వంలో కోట్లలో కొద్దిమందికే లభిస్తుంది. పరమాత్మ ప్రేమ నిస్వార్ధమైన ప్రేమ ఎందుకంటే పరమాత్మ తండ్రి ఒక్కరే నిరాకారుడు, నిరంహంకారి, మనుష్యాత్మలు శరీరధారి అయిన కారణంగా ఏదొక స్వార్ధంలోకి వస్తూనే ఉంటారు. పరమాత్మ తండ్రి ఒక్కరే తన పిల్లలకు ఈ విధమైన నిస్వార్ధప్రేమ ఇస్తారు. పరమాత్మ ప్రేమ బ్రాహ్మణ జీవితానికి విశేష ఆధారం. బ్రాహ్మణ జీవితం యొక్క ప్రాణదానం. ఒకవేళ బ్రాహ్మణజీవితంలో పరమాత్మ ప్రేమ తక్కువగా అనుభవం అయితే జీవితం రమణీయంగా అనిపించదు, నిస్సారంగా ఉంటుంది. పరమాత్మ ప్రేమయే బ్రాహ్మణజీవితంలో సదా సహయోగం కూడా ఇస్తూ ఉంటుంది మరియు తోడుగా అయ్యి సదా సహయోగిగా ఉంటుంది. ఎక్కడ ప్రేమ, తోడు ఉంటుందో అక్కడ అన్నీ సహజం మరియు సరళం అవుతాయి. శ్రమ అనుభవం అవ్వదు. ఈవిధమైన అనుభవం ఉంది కదా! పరమాత్మ ప్రేమలో ఉన్నవారు ఏ వ్యక్తి లేక సాధనాల యొక్క ఆకర్షణలోకి రారు ఎందుకంటే పరమాత్మ ప్రేమ అనేది ఎలా అనుభవం చేయిస్తుందంటే సదా ప్రేమ కారణంగా లవలీనం అయిపోతారు. దీనినే ప్రజలు పరమాత్మలో లీనం అయిపోవటం అనుకుంటారు. పరమాత్మలో లీనం అవ్వరు కానీ పరమాత్మ ప్రేమలో లీనం అవుతారు.

బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూస్తున్నారు - పరమాత్మకి ప్రియంగా అందరు అయ్యారు కానీ 1.లవ్లీ (ప్రియమైన) పిల్లలు 2. లవలీన పిల్లలు. కనుక మిమ్మల్ని మీరు అడగండి - ప్రియమైన వారిగా అందరు అయ్యారు కానీ ఎంత వరకు లవలీనంగా ఉండగలుగుతున్నారు? 2. లవలీన పిల్లల యొక్క గుర్తు - వారు సదా సహజంగా పరమాత్మ ఆజ్ఞపై నడుస్తారు. ఆజ్ఞానుసారం నడుచుకుంటారు మరియు దేహాభిమానాన్ని బలిహారం కూడా చేస్తారు ఎందుకంటే ప్రేమలో బలి అవ్వటం కష్టం అనిపించదు. అన్నింటికంటే మొదటి ఆజ్ఞ - యోగి భవ! పవిత్ర భవ! బాబాకి పిల్లలపై ప్రేమ ఉన్న కారణంగా పిల్లల యొక్క శ్రమ చూడలేకపోతున్నారు ఎందుకంటే 63 జన్మల నుండి శ్రమ చేసారు అని బాబాకి తెలుసు. ఇప్పుడు ఈ అలౌకికజన్మలోనే శ్రమ నుండి ముక్తి అయ్యి అతీంద్రియసుఖం యొక్క ఆనందం పొందేది. ఆనందంలో ఉంటున్నారా లేక శ్రమ చేయవలసి వస్తుందా? 3. ప్రేమలో ఆజ్ఞపై నడవటంలో శ్రమ అనిపించదు, ఒకవేళ శ్రమ చేయవలసి వస్తుంది అంటే ప్రేమలో శాతం తక్కువగా ఉన్నట్లే. ఎక్కడో అక్కడ ప్రేమలో లీకేజ్ ఉన్నట్లే. రెండు విషయాల యొక్క లీకేజ్ శ్రమ పడేలా చేస్తుంది 1. పాత ప్రపంచం యొక్క ఆకర్షణ దీనిలో ప్రాపంచిక సంబంధాలు, పదార్ధాలు అన్నీ వచ్చేస్తాయి 2. పాత సంస్కారాల యొక్క ఆకర్షణ. పాతప్రపంచం మరియు పాత సంస్కారాలు తమ వైపు ఆకర్షితం చేసుకుంటాయి. పరమాత్మ ప్రేమలో శాతం వచ్చేస్తుంది. ఈ రెండు లీకేజ్‌ల నుండి ముక్తి అయ్యానా? అని పరిశీలన చేసుకోండి. ఆత్మ యొక్క అనాది, ఆది సంస్కారాలు ఏమిటి మరియు అంతము

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితం యొక్క సంస్కారం ఏమిటి? అని పరిశీలన చేసుకోండి. అనాది, ఆది మరియు అంతిమంలో కూడా మీ సంస్కారం శ్రేష్టమైనది. ఈ పాత సంస్కారాలు మధ్య సంస్కారాలు, అనాది, ఆది మరియు అంతిమ సంస్కారాలు కావు. కానీ అందరి లక్ష్యం ఏమిటి? ఏ పిల్లవాడిని అడిగినా బాబా సమానంగా అవ్వటమే కానీ సమాధానం చెప్తారు. ఇదే కదా! అయితే చేతులు ఎత్తండి! ఈ లక్ష్యం ఫక్కాగా ఉందా? లేక మధ్యమధ్యలో మారిపోతుందా?

బాబా పిల్లలను అడుగుతున్నారు - బాబా మరియు దాదా ఇద్దరి యొక్క సమాన సంస్కారాలు ఏమిటి? 4. బాబా సదా ప్రతి ఆత్మ పట్ల ఉదారచిత్‌గా ఉన్నారు. ప్రతి ఆత్మపట్ల స్నేహం మరియు సన్మానరూపంలో సహయోగిగా ఉన్నారు. ఇలా స్వయం కూడా ప్రతి ఆత్మపట్ల సహయోగి అవుతున్నారా? సహయోగం ఇస్తే సహయోగం ఇస్తాము అని అనకూడదు, స్నేహం ఇస్తే స్నేహం ఇస్తాము అని కాదు. ఎలా అయితే బ్రహ్మాబాబా ప్రతి ఆత్మకు సహయోగిగా, స్నేహిగా అయ్యారో అదేవిధంగా మీరు కూడా సర్వులకు సదా స్నేహిగా, సహయోగిగా అవ్వాలి. దీనినే సమానంగా అవ్వటం అంటారు. ఒకవేళ సంస్కారాలు పరివర్తన చేసుకోవటంలో ఏ పిల్లలైనా శ్రమ పడుతుంటే దానికి కారణం ఏమిటి? బ్రహ్మాబాబా తనపై తాను ధ్యాస పెట్టుకునేవారు కానీ శ్రమ చేయలేదు, సంస్కారాల పరివర్తనలో శ్రమకి కారణం - ప్రియంగా అయ్యారు కానీ లవలీనం అవ్వలేదు. 5. బాప్‌దాదా అయితే ప్రతి ఒక పిల్లవాడిని ప్రియమైనవారిగా భావిస్తారు. ప్రతి ఒక్కరి చరిత్ర బాబాకి తెలుసు అయినప్పటికీ ఏమంటారు? ప్రియమైనవారు అంటారు. బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవానికి ఒకే చదువు, ఒకే పాలన, ఒకే వరదానం సదా ఇస్తూ ఉంటారు. చివరి నెంబర్ అని బాబాకి తెలిసినా కానీ ఏ పిల్లవాని యొక్క అవగుణం, బలహీనత సంకల్పంలో కూడా పెట్టుకోరు. ప్రియమైనవారు, గారాభమైనవారు, మధురాతి మధురమైనవారు ... అనే దృష్టి, వృత్తితో చూస్తారు ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు ఈ వృత్తి,ర దృష్టితో బలహీనులు కూడా మహావీరులు అవుతారు. అలాగే మీ యొక్క శ్రేష్టవృత్తి మరియు శుభభావన, శుభకామన ద్వారా ఎవరినైనా పరివర్తన చేయగలరు! ప్రకృతిని కూడా పరివర్తన చేస్తాము అని ప్రతిజ్ఞ చేసారు కదా మరి ఆత్మలను పరివర్తన చేయలేరా?

ఇప్పుడు క్రొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది కదా - కనుక క్రొత్త సంవత్సరంలో బ్రాహ్మణపరివారం అందరిలో ఒకరి పట్ల ఒకరు శుభభావన, శుభకామన ద్వారా ప్రతి ఒక్కరు ఒకరికొకరు పరివర్తన చేయటంలో సహయోగిగా అవ్వండి. వీరి సంస్కారంలో ఈ బలహీనత ఉంది అని తెలిసినా కానీ మీ స్నేహం మరియు సహయోగం యొక్క శక్తి ద్వారా సహయోగి అవ్వండి. ఒకరికొకరు సహయోగం యొక్క చేతులు కలపండి. ఈ సహయోగం యొక్క చేతులు కలపటం ద్వారా ఎలా అయితే చేయి, చేయి కలపటం ద్వారా స్నేహ మిలనం జరుగుతుందో అదేవిధంగా సహయోగం యొక్క కలయిక ద్వారా మాల తయారవుతుంది. శిక్షణ ఇవ్వకండి, స్నేహంతో నిండిన సహయోగం ఇవ్వండి. అతీతంగా అవ్వకండ, తొలగించకండి, సహయోగిగా అవ్వండి. ఎందుకంటే విజయీమాల మీ యొక్క స్మృతిచిహ్నం. ప్రతి ఒక మణి, మణితో సహయోగి కనుకే చిత్రం కూడా తయారయ్యింది.

క్రొత్త సంవత్సరంలో ఏమి చేయాలి అని అందరు బాప్‌దాదాని అడుగుతున్నారు. సందేశం ఇచ్చే కార్యాలు చాలా చేసారు, చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. ఇప్పుడు సందేశవాహకుల యొక్క

Created by Universal Document Converter

సహయోగం మరియు స్నేహం యొక్క రూపురేఖను స్టేజ్‌పైకి తీసుకురండి. మహాదానిగా అవ్వండి. మీ గుణాలతో సహయోగిగా అవ్వండి, ఇతరులను తయారుచేయండి. మీ గుణాలు అంటే వాస్తవానికి అవి పరమాత్మ గుణాలే కానీ వాటిని మీ సొంతం చేసుకున్నారు కనుక మీ ఆ గుణాల యొక్క శక్తి ద్వారా వారి యొక్క బలహీనతను దూరం చేయండి. చేస్తారా? చేస్తారా లేక కష్టమా? టీచర్స్ చెప్పండి చేస్తారా? చేస్తారా లేక చేయవలసిందేనా? చేయవలసిందేనా? ఎవరూ బలహీనంగా ఉండకూడదు, ఎందుకంటే కోట్లలో కొద్దిమంది కదా! మాలలో చివరి పూస అయినా కానీ కోట్లలో కొద్దిమంది. మీ యొక్క బిరుదే – మాష్టర్‌సర్వశక్తివాన్. కనుక సర్వశక్తివంతుల యొక్క కర్తవ్యం ఏమిటి? శక్తి ఇవ్వటం మరియు తీసుకోవటం. బాబా ద్వారా లభించిన గుణాలను పరస్పరం ఇచ్చి పుచ్చుకోండి. సహయోగం యొక్క బహుమతి ఒకరికొకరు ఇచ్చుకోండి. క్రొత్త సంవత్సరంలో ఒకరికొకరు బహుమతి ఇచ్చుకుంటారు కదా! 6. ఈ సంవత్సరంలో ఒకరికొకరు గుణాల యొక్క బహుమతి ఇవ్వండి. ఉపన్యాసం ద్వారా సందేశం ఇస్తున్నారు కదా అదేవిధంగా మీ కళ్యాణభావన ద్వారా, కళ్యాణ వృత్తి ద్వారా, కళ్యాణకారి వాయుమండలం ద్వారా గుణాలు, శక్తుల బహుమతి ఇవ్వండి. ఈ సమయంలో ఇచ్చే బహుమతి ఏమిటంటే బలహీనులకు శక్తినివ్వాలి. పడిపోయిన వారిని ఇంకా పడేయకండి, పైకి లేవనెత్తండి. వీరు ఇలా, వీరు అలా .....అనద్దు. వీరు ప్రభు ప్రేమకు పాత్రులు, కోట్లలో ఒక ఆత్మ, విశేషాత్మ, విజయిగా అయ్యే ఆత్మ... ఈ దృష్టి పెట్టుకోండి. ఇప్పుడు వృత్తి, దృష్టి, వాయుమండలాన్ని పరివర్తన చేయండి. ఏదోక కొత్తదనం చేయాలి కదా! బలహీనత చూస్తూ కూడా చూడకండి, ఉత్సాహం ఇవ్వండి, సహయోగం ఇవ్వండి. ఈ విధమైన బ్రాహ్మణపరివారం యొక్క సంఘటన తయారుచేస్తే బాబా విజయం యొక్క చప్పట్లు మ్రోగిస్తారు. మీరు కూడా మాటిమాటికి చప్పట్లు మ్రోగిస్తారు కదా! అలాగే బాప్‌దాదా స్వాగతం, శుభాకాంక్షలు, గ్రీటింగ్స్ అంటూ చప్పట్లు మ్రోగిస్తారు మీరందరు కూడా వెనువెంట చప్పట్లు మ్రోగిస్తారు కదా! మీరు చప్పట్లు మ్రోగించటం మంచిదే కానీ విశ్వమంతా మ్రోగించాలి. అందరి నోటినుండి మా ఇష్టదేవతలు వచ్చారు, మా పూజ్యులు వచ్చారు అనే మాట రావాలి. లక్ష్యం పక్కాగా ఉంది కదా! చేయవలసిందే అనే లక్ష్యం పక్కాగా ఉంది కదా? లేక చూస్తాము, ప్లాన్ తయారుచేస్తాము అంటారా! ప్లాన్ తయారుచేసుకోవటం కాదు, చేయాల్సిందే. ఇప్పుడు అందరు ఎదురుచూస్తున్నారు వారి నిరీక్షణ పూర్తి చేయండి. ప్రత్యక్షమయ్యే తయారీ చేయండి. చూడండి, ఇప్పుడు ప్రకృతి కూడా ఎంత విసిగిపోతుందో! కనుక ప్రకృతిని కూడా శాంతి చేయండి. మీరు ప్రత్యక్షం అయిపోతే స్వతహాగానే విశ్వశాంతి కూడా వచ్చేస్తుంది. మంచిది.

ఈ సారి కూడా క్రొత్త క్రొత్త పిల్లలు చాలా మంది వచ్చారు. మంచిది, బాప్‌దాదాకి కూడా ఆనందంగా ఉంది. కోనకోనలో దాగి ఉన్న కల్పపూర్వపు పిల్లలందరు చేరుకుంటున్నారు అని. వెనుక వచ్చినవారు కూడా ఈ లక్ష్యం పెట్టుకోండి. సమయం తక్కువగా ఉంది కనుక తీవ్రపురుషార్థం ద్వారా మొదటి నెంబర్ తీసుకోగలరు. ఇప్పుడు ఆలశ్యం అయ్యింది కానీ చాలా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టలేదు, కనుక ఎంత పురుషార్థం చేయాలనుకుంటే అంత చేయవచ్చు. మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి! ఎవరైతే చేతులెత్తారో వారు తీవ్రపురుషార్థం చేయాలి కదా! ఎంత పురుషార్థం చేయాలంటే అంత చేయవచ్చు. బాబా మేము వెనుక వచ్చాము అని బాబాని నిందించకండి. ఇప్పుడు కూడా డబల్‌లైట్ అయ్యి ఎగరగలరు! అంత ఉత్సాహం ఉందా? చేతులెత్తన

Created by Universal Document Converter

వారికి ఇంత ఉత్సాహం ఉందా? ముందుకు వెళ్ళి చూపించాల్సిందే అనే ఉత్సాహం ఉన్నవారు చేతులెత్తండి! వారికి బాప్‌దాదా ముందుగానే శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

ఈరోజులలో విశ్వంలో రెండు విషయాలు నడుస్తున్నాయి - 1. వ్యాయామం 2.ఆహారంపై ధ్యాస. మీరు కూడా ఈ రెండు విషయాలు చేస్తున్నారు కదా? మీ వ్యాయామం ఏమిటి? శారీరక వ్యాయామం అయితే అందరు చేస్తున్నారు కానీ మనస్సు యొక్క వ్యాయామం అంటే ఇప్పుడిప్పుడే బ్రాహ్మణులు, బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, మరియు ఫరిస్తా నుండి దేవత. ఇలా మనస్సు యొక్క వ్యాయామం సదా చేస్తూ ఉండండి మరియు శుద్ధ భోజనం అంటే మనస్సు యొక్క శుద్ధసంకల్పాలు. ఒకవేళ వ్యర్థసంకల్పాలు, వ్యతిరేక సంకల్పాలు నడుస్తున్నాయి అంటే అది అశుద్ధ భోజనం. మనస్సులో సదా శుద్ధసంకల్పాలు నడవాలి. ఈ రెండు చేయటం వస్తుంది కదా! ఎంత సమయం కావాలంటే అంత సమయం శుద్ధసంకల్ప స్వరూపంగా అయిపోండి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి పరమాత్మ ప్రేమ యొక్క అధికారి విశేషాత్మలకు, సదా ఒకరికొకరు సహయోగిగా అయ్యే బాబాకి స్నేహి, సహయోగి పిల్లలకు, సదా విజయీ మరియు విజయం యొక్క జెండాను విశ్వంలో ఎగురవేసేవారికి, ఈ లక్ష్యాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే విజయీ పిల్లలకు, సదా ఈ పాత్ర ప్రపంచం మరియు సంస్కారాల యొక్క ఆకర్షణకు అతీతంగా ఉండే బాబా సమానమైన పిల్లలకు మనోభిరాముడైన బాబా యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రశ్నలు

**1.** బాబా ప్రేమ యొక్క గొప్పతనం ఏమిటి?
**2.** బాబా ప్రేమలో లవలీనం అయిన ఆత్మల గుర్తు ఏమిటి?
**3.** బాబా ప్రేమ యొక్క శాతం తక్కువ అవ్వడానికి కారణం ఏమిటి?
**4.** బాబా సమానంగా అవ్వటం అంటే ఏమిటి? సమానంగా అవ్వటంలో శ్రమ ఎందుకు అనిపిస్తుంది?
**5.** బాప్‌దాదా ప్రతీ పిల్లవానిని ఏ దృష్టితో చూస్తారు?
**6.** ఇతరాత్మలకు ఏ బహుమతి ఇవ్వాలి?

Created by Universal Document Converter